అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 06-12-2023
సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 9 సంచిక : 335
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50

ఆర్టీసీ సేవలన్నీ ఓకే చోటకి...

ఈఆర్పీ ప్రాజెక్ట్ ప్రారంభించిన ఎమ్‌డీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) సేవలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తెస్తూ డిజిటలైజేషన్ చేస్తున్నట్టు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. దీనివల్ల ప్రయాణీకులకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. మంగళవారం బస్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ (ఈఆర్పీ) ప్రాజెక్ట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సాంకేతిక ఆధునీకీకరణతో ఆర్టీసీ మరింత ప్రగతి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 9వేలకు పైగా బస్సులు, 50 వేల మంది ఉద్యోగులు, దాదాపు 10 వేల గ్రామాలను కలుపుతూ, ప్రతిరోజూ 35 లక్షల కిలోమీటర్లు తిరుగుతూ, రోజుకు దాదాపు 45 లక్షల మంది ప్రయాణికులకు టీఎస్‌ఆర్టీసీ సేవలు అందిస్తున్నదని తెలిపారు. ఈఆర్పీ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ ఇంటిగ్రేటెడ్ సొల్యుషన్ (సీఐఎస్) సేవల్ని అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఈ మేరకు నల్సాఫ్ట్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామన్నారు. కేవలం పది నెలల్లో ఈఆర్పీ ప్రాజెక్టును అమల్లోకి తెచ్చామన్నారు. సీఐఎస్ వల్ల ఆదాయ నిర్వహణ, వ్యయ నియంత్రణ, కేంద్రీకృత సమగ్ర డేటా లభ్యత, భద్రత, మానవశక్తి వినియోగాన్ని అందిస్తామని తెలిపారు. ఇంధన నిర్వహణ, వ్యక్తిగత స్టోర్‌లు, వర్క్‌షాపులు, పే రోల్ వంటి కార్యకలాపాల నిర్వహణలో అన్ని డిపోలు, జోన్లతో పాటు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగా లన్నింటినీ ఈఆర్‌పీ ఏకీకతం చేస్తుందని వివరించారు. నల్సాఫ్ట్ సీఈఓ నల్లూరి వెంకట్ మాట్లాడుతూ ఆర్టీసీతో ఒప్పందం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. హన్స ఈక్విటీ పార్ట్‌నర్స్ ఎన్వీ త్రినాధబాబు, సీఓఓ డాక్టర్ వీ రవీందర్, ఐటి కన్సల్టెంట్ దీపా కోడూర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పీవీ మునిశేఖర్, ఎస్ కష్ణకాంత్, వి వెంకటేశ్వర్లు, ఎ పురోషోత్తం, ఆర్థిక సలహాదారు విజయ పుష్ప, చీఫ్ ఇంజనీర్ (ఐటీ) ఎమ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంవో నుంచి ఫైళ్లు తరలింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ మార్పు నేపథ్యంలో గత రెండు రోజులుగా అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో కీలక మార్పులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో విధానపరమైన కీలక నిర్ణయాలకు వేదికగా ఉన్న సీఎం కార్యాలయంతో పాటు ఐటీ, మున్సిపల్, పరిశ్రమలు, ఆర్థిక శాఖలకు సంబంధించిన పలు దస్త్రాల నకళ్లను మాజీ ముఖ్యమంత్రికి దగ్గరగా ఉన్న సీనియర్ అధికారులు ఫాం హౌస్‌కు తరలించేందుకు సహకరించినట్లు తెలిసింది. అంతేకాకుండా, ఔటర్ రింగ్ రోడ్ టెండర్లు, హైదరాబాద్ పరిసరాల్లో అసైన్డ్ భూముల వివరాల సమాచారాన్ని సిద్ధంచేయాల్సిందిగా రేవంత్ రెడ్డి దూత ద్వారా సిఎస్‌కు సమాచారం అందినట్టు విశ్వసనీయ సమాచారం.

మోతిలాల్ ఓస్వాల్ నుంచి కొత్త స్మాల్ క్యాప్ ఫండ్

ముంబయి : మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఎంఒఎఎంసి) కొత్తగా ఈ ఓపెన్ ఎండ్ ఈక్విటీ స్కీమ్ స్మాల్ క్యాప్ సెగ్మెంట్‌లో స్మాల్ క్యాప్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఏడు సంవత్సరాల విరామం తర్వాత దీన్ని ప్రారంభించిస్తున్నట్లు పేర్కొంది.

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 06-12-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 335 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



రేవంత్ అనే నేను

ముఖ్యమంత్రిగా రేపు ప్రమాణస్వీకారం

- ఎల్బీస్టేడియంలో ఉదయం 10: 20 గంటలకు
- అధికారికంగా ప్రకటించిన కేసీ వేణుగోపాల్

తెలంగాణ రాష్ట్ర మూడో ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డిని ఏఐసీసీ నిర్ణయించింది. గురువారంహైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. మంత్రివర్గ విస్తరణ, ప్రమాణ స్వీకారంపై స్పష్టత రావాల్సి ఉన్నది. సీఎంగా రేవంత్ పేరును మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం రేవంత్‌రెడ్డి హుటాహుటిన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. హైదరాబాద్‌లో సోమవారం సమావేశమైన సీఎల్పీ సమావేశమై...సీఎం నియామకంపై నిర్ణయాన్ని అధిష్టానికి కట్టబెడుతూ తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని అధిష్టానానికి పంపించారు. మంగళవారం ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీతోపాటు కేసీ వేణుగోపాల్ ఇతర నేతలు సమావేశమై సీఎం పదవికి రేవంత్ పేరును నిర్ణయించారు. ఈవిషయంలో సోనియాగాంధీతోనూ సంప్రదించి తుది నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం నాడిక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావ్ థాక్రే, ఏఐసీసీ ప్రత్యేక పరిశీలకులు డీకే శివ కుమార్, రాష్ట్ర సీనియర్ నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క సమక్షంలో కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. డిప్యూటీ సీఎంతోపాటు మంత్రి వర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.



ఢిల్లీలో సీఎంగా రేవంత్ పేరును ప్రకటిస్తున్న కెసి వేణుగోపాల్

నవతెలంగాణబ్యూరో-న్యూఢిల్లీ

తెలంగాణలో కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డి వైపే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపింది. సీఎల్పీ నేతగా, సీఎంగా ఆయన పేరునే ఖరారు చేసింది. రాష్ట్ర సీనియర్ నేతలు సీఎం పదవి కోసం పట్టుబట్టినా, పార్టీ వీడుతామని పరోక్షంగా ఒత్తిడి తెచ్చినా తనదైన స్టైల్ లో బుజ్జగించింది. దీంతో పార్టీ ఎమ్మెల్యేల ఏకవాక్య తీర్మానంతో ఢిల్లీ వచ్చిన ఏఐసీసీ పరిశీలకుల నివేదికకు అనుగుణంగా సీఎంగా రేవంత్ రెడ్డి పేరును అధిష్టానం ఖరారు చేసింది.

మంగళవారం 10 రాజాజీ మార్గ్ లోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో కీలక భేటీ జరిగింది. దాదాపు గంటన్నరకుపైగా సాగిన ఈ భేటీలో రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్, మాణిక్‌రావు ఠాక్రే పాల్గొన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ఎవరనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.

శాంతించిన ఉత్తమ్, భట్టి

ముఖ్యమంత్రి పదవి రేసులో తాము ఉన్నామంటూ ఢిల్లీకి వెళ్లిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కను అధిష్టానం బుజ్జగించింది. ఖర్గేతో భేటీ అనంతరం వారు శాంతించారు. మంగళవారం కేసీ వేణుగోపాల్ నివాసంలో ముఖ్య నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పార్టీ ...5లో

సామాజిక వర్గాలకు కూర్పు, ఎవరెవరికి ప్రాధాన్యత ఇవ్వాలనే అంశంపై చర్చించారు. తొలుత మెజార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయం, సీఎం, డిప్యూటీ సీఎం, కీలక పదవులు ఆశిస్తోన్న సీనియర్ల అభిప్రాయాలను డీకే శివకుమార్ వివరించారు. మెజార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయం, పార్టీ శ్రేణుల నుంచి వస్తోన్న అభిప్రాయాల మేరకు రేవంత్ రెడ్డినే సీఎల్పీ నేతగా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని సీఎం పదవి ఆశిస్తోన్న పార్టీ ముఖ్య నేతలకు వివరించి, బుజ్జగించే బాధ్యతను కేసీ వేణుగోపాల్‌కు అధిష్టానం అప్పగించింది.

మంత్రులువీరేనా?

సీనియర్ నేత మల్లు భట్టి విక్రమార్క, ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ఉప ముఖ్యమంత్రులుగా ప్రకటించే అవకాశం ఉంది. మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, షబ్బీర్‌అలీ, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, వివేక్, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, పద్మావతి, ఫిరోజ్‌ఖాన్, అంజన్‌కుమార్‌యాదవ్, మైనంపల్లి హన్మంతరావు, సుదర్శన్ రెడ్డి, వంశీకృష్ణ తదితరులకు అవకాశమివ్వనున్నట్టు తెలిసింది.

అంతవరకే నా బాధ్యత : డీకే శివ కుమార్

సీఎల్పీ నిర్ణయాన్ని అధిష్టానానికి చెప్పడం వరకే తన బాధ్యత అని డీకే శివకుమార్ అన్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన ఏక వాక్య తీర్మానాన్ని పార్టీ అధిష్టానానికి అందించేందుకు తాను ఢిల్లీకి వచ్చినట్టు తెలిపారు. అంత వరకే తాను చేస్తున్నట్టు స్పష్టత ఇచ్చారు. అయితే పార్టీ చీఫ్ నిర్ణయం శిరోధార్యమంటూ సీఎల్పీ తీర్మానం చేసిందని వెల్లడించారు. ఏఐసీసీ చీఫ్ మాత్రమే తెలంగాణ సీఎం, ఇతర అంశాలపై నిర్ణయం ...5లో

సీఎం ప్రమాణస్వీకారానికి విస్తృత ఏర్పాట్లు

- అధికారులకు సీఎస్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎల్బీ స్టేడియంలో గురువారం జరగనున్న ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రిమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో మంగళవారం ఆమె సమీక్షించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రమాణస్వీకారానికి వచ్చే వారికి తగిన బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అగ్నిమాపక యంత్రాలు, అగ్నిమాపక శకటాలను వేదిక వద్ద ఉంచాలని సూచించారు. వేదికను శుభ్రపరచడం, తాగునీరు, ఫాగింగ్ చేయడం వంటివి చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. ఎల్బీ స్టేడియం వద్దకు వెళ్లే రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. అదేవిధంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ...5లో

అసెంబ్లీలో కమ్యూనిస్టుల గొంతుకనవుతా

నిర్బంధం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడతా

- మద్దతిచ్చిన సీపీఐ(ఎం), టీజేఎస్, ఎంఎల్ పార్టీలకు ధన్యవాదాలు
- కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- మంత్రివర్గంలో చేరాలని కాంగ్రెస్ ప్రతిపాదిస్తే ఆలోచిస్తాం : నారాయణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీలన్నింటికీ తాను గొంతుకనవుతాననీ, ప్రజాసమస్యలను లేవనెత్తుతానని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రభుత్వాల నిర్బంధం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడతానని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వమే నిర్బంధాలు, అణచివేతలు, నిరంకుశత్వానికి వ్యతిరేకమని అన్నారు. నిజాం నవాబు క్రూర రాచరిక పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ రైతాంగ సాయుధ పోరాటాన్ని చేపట్టి తెలంగాణను విముక్తి చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో నాటి ...13లో

సవరణలు చేయండి

ఎన్నికల కమిషనర్ల బిల్లుపై ఎంపీలకు విద్యావేత్తల బహిరంగ లేఖ



న్యూఢిల్లీ : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో చర్చకు వచ్చే అవకాశమున్న ఎన్నికల కమిషనర్ల బిల్లులో సవరణలు చేయాలని పలువురు విద్యావేత్తలు, ప్రభుత్వ మాజీ ఉన్నతోద్యోగులు, హక్కుల కార్యకర్తలు ఎంపీలను కోరారు. ఈ మేరకు వారు ఓ బహిరంగ లేఖ రాశారు. ఈ సవరణల ద్వారా ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా, స్వతంత్ర సంస్థగా వ్యవహరించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల బిల్లును తిరిగి ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ప్రతిపాదిత బిల్లు దేశ ప్రజాస్వామ్యాన్ని నీరుకారుస్తుందని, ఏక పార్టీ పాలనకు దారితీస్తుందని ఆ లేఖలో వివరించారు.

ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే వచ్చే ఫిబ్రవరిలో పదవీవిరమణ చేయనున్న నేపథ్యంలో తమ అభ్యర్థనను అత్యవసరమైనదిగా పరిగణించాలని వారు కోరారు. ఈ బిల్లు ప్రస్తుత రూపంలోనే ఆమోదం పొందితే ...13లో

పార్లమెంటు ఎన్నికలే లక్ష్యం..

- రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు
- పార్టీ బలోపేతంపై దృష్టి
- నియోజకవర్గాల వారీగా సభలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం
- ఆర్నెల్లదాకా ఎల్పీ నేతగా తానే ఉంటాననే సంకేతాలు




ఫాం హౌస్‌లో కేసీఆర్‌తో గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన నేపథ్యంలో...ఈ వైఫల్యం నుంచి బయటపడి పార్లమెంటు ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. కచ్చితంగా 10 నుంచి 12 ఎంపీ సీట్లలో గెలవటం ద్వారా పార్టీకి పునర్ వైభవాన్ని తీసుకురావాలని ఆయన భావిస్తున్నారు. అందుకనుగుణంగా కార్యాచరణ రూపొందించాలంటూ జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నేతలను ఆదేశించారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ నుంచి ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయిన సంగతి విదితమే. ఈ క్రమంలో మాజీ సీఎంను కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలుగా గెలిచిన నాయకులు అక్కడికి క్యూ కట్టారు. మంగళవారం వర్కింగ్ ప్రెసిడెంట్ ...5లో

కృష్ణా జలాల వివాదంపై భేటీ వాయిదా

- మిగ్జామ్ తీవ్ర తుపాను కారణం
- ఈ నెల 8న సమావేశం : కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న కృష్ణా జలాల వివాదంపై ఈ నెల 6న బుధవారం నిర్వహించనున్న కీలక సమావేశాన్ని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ వాయిదా వేసింది. మిచౌంగ్ తీవ్ర తుపాను కారణంగానే ఈ భేటీ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో పాటు కృష్ణా నదీ యాజమాన్యం బోర్డు (కేఆర్ఎంబీ) అధికారులతో ...13లో

నకిలీ మందుల గుట్టురట్టు

- రూ.4.35 కోట్ల విలువైన క్యాన్సర్ నివారణ మందులు స్వాధీనం :కమలాసన్ రెడ్డి
- పరారీలో నకిలీ మందుల తయారీ కంపెనీ యజమాని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నకిలీ మందుల తయారీ ముఠా గుట్టు రట్టయింది. రాష్ట్ర చరిత్రలోనే క్యాన్సర్ నివారణకు ఉపయోగించే అతిపెద్ద నకిలీ మందుల తయారీ దారులను హైదరాబాద్ లోని మచ్చ బొల్లారంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు గుర్తించి పట్టుకున్నారు. వీరి నుంచి దాదాపు రూ.4.35 కోట్ల విలువైన నకిలీ ...13లో

బడా పరిశ్రమలకే బ్యాంక్ రుణాల మాఫీ

- లోక్‌సభకు తెలిపిన కేంద్రం



న్యూఢిల్లీ : గత ఐదు సంవత్సరాల కాలంలో బ్యాంకులు రూ.10.6 లక్షల కోట్ల మేర రుణాలు మాఫీ చేశాయి. అయితే వీటిలో సగానికి పైగా బడా పరిశ్రమలు, సేవల రంగానికి సంబంధించిన రుణాలే ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య బ్యాంకులు రూ.2.09 లక్షల కోట్ల మేరకు రుణాలను మాఫీ చేశాయి. ఇందులో 52.3% లేదా రూ.1.9 కోట్లు బడా పరిశ్రమలు, సేవల రంగానివేనని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు. బ్యాంకుల నుండి రూ.5 కోట్లు, ఆ పైన రుణాలు తీసుకున్న 2,300 మంది రెండు లక్షల కోట్ల రూపాయల మేర బకాయి పడ్డారని కూడా ఆయన చెప్పారు.

రుణాలు ఎగవేసిన కార్పొరేట్ సంస్థల పేర్లు వెల్లడించాలంటూ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ రుణమాఫీ చేసిన కంపెనీల పేర్లు బయటపెట్టకూడదని ఆర్‌బీఐ నిబంధనలు నిర్దేశిస్తున్నాయని తెలిపారు. రుణాల చెల్లింపులో జాప్యం చేసిన వారి నుండి బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు వసూలు చేసిన జరిమానా ఛార్జీల వివరాలు తెలపాలని కోరగా ఆ వివరాలు తన వద్ద లేవని ఆర్‌బీఐ చెప్పిందని వివరించారు. అయితే గడచిన ఆర్థిక సంవత్సరంలో పెనాల్టీలు సహా ...13లో

ముంచిన మిగ్జామ్

బాపట్ల సమీపంలో తీరం దాటిన తుఫాన్

- ఏడు జిల్లాల్లో తీవ్ర నష్టం
- 58 మండలాలపై తీవ్ర ప్రభావం
- వేలాది ఎకరాల్లో పంటనష్టం
- మరో 24 గంటలు వర్షాలు



అమరావతి : మిగ్జామ్ తీవ్ర తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌పై విరుచుకుపడింది. మంగళవారం మధ్యాహ్నం బాపట్ల సమీపంలో తీరం దాటింది. దాదాపు రెండు గంటల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల మధ్య మిగ్జామ్ తీరం దాటినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. తుఫాన్ తీరం దాటుతున్న సమయంలో గంటకు 90నుంచి 100, 120 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్షం కురిసింది. కోస్తా జిల్లాల్లో వర్ష తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. తీరం దాటినసమయంలో తీవ్ర తుపాన్‌గా ఉన్న మిగ్జామ్ సాయంత్రానికి తుపాన్‌గా మారింది. బుధవారం ఉదయానికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారనుంది. దీని ప్రభావంతో మరో 24 గంటల పాటు కోస్తా జిల్లాల్లో భారీ నుండి ...13లో



తుఫాను ప్రభావంతో రోజంతా వర్షం

పంటలకు తీరని నష్టం.. వరి పనలు నీటిపాలు

- అప్రమత్తమైన అధికార యంత్రాంగం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

మిగ్జాన్ తుఫాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంగళవారం రోజంతా వర్షం కురిసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ తుఫాను తీవ్రత అధికంగా ఉంది. ఓవైపు వర్షం.. మరోవైపు ఈదురుగాలులతో జనం అల్లాడిపోయారు. ముందస్తు చర్యల్లో భాగంగా పాఠశాలలకు ...13లో

సంపాదకీయం

సభ ప్రతిష్ఠ పెరగాలి...

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్న వేళ శాసనసభ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ముఖ్యమంత్రి ఎవరో తేలిపోయింది. మంత్రి మండలి ఒకట్రెండు రోజుల్లో నిర్ణయమవుతుంది. ఈ క్రమంలో త్వరలోనే అసెంబ్లీ సమావేశం కానుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికైన ఈ సభను... దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థనా మందిరాలకంటే పవిత్రమైనదిగా సామాజికవేత్తలు పేర్కొంటారు. తెలంగాణ తొలి సర్కారు ఏర్పడగానే 2014లో ఆనాటి సీఎం, నేటి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్... దేశంలోనే అత్యంత ఆదర్శవంతమైన శాసన సభగా రాష్ట్ర అసెంబ్లీని తీర్చుదిద్దుతామని వ్యాఖ్యానించిన విషయం ఆనాటి సభను చూసిన వారందరికీ విదితమే. స్వాతంత్ర్యకాలం నాటి మహా నాయకులను, వారు చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రస్తావించిన తీరును ఆయన మననం చేసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్యను సైతం కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. 'పేదలకు కూడు, గూడు, గుడ్డని అందించటమనేది ప్రభుత్వాల ప్రాథమిక లక్ష్యాలుగా ఉండాలంటూ సుందరయ్య సభలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన ఆనాడు ఉటంకించారు. అంతిమంగా విజ్ఞత, దక్షత, బాధ్యతతో కూడి రాజకీయాలకు అతీతంగా శాసనసభను నడుపుతామంటూ బీఆర్ఎస్ అధినేత నొక్కి వక్కాణించిన విషయం విదితమే.

> కేరళలో గత శాసనసభలో బీజేపీకి ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉండేవారు. సైద్ధాంతికంగా అధికారంలో ఉన్న సీపీఐ(ఎం)కు, కమలం పార్టీకి పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ ఆ రాష్ట్రా నికి వరదలు వచ్చిన సమయంలో ప్రజలెన్నుకున్న బీజేపీ శాసనసభ్యుడిని గుర్తించి, గౌరవించి... సీఎం పినరయి విజయన్ తనతోపాటు ఆయన్ను కూడా ఏరియల్ సర్వేకు తీసుకెళ్లారు. ఇదీ ప్రతిపక్షాలను గౌరవించే పద్ధతి.. ఆయా సభ్యులకు ఇచ్చే మర్యాద. సభను సజావుగా నడపటానికి అధికారపక్షం ఈ ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకుంటే చాలు...


ఆ తర్వాత గత పదేండ్ల చరిత్రను చూస్తే 'ఏ శాసనసభా సమావేశాన్ని చూసినా ఏమున్నది గర్వకారణం.. దూషణ, భాషణల పర్వం, పద్దులన్నీ గిలెటన్లయిన వైనం...' అనే రీతిలో పరిస్థితి తయారైంది. సభకు దక్కాల్సిన గౌరవం, ఔన్నత్యం దక్కలేదని చెప్పక తప్పదు. తొలి రోజుల్లో కేసీఆర్ చెప్పినట్టు కొంతలో కొంత బెటర్‌గా నడిచినా, ఆ తర్వాత గాడితప్పి... ప్రతిష్టలు, అహంభావాల నడుమ ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీని తలపించింది. ముఖ్యంగా బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత... ప్రతిపక్షాల నుంచి ఇబ్బడి ముబ్బడిగా ఎమ్మెల్యేలను చేర్చుకోవటంలో దాని సంఖ్యాబలం వందకు చేరింది. ఈ మందబలంతో విపక్షాలను లెక్క చేయకుండా.. ఎదురుదాడే లక్ష్యంగా సభాపర్వం కొనసాగింది.



ప్రభుత్వాన్ని నిలదీసే ఎజెండాలు లేకపోవటం, ఉన్న కొద్దిపాటి విపక్ష సభ్యులు సైతం సమస్యలపై అధ్యయనం చేయకపోవటంతో అధికార పార్టీ ఆడిందే ఆటగా, పాడిందే పాటగా నడిచింది. కీలక బిల్లులన్నీ మూజువాణీ ఓటుతో, ముఖ్యమైన పద్దులన్నీ గిలెటన్ల రూపంలో ముగిసిపోయాయి. సస్పెండ్లు, బహిష్కరణలతో కాలం పరిసమాప్తమైంది. కేవలం రాజ్యాంగబద్ధంగా, సాంకేతికంగా మాత్రమే సభ నడిచింది తప్ప ప్రజాస్వామ్య పద్ధతిలో కాదనే విమర్శలను గులాబీ ప్రభుత్వం ఎదుర్కోక తప్పలేదు. ఆఖరికి అత్యంత కీలకమైన బడ్జెట్ సమావేశాలను సైతం వారం రోజుల్లో ముగించటం కేసీఆర్ సర్కారుకు కళంకం తెచ్చిపెట్టింది.

ఈ నేపథ్యంలో ఇప్పుడు కొలువుదీరే సభపై తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకం కోటి ఆశలు పెట్టుకుంది. లక్షలాది మంది శ్రమ జీవులు, వేలాది మంది ఉద్యోగులు సహా సకల సబ్బండ వర్గాలు, రైతులు, మహిళలు, యువత సమస్యలు లెక్కకు మిక్కిలిగా పేరుకుపోయాయి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, ఆషాలు, అంగన్‌వాడీలతోపాటు అనేక మంది క్షేత్రస్థాయి సిబ్బంది తమ కోర్కెలను కొత్త ప్రభుత్వం తీరుస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. సభా నిర్వహణ కోసం ప్రభుత్వం నిమిషానికి రూ.ఏడు వేలు (ఎమ్మెల్యేల టీఏ, డీఏలు, బందోబస్తుకు వచ్చిన పోలీసులకు అలవెన్సులు, విద్యుత్, నీటి సరఫరా, వాహనాలకు ఇంధనం ఖర్చు, భోజనాలు వగైరా) ఖర్చు చేస్తోంది. ఇది ఉమ్మడి రాష్ట్రంలో ఒకప్పటి అంచనా. ఈ ఖర్చు ఇప్పుడు నిమిషానికి రూ. 10 వేలకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీన్నిబట్టి సభ జరిగినన్ని రోజులూ ఎంత ప్రజాధనం ఖర్చవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇంత వ్యయ, ప్రయాసలకోర్చి సభను నిర్వహిస్తున్న దరిమిలా.. త్వరలో ఏర్పడబోయే తెలంగాణ మూడో శాసనసభ కొంగొత్త దారి చూపాలి. సమస్యలపై చర్చకు, పరిష్కారానికి అది వేదిక కావాలి. ప్రశ్నించే ప్రజా గొంతుకలకు స్వేచ్ఛనివ్వాలి. అలాగాక 'మీరు గతంలో ఇలా చేశారు కాబట్టి..మేం ఇప్పుడు అంతకు రెట్టింపు చేస్తాం...' అనే రీతిలో వ్యవహరిస్తామంటే ప్రజల ఆశలు, ఆకాంక్షలపై నీళ్లు జల్లినట్టే. ఆ రకమైన వ్యవహారశైలి సభకు ఎంత మాత్రమూ గౌరవాన్ని తెచ్చిపెట్టదు. కాబోయే ప్రభుత్వాధీశులు ఇక్కడో విషయాన్ని జ్ఞాపకం చేసుకోవాలి... కేరళలో గత శాసనసభలో బీజేపీకి ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉండేవారు. సైద్ధాంతికంగా అధికారంలో ఉన్న సీపీఐ(ఎం)కు, కమలం పార్టీకి పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ ఆ రాష్ట్రానికి వరదలు వచ్చిన సమయంలో ప్రజలెన్నుకున్న బీజేపీ శాసనసభ్యుడిని గుర్తించి, గౌరవించి... సీఎం పినరయి విజయన్ తనతో పాటు ఆయన్ను కూడా ఏరియల్ సర్వేకు తీసుకెళ్లారు. ఇదీ ప్రతిపక్షాలను గౌరవించే పద్ధతి.. ఆయా సభ్యులకు ఇచ్చే మర్యాద. సభను సజావుగా నడపటానికి అధికారపక్షం ఈ ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకుంటే చాలు...

భారత రాజ్యాంగం : బాబ్రీ మసీదు : బాబా సాహెబ్



ఎస్. వినయకుమార్

కాకతాళీయమో, కాదో గాని భారతరత్న బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి రోజే కాషాయ పరివారం బాబ్రీ మసీదును కూల్చింది. భారత రాజ్యాంగమన్నా, చర్చి, మసీదులన్నా వారికి చెప్పలేనంత కడుపుమంట. దేశ పౌరుల్లో పరమత ద్వేషభావాన్ని పెంచి అధికారంలోకి రావడం కోసం వారు బాబ్రీ మసీదును లక్ష్యం చేసుకొన్నారు. ఇప్పుడు లౌకికతత్వం రాజకీయ ప్రజాస్వామ్యం ప్రబోధించే భారత రాజ్యాంగాన్ని దాని విలువలను నీరుగార్చే పనిలో ఉన్నారు. సమానత్వం సౌభ్రాతృత్వ పౌరులందరికీ వర్తించే చట్టం, ప్రజలందరికీ జీవించే హక్కు భావప్రకటనా స్వేచ్ఛ వంటి విలువలకు పాడె కడ్తున్నారు.

భారత రాజ్యాంగం మతంతో నిమిత్తం లేకుండా దేశంలోని పౌరులందరినీ సమాన హోదా కల్పించింది. హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్‌లు కోరుకున్నదే బీజేపీ కోరుకుంటున్నది. భారతదేశం హిందువులదని, ఈ దేశంలో క్రైస్తవులు, ముస్లింలు తమ నివాసాన్ని కొనసాగించాలనుకొంటే రెండవ తరగతి పౌరుల్లా, హిందువుకు లోబడి బతకాలని ఆ సంస్థల సిద్ధాంతం. వినాయక్ దామోదర్ సావర్కర్, మాధవ్ సాదాశివ్‌రావ్, గోల్వాల్కర్ చాలా స్పష్టంగానే తమ రాతల్లో ఈ సిద్ధాంతాన్ని ప్రవచించారు. కాని భారత రాజ్యాంగం వారి వాదనను పట్టించుకోలేదు. పౌరులందరికీ ఒకే విలువ గల ఓటు హక్కునిచ్చింది. కుల మతాలతో నిమిత్తం లేకుండా మహిళతో సహా భారత పౌరులందరికీ ఒకే రీతిగా చట్టాలు అమలవుతాయి. వారసత్వ చట్టాల్లో మాత్రం కొన్ని తేడాలున్నాయి.

> మోడీ పాలనలో బీజేపీ తన మతతత్వ విధానాలను బాహాటంగా అమలు చేయడానికి పూనుకొంది. రాజ్యాంగ సంస్థలను తన రాజకీయ ప్రయోజనాలను సాధించే పనిముట్లుగా మార్చుకొంది. ఎన్నికల సంఘం, పోలీసు విభాగాలు వెన్నుముక లేని సంస్థలయ్యాయి. ఎలక్టొరల్ బాండ్లపేర అవినీతికి, ఆశ్రిత పెట్టుబడి దారులకు ప్రజల పొమ్మును ధారపోసే విధానాలను కాంగ్రెస్ కంటే నిస్సిగ్గుగా అమలు చేస్తోంది. తీవ్రమైన నేర చట్టాల కింద కేసులు బనాయించి ఏండ్ల తరబడి జైళ్లలో పెడుతోంది. ఆ కేసులు విచారణకు సైతం రావు. నిందితులు అలా జైళ్లలో ఉండిపోవాల్సి వస్తుంది. మీడియా స్వేచ్ఛను కొనేసింది. అడ్డగోలు వాదనలకు వార్తలకు సోషల్ మీడియాను పెంచి పోషిస్తోంది. పార్లమెంట్‌ను ఒక ప్రహసనంగా మార్చింది.

భారతీయులందరూ ఒక జాతిగాదంటూ రెండు జాతుల సిద్ధాంతాన్ని మొట్టమొదట ప్రతిపాదించింది సావర్కర్. బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాభిక్ష దరఖాస్తు పెట్టుకొని అండమాన్ జైలు నుండి విడుదలయిన సావర్కర్ బ్రిటిష్ పాలకులకు ఇచ్చిన మాట ప్రకారం స్వాతంత్ర్య పోరాటం నుండి దూరంగా ఉన్నారు. హిందూ మహాసభకు అధ్యక్షుడయ్యాడు. భారత దేశంలో హిందూ ముస్లింలు రెండు జాతులున్నాయని సిద్ధాంతీకరించారు. ముస్లిం లీగ్ అధ్యక్షుడు మహ్మదలీ జిన్నా ఆ తర్వాత అదే వాదనను అందుకొన్నారు. ఫలితం భారతదేశ విభజన. విభజించు పాలించు విధానాన్ని వర్తింప చేసిన బ్రిటిష్ వలస పాలకులకు కావల్సింది అదే కాగా ఆర్ఎస్ఎస్ దాని పరివారం విభజన పాపాన్ని మొదట మహాత్మాగాంధీ నెత్తికి చుట్టింది. ఇప్పుడు నెహ్రూ నెత్తికి చుడుతున్నారు. మహాత్ముడిపై గౌరవం ఒలకబోస్తూనే స్వాతంత్ర్యోద్యమంలోకి విశాల ప్రజానీకాన్ని సమీకరించిన ఆయన కృషిపై దుప్పటి కప్పి ఆయన్ను స్వచ్ఛతకు పరిమితం చేశారు. పనిలోపనిగా స్వచ్ఛ భారత్ పేర 0.5 శాతం పన్నును జీఎస్‌టికి చేర్చారు.

రాజ్యాంగం రచనా సంఘానికి అంబేద్కర్ అధ్యక్షుడే అయినా అనేక రకాలైన సాంప్రదాయ వాదులతో కూడింది మన రాజ్యాంగసభ. ఆ సభలో కొందరు పెద్దలకు హిందూ మహాసభకు ఉండే ఛాందస, ఒంటెత్తు భావనలు ఉన్నాయి. అయినప్పటికీ స్వాతంత్రోద్యమం నాటి విలువలపై ఆధారపడి భారత రాజ్యాంగ నిర్మాణం జరిగింది. కానీ "భారత రాజ్యాం గం మనది కాదు. మువ్వన్నెల జెండా మనది కాదు. భారత రాజ్యాంగం ఒక అతు కుల బొంత. పశ్చిమ దేశాల నుండి అక్కడ కొంత ఇక్కడ కొంత తెచ్చి జోడించారు. అది భారత్‌కు పనికి రాదు." అంటూ కాషాయ దళాలు ఈసడిస్తుంటాయి. మువ్వన్నెల జెండా కూడా పశ్చిమ దేశాల తరహాలో ఉంది. మన జెండా కాషాయ రంగులో మధ్యలో ఒక చీలికలతో ఉండాలని వాదిస్తుం టారు. చిత్‌పవన్ బ్రాహ్మణులైన పేష్వా పాలకుల కాషాయ జెండానే మన జాతీయ జెండాగా ఉండాలని వారి అభిమతం.

కులమతాలతో నిమిత్తం లేకుండా ఒక నేరానికి ఒకే శిక్ష విధించాలని చెప్పే మన చట్టాలు సహజంగానే వారికి జీర్ణం కానివి. వర్ణం ప్రకారం శిక్షలు, హక్కులు, ఆస్తులు ఉండాలని మనుస్మృతి చెప్తుంది. అందుకనే అంబేద్కర్ మనుస్మృతిని మహద్ పోరాటం సందర్భంగా మనుస్మృతిని తగలబెట్టారు. అలాంటి మనుస్మృతి సాంప్రదాయ వాదులకు శిరోధార్యం, మనుస్మృతిని తగలబెడితే వారు విలవిల్లాడుతారు. ఫ్యూడల్ ప్రభువుల ప్రాపకంతో వారి పాత్రతో మతతత్వ పార్టీలైన హిందూమహాసభ ఆర్ఎస్ఎస్ ముస్లింలీగ్ పుట్టుకొచ్చాయి. కనుక వాటికి ఇప్పటికీ ఫ్యూడల్ విలువల పట్ల మోజు. ఆ విలువలు కష్టజీవులనే కాదు, మహిళలనూ అణిచి ఉంచాలని చూస్తాయి. భారత రాజ్యాంగం మహిళలకు సమాన పౌరసత్వాన్ని కలిగిస్తోంది.

స్వాతంత్ర్యపోరాటం సందర్భంగా సామాజిక ఆర్థిక రంగాల్లో చేయాల్సిన పోరాటాన్ని, తన వర్గ స్వభావం వల్ల కాంగ్రెస్ నాయకత్వం వాయిదా వేసింది. స్వాతంత్ర్యం వచ్చాక వాటి సంగతి చూసుకోవచ్చని చెప్పింది. కాని స్వాతంత్ర్య భారతంలో కూడా వాటిని సమగ్రదృష్టితో చేపట్టలేదు. ఓటు బ్యాంకు రాజకీయాల దృష్టితో క్రమంగా మృధు హిందూత్వను అనుసరించింది. ముస్లింల్లో ప్రజాస్వామిక సంస్కరణల కోసం ప్రయత్నించకుండా సాంప్రదాయ శక్తులను సంతృప్తి పరిచే విధానాన్ని అనుసరిస్తూ అంబేద్కర్ చేసిన హెచ్చరికను పెడ చెవిన బెట్టారు. తద్వారా ప్రభుత్వాలు మెలమెల్లగా రాజకీయ ప్రజాస్వామ్యానికీ ప్రమాదం తెచ్చి పెట్టాయి.

అక్కడో నల్లరాయి ఇక్కడో తెల్లరాయి పేర్చినట్టుగా భారత రాజ్యాంగాన్ని రూపొందించి ఉంటే ఇంత కష్టపడాల్సిన అవసరం ఉండేది కాదని రాజ్యాంగ సభకు రాజ్యాంగాన్ని సమర్పిస్తూ చెప్పారు. రాజ్యాంగ రూపొందుతున్న సమయంలో సైద్ధాంతికంగా అసమ్మతి తెల్పిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు పరిమితం కాకుండా సభ్యులు చర్చల్లో అనేక విషయాలను ముందుకు తెచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అదే సందర్భంలో ఒక హెచ్చరిక చేశారు.

"జనవరి 26,1950తో మనం ఒక వైరుధ్య" భరితమైన జీవితంలోకి ప్రవేశిస్తున్నాం. రాజకీయాల్లో మనకు సమానత్వం ఉంటుంది. కాని సామాజిక ఆర్థిక రంగాల్లో అసమానత ఉంటుంది. రాజకీయాల్లో ఒకరికి ఒకే ఓటు, ఒక ఓటుకు ఒకే విలువ అన్న సూత్రాన్ని అనుసరిస్తాం. కాని మన సామాజిక, ఆర్థిక నిర్మాణం కారణంగా మనుషులందరికీ ఒకే విలువ అన్న సూత్రాన్ని నిరాకరిస్తాం. ఈ వైరుధ్యాల మధ్య మనం ఎంతకాలం ఉండగలం. సామాజిక, ఆర్థిక రంగాల్లో ఎంతకాలం సమానత్వాన్ని నిరాకరించగలం. చాలా కాలం పాటు ఈ నిరాకరణ సాగితే మనం రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిన వారవుతాం. వీలైనంత త్వరగా మనం ఈ వైరుధ్యాన్ని తొలగించాలి. లేకపోతే మనం ఎంతో కష్టపడి రూపొందించుకొన్న రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణం పేలిపోతుంది." అన్నారు అంబేద్కర్.

మోడీ పాలనలో బీజేపీ తన మతతత్వ విధానాలను బాహాటంగా అమలు చేయడానికి పూనుకొంది. రాజ్యాంగ సంస్థలను తన రాజకీయ ప్రయోజనాలను సాధించే పనిముట్లుగా మార్చుకొంది. ఎన్నికల సంఘం, పోలీసు విభాగాలు వెన్నుముక లేని సంస్థలయ్యాయి. ఎలక్టొరల్ బాండ్లపేర అవినీతికి, ఆశ్రిత పెట్టుబడి దారులకు ప్రజల పొమ్మును ధారపోసే విధానాలను కాంగ్రెస్ కంటే నిస్సిగ్గుగా అమలు చేస్తోంది. తీవ్రమైన నేర చట్టాల కింద కేసులు బనాయించి ఏండ్ల తరబడి జైళ్లలో పెడుతోంది. ఆ కేసులు విచారణకు సైతం రావు. నిందితులు అలా జైళ్లలో ఉండిపోవాల్సి వస్తుంది. మీడియా స్వేచ్ఛను కొనేసింది. అడ్డగోలు వాదనలకు వార్తలకు సోషల్ మీడియాను పెంచి పోషిస్తోంది. పార్లమెంట్‌ను ఒక ప్రహసనంగా మార్చింది. ప్రతి



పక్షంలో ఉండగా చెప్పిన సుద్దులు ఒక్కటీ పాటించదు తనకు అవసరమైన బిల్లులను పేరుకే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి తగిన చర్చకు అవకాశమివ్వకుండా ఆమోదముద్ర వేసుకొంటుంది. రాష్ట్రాల్లోని గవర్నర్లు అధికారిక చొరబాటు దారుల్లా రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారు. మోడీకి, షాకు మాత్రమే

> కులమతాలతో నిమిత్తం లేకుండా ఒక నేరానికి ఒకే శిక్ష విధించాలని చెప్పే మన చట్టాలు సహజంగానే వారికి జీర్ణం కానివి. వర్ణం ప్రకారం శిక్షలు, హక్కులు, ఆస్తులు ఉండాలని మనుస్మృతి చెప్తుంది. అందుకనే అంబేద్కర్ మనుస్మృతిని మహద్ పోరాటం సందర్భంగా మనుస్మృతిని తగలబెట్టారు. అలాంటి మనుస్మృతి సాంప్రదాయ వాదులకు శిరోధార్యం, మనుస్మృతిని తగలబెడితే వారు విలవిల్లాడుతారు. ఫ్యూడల్ ప్రభువుల ప్రాపకంతో వారి పాత్రతో మతతత్వ పార్టీలైన హిందూమహాసభ ఆర్ఎస్ఎస్ ముస్లింలీగ్ పుట్టుకొచ్చాయి. కనుక వాటికి ఇప్పటికీ ఫ్యూడల్ విలువల పట్ల మోజు. ఆ విలువలు కష్టజీవులనే కాదు, మహిళలనూ అణిచి ఉంచాలని చూస్తాయి. భారత రాజ్యాంగం మహిళలకు సమాన పౌరసత్వాన్ని కలిగిస్తోంది.

మేము జవాబుదారీ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు వాఖ్యలను తీర్పులను పట్టించుకోవడం లేదు. మెజారిటీ మత తత్వం నియంతృత్వం వైపునకు మైనారిటీ మతతత్వం టెర్రరిజం వైపు వెళ్తాయన్న అంచనాలను మోడీ ప్రభుత్వం ఆచరణలో అమలు చేసి చూపెడుతోంది.

రాజ్యాంగసభలో ప్రొ.కె.టి.షా అనే సభ్యుడు రాజ్యాంగంలోని ఆర్టికల్1, క్లాజు1లో సెక్యులర్, ఫెడరల్, సోషలిస్టు అనే పదాలను చేర్చాలని ప్రతిపాదించారు. అంబేద్కర్ ఆ పదాల అవసరం లేదని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లో అవి భాగంగా రాజ్యాంగ ముసాయిదాల్లో భాగంగా ఉన్నాయని చెప్పారు. న్యాయ ప్రక్రియలో అనుసరించాల్సిన సోషలిస్టు సూత్రాలను, సమానత్వం నిష్పాక్షకత వంటి అంశాలను కూడా ఇదివరకే చేర్చామని చెప్పారు. లౌకిక విలువకు అంబేద్కర్ గట్టిగా కట్టుబడి ఉన్నారు. న్యాయం- సమానత్వం గురించి బలంగా రాజ్యాంగ ముసాయిదాలో చెప్పామన్నారు. దేశ నిర్మాణం సందర్భంగా అనుసరించాల్సిన సౌభ్రాతృత్వంపై ఆయన సభలో అనర్గళంగా మాట్లాడారు.

కాని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి లౌకిక విలువలు, సమానత్వం అన్నవి నచ్చని అంశాలు, అందుకనే పార్లమెంట్ నూతన భవనం ప్రారంభంలో సభ్యులకు ఇచ్చిన రాజ్యాంగ పుస్తకాల ప్రవేశికలో సెక్యులర్, సోషలిస్టు అన్న పదాలను తొలగించారు. ఎమర్జెన్సీలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆ పదాలను చేర్చారు కనుక ఆ పదాలను తాము తొలగించినట్లు వివరణ ఇచ్చారు. కాని వాస్తవం ఏమిటంటే ఆచరణలో రాజ్యాంగ మూల స్వభావాన్నే బీజేపీ మార్చాలనుకొంటోంది. ప్రభుత్వాన్ని మతంతో కలగాపులం చేస్తోంది. మత సామరస్యం కోసం ప్రాణాలివ్వడానికి సిద్ధపడిన మహాత్మాగాంధీని చంపిన గాడ్సేను అనధికారికంగా ఆకాశానికి ఎత్తుతోంది. గాంధీ హత్యకేసులో సరైన సాక్ష్యాలు లేక బయటపడిన సావర్కర్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్ఠించింది.

భారత పౌరులు ఏ మతాన్నయినా అనుసరించవచ్చు, ఏ మతాన్నయినా స్వీకరించవచ్చు. అది ప్రాథమిక హక్కు. అందుకు విరుద్ధంగా బీజేపీ రాష్ట్రాల్లో మత మార్పిడి నిరోధక చట్టాలు తెచ్చారు. మతాంతర వివాహాలకు జిహాదు సాకు చూపి అడ్డుపడి ప్రాథమిక హక్కును హరించి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన అనుసరించదల్చుకొన్న మౌలిక విలువలు ఏమిటి? నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరిస్తున్న విలువలేమిటి? ఒకసారి బేరిజు వేసుకోవాల్సిన రోజు ఇది.



చరిత్ర నిర్మాతలు ప్రజలే

ప్రజాబలాన్నే తన బలంగా భావించి
నేను ఒక యుగపురుషుడినని విర్రవీగిన
నాయకులెందరినో కాలగర్భంలో కలిపిన
చరిత్ర ప్రజలదే..

ఉద్యమానికి మద్దతిచ్చి, ఎన్నికల్లో ఓట్లనిచ్చి
నాయకులను యుగపురుషులుగా
తయారు చేసేది ప్రజలే..

అధికారం తమ చేతికి చిక్కాక
అహంకారంతో ఆ ప్రజలనే వంచించే వారిని
అధఃపాతాళంలోకి తొక్కేదీ ప్రజలే..

ఒకనాడు తను నడిపిన ఉద్యమ ఆకాంక్షల కోసం
వందలాది మంది ప్రాణాలర్పింది ప్రజలే..
తన వెంట నడిచిన కోట్లాదిమంది ప్రజలే..
ప్రతి ఎన్నికల్లో గెలిపించిందీ ప్రజలే..

అదంతా నా బలమే అని భావించి
ఇచ్చిన నినాదాలు, చేసిన బాసలు మరిచి
అమరవీరులను అటకెక్కించి,
ఉద్యమకారులను బయటకు పంపి,
ఉద్యమ ద్రోహులను, ధనవంతులను
అక్కున చేర్చుకుని,
తన పాలిత భూభాగాన్ని,
అప్రకటిత బందీఖానాగా మారిస్తే..
పాలిత ప్రజలను బానిసలుగా భావిస్తే...
ప్రజలను గొర్లను, బర్లను మలిపినట్లు
మలపొచ్చు అని భ్రమ పడితే
ఓటు ద్వారా తమశక్తిని ప్రదర్శించే
సమయం వచ్చినప్పుడు బండకేసి కొట్టేది ప్రజలే.
ఎందుకంటే నేడు బాంచన్ దొర అని
బతికే రోజులు కావు కాబట్టి.
మహోన్నతమైన భారత రాజ్యాంగం ద్వారా
మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
అందించిన ఓటు అనే వజ్రాయుధం
తమ అమ్ములపొదిలో ఉంది కాబట్టి.

నాటి పాలకుల విధానాన్నే, మరో రూపంలో
నేటి పాలకులు అనుసరిస్తున్నారనే
కృతనిశ్చయానికి ప్రజలు వచ్చినట్టున్నారు.
అందుకే స్పష్టమైన తీర్పు ఇచ్చినట్టున్నారు.

బహుశా ఇదంతా స్వయం కృతాపరాధమేమో?
నేటి పాలకులు తమకు అందివచ్చిన
అవకాశాన్ని ఒడిసిపట్టుకుని,
గతంలో చేసిన తప్పులను సరిచేసుకుంటే.. సరి,
లేదంటే వీరి సంగతీ.. అదే సంగతి అవుతుంది మరి.
ఎందుకంటే చరిత్ర నిర్మాతలు ప్రజలే కాబట్టి.

- డి. సత్యానంద్, 9912973173

అసమానతల అంతమే అంబేద్కర్‌కిచ్చే నివాళి




టి.స్కైలాబ్ బాబు

'కులం పునాదులపై ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేము' అన్నారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. కులాధారిత సమాజాన్ని కూలదోసి, మానవ సమాజాన్ని నిర్మించాలని ఆయన భావించారు. కానీ నేడు కులాన్ని బలపర్చడం, దాన్ని స్థిరపర్చడం జరుగుతుంది. కులం ఓటు బ్యాంకుకు కేంద్రంగా, పాలక వర్గాలకు పావుగా మారింది. ఆయన విగ్రహాలకు పూలదండలు వేసి దండాలు పెట్టి కీర్తించడం, ఆయన ఆశయాలని మాత్రం అధఃపాతలంలోకి తొక్కడం నేడు జరిగుతున్నది. అగ్ర కులాలు కులాన్ని తమ ఆధిపత్యం కోసం, తమకంటే కింది వారిని అణిచివేయడం తాము పై కులస్తులమని గర్వం ప్రదర్శించడానికి ఉపయోగిస్తున్నాయి. అప్పటికే అసమానతలు ఉన్న కులాల్లో కింది కులాల వారిలో సైతం తమ కులానికి అన్యాయం జరుగుతుందని పాలక వెగలతో రాజేపడుతూ అందులోని ఒక నాయకుడు ప్రయోజనం కోసం మొత్తం తమ కులాన్ని తాకట్టు పెట్టడం చూస్తున్నాం. మనువాదం సృష్టించిన జబ్బు కులమని మనుస్మృతి గ్రంథాన్ని అంబేద్కర్ ఆనాడే తగులబెట్టిన విషయం తెలిసిందే. ఓ వైపు అంబేద్కర్ మాకు స్ఫూర్తి అని చెబుతూ మరోవైపు అన్ని రకాల అసమానతలకు మూలమైన మనుస్మృతి వారసురాలైన బీజేపీ పంచన చేరుకున్నది చూస్తున్నాము. అంబేద్కర్ కుల అసమానతలు, కులం స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలకు వ్యతిరేకమైనదనీ దానిని సమూలంగా నిర్మూలించి మానవ సమాజమంతా ఒక్కటిగా ఉండాలన్నారు. సామాజిక ఆర్థిక న్యాయం జరగాలంటే సమాజంలో అంతరాలు అంతం కావాలని చెప్పారు.

మన రాజ్యాంగం కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలించి, కులనిర్మూలనకు బాటలు వేయాలన్నది. కానీ ఆ రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కిన మనువాద బీజేపీ రాజ్యాంగ లక్ష్యాలను నాశనం చేస్తోంది. ఆరెస్సెస్ కనుసన్నల్లో పనిచేస్తూ తమ అంతిమ లక్ష్యమైన మనువాద రాజ్యానికి అడ్డుగా ఉందని రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంది అందుకోసమే నేడు కుల, మత వైషమ్యాలను పెంచి పోషిస్తుంది. ప్రత్యేకించి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ వైషమ్యాలు పెట్రేగిపోయాయి. బ్రాహ్మణిజం, క్యాపిటలిజం రెండూ మనదేశానికి శత్రువులని అంబేద్కర్ ఏనాడో చెప్పాడు. సరిగ్గా ఆయన లక్ష్య విరోధులే ఈ దేశాన్ని ఏలడం ఈ దేశ ప్రజల దౌర్భాగ్యం. 1950 జనవరి 26నుండి అమల్లోకి వచ్చిన కేవలం ఒక శాసన గ్రంథం మాత్రమే కాదు, అది ఒక సోషల్ రెవల్యూషనరీ డాక్యుమెంటు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి అనేక విలువలను ఈ ఆధునిక సమాజంలో వ్యవస్థీకరించే ఆశయాన్ని అందులో ప్రకటించారు. భూమి సమానత్వాన్ని పరిశ్రమల్లో కార్మికులకు యాజమాన్య వాటా స్త్రీ సమానత్వం కోసం ఆయన పేర్కొన్న అంశాలు ఏనాటికైనా విప్లవకరమైనవే. మానవ సమాజం ఒక సమానత్వ సమాజంగా రూపుదిద్దుకొని ఒక పవిత్ర విలువగా నిర్మించటమే దానికి గల విప్లవకర స్వభావం అన్నారు.

1917 రష్యాలో లెనిన్ నాయకత్వంలో ఏర్పడిన సోషలిస్ట్ విప్లవ ప్రభావం నాడు ప్రపంచాన్ని ప్రభావితం చేసింది. ఆ వెలుగులో అంబేద్కర్, లెనిన్, మార్టిన్ లూథర్ కింగ్, జోతి భాపూలే వంటి ఆధునిక తాత్వికుల నుంచీ, ఆధునిక కాల విప్లవ మహోపాధ్యాయుల నుంచీ రెవల్యూషనరీ అంబేద్కర్ స్వీకరించారు. అంబేద్కర్ విద్య, వైద్యం ఎల్లవేళలా సంక్షేమ రంగంలో మాత్రమే ఉండాలని చెప్పారు. పాలకులు మాత్రం విద్య వైద్యాన్ని ప్రయివేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారు. దీంతో సామాన్య పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు.



నిరుపేదలకు సరైన వైద్య మందడం లేదు. అంబేద్కర్ పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా ఉండాలని చెబితే నేడు కార్మికులకు కనీస వేతనం కూడా ఇవ్వని దుస్థితి. కార్మికులు కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత కోసం చేస్తున్న సార్వత్రిక సమ్మెలు చూస్తున్నాం. ఆయన స్త్రీ సమానత్వం కోసం హిందూ కోడ్‌బిల్ పెడితే అది ఆమోదం కాకపోవడంతో ఆయన రాజీనామా చేశారు. నేడు మహిళలంటే ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించే పార్టీ అధికారంలో ఉండడం వల్ల మహి ళలపై హింస పెరిగింది. తెలంగాణ ఎన్నికల్లో బీసీ సీఎం అని ప్రకటించారు ఆయనే ఓబీసీ పీఎంగా ఉండి ఓబీసీలకు చేసిందేమీ లేదు. బీసీ కులగణన చేపట్టబోమని సుప్రీంకోర్టుకు సైతం వెళ్లిన ఘనత బీజేపీదే. రాష్ట్రంలోవారి పార్టీ బీసీ అధ్యక్షుడిని తొలగించిన తెలిసిందే. 56శాతం ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం నాలుగు శాతం నిధులు కేటాయించడం ఇవ్వన్నీ బీజేపీ బీసీలను మోసగించినవి కావా? ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ గురించి తొమ్మిదేండ్లుగా కనీస అపాయింట్ మెంట్ ఇవ్వని మోడీ నేరుగా ఎమ్మార్పీఎస్ సభలో పాల్గొనడం మోసం కాకపోతే ఇంకేమిటి? గొర్రె కసాయి వాడిని నమ్మినట్టుగానే మందకృష్ణ మోడీని నమ్మడం తద్వారా ఎస్సీలను బీజేపీ ఓటు బ్యాంక్‌గా మార్చడం కోస మేనని స్పష్టమవుతోంది.

> కులం, భూమి రెండూ విడదీయరాని అంశాలు. ప్రజలు భూమ్మీద హక్కుల కోసం భూస్వాముల సొంత సాయుధ ముఠాలతో పోరాడడంతో వాళ్ల మీద హింసకాండ సాగింది. ఎన్నుకోబడిన పాలకవర్గాలే వెన్నుదన్నుతో భూస్వాములను ప్రోత్సహించడం శోచనీయం. కూలీ రేట్లు పెంచమని అడిగినందుకు తమిళనాడులోని కీళవేణ్మనిలో సామూహిక హత్యాకాండ, మహారాష్ట్రలో ఖైర్లాంజీ ఊచకోత, ఆంధ్రలో కారంచేడు, చుండూరు, వేంపెంట, పదిరి కుప్పం, లక్షింపేట, జరిగిన హత్యలు అందుకు సాక్ష్యం.

కుల నిర్మూలన పోరాటం శాంతియుతంగా జరగాలనే కోరుకున్నాం. కానీ హింసను ఒక సాధనంగా మనువాద పాలకవర్గం ఉపయోగిస్తూ ఈ పోరాటాలను అణచివేస్తున్నది. కులాంతర వివాహాలు చేసుకున్నవారికి రక్షణ లేదు. గత డెబ్బయేండ్లలో వేలాదిమందిని హత్య గావించబడ్డారు. ఈ మధ్యకాలంలో జరిగిన కులదురహంకార హత్యలను మనం ఇంకా మరిచిపోలేదు. పెరుమాండ్ల ప్రణయ్, మంథని మధుకర్, అంబోజి నరేష్ హత్యలు అందుకు ఒక ఉదాహరణ. ఇంకా చెప్పాలంటే కులం, భూమి రెండూ విడదీయరాని అంశాలు. ప్రజలు భూమ్మీద హక్కుల కోసం భూస్వాముల సొంత సాయుధ ముఠాలతో పోరాడడంతో వాళ్ల మీద హింసకాండ సాగింది. ఎన్నుకోబడిన పాలకవర్గాలే వెన్నుదన్నుతో భూస్వాములను ప్రోత్సహించడం శోచనీయం. కూలీ రేట్లు పెంచమని అడిగినందుకు తమిళనాడులోని కీళవేణ్మనిలో సామూహిక హత్యాకాండ, మహారాష్ట్రలో ఖైర్లాంజీ ఊచకోత, ఆంధ్రలో కారంచేడు, చుండూరు, వేంపెంట, పదిరి కుప్పం, లక్షింపేట, జరిగిన హత్యలు అందుకు సాక్ష్యం. సైద్ధాంతికంగా కుల, మత ఫాసిజాలను వ్యతిరేకిస్తూ పోరాడిన వారిని హత మార్చడం కూడా అందులో భాగమే. కల్బుర్గి, దబోల్కర్, గౌరీ లంకేష్, రోహిత్ వేముల వంటి అనేక మందిని పొట్టనెట్టుకున్న సంగతి మరువలేం. ఈ అసమానతల అంతం కోసం సాగే పోరాటంలో అనేక మంది అసువులు బాసారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగ రద్దుకు బీజేపీ అనేక రకాల కుట్రలు చేస్తోంది. మనుస్మృతిని మన రాజ్యాంగంగా ప్రవేశపెట్టి, దేశాన్ని మత రాజ్యాంగ మార్చాలని భావిస్తోంది. దీనిని అడ్డుకొని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి. అంబేద్కర్ ఆశయాలను నిలబెట్టడడం, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రక్షించుకోవడం, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ ఉద్యమం మహోన్నతంగా సాగాలి. అదే మనం అంబేద్కర్‌కు అర్పించే నివాళి.

(నేడు అంబేద్కర్ 67వ వర్ధంతి)

సెల్: 9177549646

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





పార్లమెంటు ఎన్నికలే లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఆలంపూర్ నుంచి గెలిచిన విజయుడు తదితరులు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన సుదీర్ఘ మంతనాలు, సమాలోచనలు జరిపారు.

ముఖ్యంగా బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహణ, ఎల్పీ లీడర్ ఎన్నికపై ప్రధానంగా కేసీఆర్ చర్చించారు. ముందుగా అనుకున్నట్టు తనయుడు కేటీఆర్‌ను శాసనసభాపక్ష నాయకుడిగా నిర్ణయించాలని అనుకున్నప్పటికీ... పార్లమెంటు ఎన్నికల వరకూ తానే ఆ పాత్రను పోషించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఎంపీ ఎలక్షన్ల వరకూ అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు తిరగాలనీ, తద్వారా పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్నారు.

'పదేండ్ల మన ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జనాలకు మరోసారి గుర్తు చేయాలె. ఓటేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలపాలె. అదే సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలుకు అందరమూ కలిసి పోరాడదామంటూ ప్రజలకు పిలుపునివ్వాలె...' అంటూ ఆయన నేతలకు చెప్పినట్టు తెలిసింది. తద్వారా పార్లమెంటు ఎన్నికల నాటికి పార్టీకి 'బూస్టప్' ఇద్దామంటూ దిశా నిర్దేశం చేశారు.

ఎంపీ ఎలక్షన్లలో మెదక్ నుంచి పోటీ చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. అందువల్ల ఆ ఎన్నికల్లో ఇటు ఆంధ్రాతోపాటు అటు మహారాష్ట్రలోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను నిలబెట్టనున్నారు. తెలంగాణతోపాటు ఆయా రాష్ట్రాల్లో కొన్ని సీట్లను గెలిస్తే... ఢిల్లీలో చక్రం తిప్పొచ్చనే అంచనాతో కారు సారున్నారు. అందువల్ల పార్లమెంటు ఎన్నికల వరకూ ఇక్కడ శాసనసభాపక్ష నేతగా వ్యవహరించి, ఆ తర్వాత హస్తినలో 'రాజకీయం' చేయాలని ఆయన యోచిస్తున్నారు. ఇదే జరిగితే కేటీఆర్‌కు ఆర్నెల్ల తర్వాతే ఎల్పీ లీడర్ అయ్యే అవకాశముంటుంది. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల్లో ఎవరు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు..? ఎవరు పక్క చూపులు చూస్తారనే దాన్ని కేసీఆర్ సీరియస్‌గా తీసుకోవటం లేదని తెలిసింది. 'ఇవన్నీ పట్టించుకుంటే పార్టీని నడపలేం. ఉన్నోడు ఉంటడు.. పోయినోడు పోతడు. మనమైతే ఎక్కువ సంఖ్యలో ఎంపీ సీట్లను గెలవటం ద్వారా పార్టీ నాయకుల్లోనూ, కార్యకర్తల్లోనూ ఉత్సాహాన్ని నింపాలి...' అంటూ వ్యాఖ్యానించినట్టు సమాచారం.

సీఎం ప్రమాణస్వీకారానికి విస్తృత ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను కోరారు. ఈ సమావేశంలో డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీలు రిజ్వీ, శైలజా రామయ్యర్, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, జీఏడీ సెక్రటరీ శేషాద్రి, ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, ఐ అండ్ పీఆర్ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

శాంతించిన ఉత్తమ్, భట్టి

(మొదటిపేజీ తరువాయి)

హైకమాండ్ తీసుకున్న నిర్ణయాన్ని సీనియర్ నేతలిద్దరికి కేసీ.వేణుగోపాల్ వివరించారు. ఈ భేటీ అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా అధిష్టానం ఎవరి పేరు ప్రకటించిన తనకు ఆమోదమేనని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేగా గెలిచినందున ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సిందేననీ, దీని త్వరలో నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

ఇండియా' బ్లాక్ సమావేశం వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇండియా బ్లాక్ సమావేశం వాయిదా పడింది. ఈనెల 6న బుధవారం ఈ సమావేశం జరగాల్సి ఉండగా, కీలక నేతలు అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదా పడినట్టు ఆయా వర్గాలు తెలిపాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటానికి భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించాలని భావించారు. అయితే సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు కీలక నేతలు ముందస్తు షెడ్యూల్ కారణంగా హాజరుకావడం లేదు.

దీంతో ఇండియా బ్లాక్ సమావేశాన్ని వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా బ్లాక్ నేతల సమావేశం జరపాలని నిర్ణయించారు. అనంతరం డిసెంబర్‌లోనే అందరికీ ఆమోదయోగ్యమైన తేదీలో ప్రతిపక్ష పార్టీల అధ్యక్షులు, ఇండియా బ్లాక్ అధినేతల సమావేశం ఏర్పాటుకు నిర్ణయించారు.

సమాచారం లేదన్న ఎస్‌పి, టిఎంసి

ఇండియా బ్లాక్ సమావేశానికి తమ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ హాజరయ్యే ఆలోచన ఏదీ లేదని ఆ పార్టీ ప్రతినిధి రాజేంద్ర చౌదరి ప్రకటించారు. ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్ కానీ, మరో నేత కానీ వెళ్లే అవకాశం ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల ఫలితాలు వెలువడిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నారా? అని అడిగినప్పుడు, ఇండియా బ్లాక్ సమావేశం గురించి తమకు ముందస్తు సమాచారం లేదని ఆయన సమాధానమిచ్చారు.

మరోవైపు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం తనకు డిసెంబర్ 6న కలకత్తాలో ముందస్తు కార్యక్రమా లున్నందున సమావేశానికి హాజరుకాలేక పోతున్నట్లు చెప్పారు. తమకు ముందస్తు సమాచారమిచ్చి ఉంటే కలకత్తా సమావేశాన్ని మార్చుకుని ఉండేవాళ్లమని తెలిపారు.

ఆసక్తి చూపని నితీష్

ప్రతిపక్ష పార్టీల నేతలను స్వయంగా కలుసుకుని ఇండియా బ్లాక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సైతం డిసెంబర్ 6న సమావేశానికి ఆసక్తి కనబరచడం లేదు. సమావేశం జరిగితే జెడియు నుంచి వేరొకరిని పంపే యోచన చేశారు.

కొత్తగా ఏర్పాటైన ఇండియా బ్లాక్‌కు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బిజీగా ఉందని నితీష్ ఇటీవల విమర్శించారు.

కుర్చీ కోసం కుమ్ములాట

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో సీఎంలను తేల్చని బీజేపీ



రగులుతున్న కుంపట్లు.. ఎగిసిపడుతున్న అసమ్మతి



న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినా.. ముఖ్యమంత్రి పదవిపై టగ్ ఆఫ్ వార్ నడుస్తూనే ఉంది. ఈ మూడు రాష్ట్రాల్లో బీజేపీ ముఖ్యమంత్రి ఎవరో చెప్పలేదు. ప్రధాని మోడీ ముఖ ప్రచారంతోనే గెలిచామన్న భావన హైకమాండ్‌లో వ్యక్తమవుతోంది. వాస్తవానికి అక్కడ పనిచేసిన సీఎంలు, మాజీలు ఈ సారి తమనే ముఖ్యమంత్రి చేస్తారనుకుని.. అంతా భుజాలమీదేసుకుని ప్రచారం చేశారు. ఫలితాలొచ్చి రెండ్రోజులు దాటినా.. ఇంతవరకూ సీఎంలను ప్రకటించలేదు.

ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కుర్చీ రేసులో నిమగ్నమైన నేతలు మూడు రాష్ట్రాల్లోనూ క్యాంపులు వేయడం మొదలుపెట్టారు. రాజస్థాన్‌లో మాజీ సీఎం వసుంధర రాజే కూడా ఎమ్మెల్యేలతో మాట్లాడటం మొదలుపెట్టారు. ఏకంగా 68 మంది ఎమ్మెల్యేలతో సంభాషించారు. అయితే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఇలాంటి సీన్లు ఏమీ కనిపించటం లేదు.

ఛత్తీస్‌గఢ్-మధ్యప్రదేశ్‌లో సైలెంట్..

ఛత్తీస్‌గఢ్‌లో మూడుసార్లు సీఎం రమణ్‌సింగ్ సీఎం



రేసులో ముందున్నారు. అలాగే ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్ సావో, సరోజ్ పాండే, రేణుకా సింగ్, ఓపీ చౌదరి కూడా సీఎం రేసులో ఉన్నారు. అయితే, ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటి వరకు ఏ నాయకుడి ఎమ్మెల్యేల సమీకరణలు కనిపించటంలేదు. అదే సమయంలో సీఎం ఎవరవుతారన్న ప్రశ్నకు.. శాసనసభా పక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంటామని రమణ్ సింగ్ చెప్పారు.

ఛత్తీస్‌గఢ్ -మధ్యప్రదేశ్‌లో సైలెంట్..
ఛత్తీస్‌గఢ్‌లో మూడుసార్లు సీఎం రమణ్‌సింగ్ సీఎం రేసులో ముందున్నారు. అలాగే ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్ సావో, సరోజ్ పాండే, రేణుకా సింగ్, ఓపీ చౌదరి కూడా సీఎం రేసులో ఉన్నారు. అయితే, ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటి వరకు ఏ నాయకుడి ఎమ్మెల్యేల సమీకరణలు కనిపించటం లేదు. అదే సమయంలో సీఎం ఎవరవుతారన్న ప్రశ్నకు.. శాసనసభా పక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంటామని రమణ్ సింగ్ చెప్పారు.

శివరాజ్ మొండి చెయ్యి..?

మధ్యప్రదేశ్‌లో బీజేపీకి భారీ మెజారిటీ వచ్చింది. అయితే ఇక్కడ కూడా సీఎం ఎవరన్న దానిపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ రేసులో శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రహ్లాద్ పటేల్, నరేంద్ర సింగ్ తోమర్, కైలాష్ విజయవర్గీయ, జ్యోతిరాదిత్య సింధియా సహా పలువురి పేర్లు ఉన్నాయి. అయితే ప్రస్తుత సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు రేసులో ముందంజలో ఉంది. బీజేపీ విజయం సాధించిన ఘనత కూడా ఆయనకే దక్కుతోంది. అయితే ఇప్పటి వరకు మధ్యప్రదేశ్‌లో ఏ నాయకుడు కూడా యాక్టివ్‌గా కనిపించలేదు. శివరాజ్‌సింగ్‌ను స్వయంగా సీఎం సీటు గురించి ప్రశ్నించగా, పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని చెప్పారు. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ తనకు ఎలాంటి పాత్ర ఇచ్చినా తాను పోషిస్తానన్నారు.

రాజస్థాన్‌లోనే అసలు వివాదం

రాజస్థాన్‌లో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు వసుంధర రాజే సీఎం రేసులో ముందున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆమె మరింత యాక్టివ్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె ఇప్పటి వరకు 68 మంది ఎమ్మెల్యేలతో మాట్లాడారు. దాదాపు 28 మంది ఎమ్మెల్యేలు కూడా ఆమెను కలిశారు. వీరిలో కొందరు స్వతంత్ర అభ్యర్థులూ ఉన్నారు.

రాజస్థాన్‌లోని 200 స్థానాలకు గాను 199 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇందులో బీజేపీ 115 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 69కి పడిపోయింది. రాజస్థాన్‌లో వసుంధరతో పాటు ఎంపీ దియా కుమారి, ఓం బిర్లా, భూపేంద్ర యాదవ్, గజేంద్ర సింగ్ షెకావత్, బాబా బాలక్‌నాథ్‌ల పేర్లు కూడా సీఎం రేసులో ఉన్నాయి. వసుంధర వద్ద బలప్రదర్శనకు దిగారు. వసుంధర రాజేను కలిసేందుకు బీజేపీ, పలువురు స్వతంత్ర అభ్యర్థులు వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు కూడా వసుంధర పేరును సీఎంగా సమర్థించారు.

మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎంపీలు రాజ్యవర్ధన్ రాథోడ్, గజేంద్ర సింగ్ షెకావత్, బాబా బాల్యనాథ్ ఢిల్లీలో ఉన్నారు. మరోవైపు మూడు రాష్ట్రాల్లోనూ సీఎంకు సంబంధించి హైకమాండ్ సమావేశాలు కొనసాగుతున్నాయి.

అయితే రాజస్థాన్‌లో ఎవరు సీఎం అవుతారో పార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుందని రాజస్థాన్ చేరుకున్న బీజేపీ ఇన్‌చార్జి అరుణ్ సింగ్ తెలిపారు. అయితే ముఖ్యమంత్రుల ఎంపిక జాప్యమవుతున్న తీరుతో ఎక్కడ కొంపముంచుతుందోనన్న భయం బీజేపీ వర్గాలను వెంటాడుతోంది.

రేవంత్ అనే నేను...

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటారని వివరించారు.

అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటా: ఉత్తమ్ కుమార్ రెడ్డి

కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని ఉత్తమ్ తెలిపారు. ముఖ్య నేతలతో భేటీ అనంతరం ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఫలితాలు వచ్చి 48 గంటలు కూడా కాలేదన్నారు. కానీ అంతలోనే సీఎం విషయంలో ఆలస్యమవుతుందని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సరికాదన్నారు. సరైన పద్ధతిలో సీఎం ఎన్నిక ఉంటుందని వివరించారు. తాను వరుసగా ఏడుసార్లు కాంగ్రెస్ టికెట్‌పై గెలిచానన్నారు. ఇన్ని సార్లు గెలిచిన ఎమ్మెల్యేగా తాను ఒక్కడిని మాత్రమే ప్రస్తుతం ఉన్నట్టు చెప్పారు.

తాను ఏ నాడు పార్టీ మారలేదన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని తన పేరును కూడా సీఎం రేసులో తీసుకుంటారని ఆశించానన్నారు. కాగా ఎంపీ పదవికి రాజీనామా చేసేందుకు ఢిల్లీ వచ్చానని ఆయన వివరించారు. ఆ ప్రక్రియ ఏంటనే అంశాన్ని లోక్‌సభ స్పీకర్ ఆఫీసు నుంచి అడిగి తెలుసుకున్నట్టు చెప్పారు.

పాలమూరు నుంచి సీఎంగా...రేవంత్ ప్రస్థానం

టీపీసీసీ అధ్యక్షులు,ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్తానం ఒడిదు దుకులతో ప్రారంభమైంది. నల్లమల నుంచి వచ్చిన ఆయన...ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం వెనుక అనేక మలుపులున్నాయి. సొంత పార్టీనే ధిక్కరించి జిల్లాపరిషత్ ఎన్నికల్లో గెలుపొందడం మొదలు.. ప్రత్యేక తెలంగాణలో తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం వరకు ఆయన తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. వివాదాలు, ఓటములు, అవినీతి ఆరోపణలు, స్వపక్షం నుంచే విమర్శలు ఎదురైనా..మాస్ ఫాలోయింగ్‌తో వాటన్నింటినీ ఎదుర్కొంటూనే తనదైన దూకుడుతో దూసుకెళ్లారు. జనాకర్షక నేతగా ఎదిగారు. ఎట్టకేలకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అందించారు.

ఒకే ఒక్కడుగా ఎన్నికల ప్రచారం

కాంగ్రెస్ అధిష్టానం 2021 జూన్‌లో రేవంత్‌ను పూర్తిస్థాయిలో టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించింది. ఇదే రేవంత్ రెడ్డి రాజకీయ జీవితాన్ని మరోమెట్టు పైకెక్కించింది. ఈ క్రమంలో ఆయనకు సొంత పార్టీలోనే విమర్శలు, ఎదురయ్యాయి. పలువురు కీలక నేతల నుంచి సహాయ నిరాకరణను ఎదుర్కొన్నారు.

ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీని తానే ముందుండి నడిపించారు. ప్రచారంలో తనదైన శైలితో అధికార పక్షంపై విరుచుకుపడుతూ ...యువతతోపాటు అన్నివర్గాల ఓటర్లను ఆకర్షించారు. అటు కొడంగల్‌తోపాటు కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీకి దిగారు. తన పాత స్థానం నుంచే మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ఇప్పుడు సీఎం అయ్యారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్



నుంచి ఓడిపోయినా.. మరుసటి ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు. ఓ పక్క ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే.. మరోవైపు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఆయన దృష్టిపెట్టారు.

ఇదీ రేవంత్ ప్రస్థానం

ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని కొండారెడ్డిపల్లిలో 1969 జనవరి 8న రేవంత్‌రెడ్డి జన్మించారు. తండ్రి అనుముల నర్సింహరెడ్డి, తల్లి రామచంద్రమ్మ. ఆయా భార్యగీత గృహిణి. రేవంత్‌కు ఒకేఒక్క కూతురు .ఆయన ఏవీ కళాశాల నుంచి బీఏ పూర్తి చేశారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుగ్గా వ్యవహరించారు.

- 2006లో మిడ్జిల్ మండలం జడ్పీటీసి సభ్యుడుగా విజయం
- 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా స్వతంత్ర్య ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీగా ఎన్నిక
- 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం నుండి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపు
- 2014లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్
- 2014-17 మధ్య కార్యనిర్వాహక అధ్యక్షులు
- 2017 అక్టోబరులో టీడీపీకి రాజీనామా
- 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- 2018లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు
- 2018 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి ఓటమి 2019 మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ, విజయం
- 2021 జూన్ 26న పీసీసీ అధ్యక్ష్యులుగా నియామకం
- 2021 జూలై 7న టీపీసీపీ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం
- 2023 డిసెంబర్ 5న సీఎంగా ఎన్నిక, డిసెంబర్ 7న ముఖ్యమంత్రిగా ప్రమాణం .

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం
భ్రమలను వీడి వాస్తవంలోకి వస్తున్న పశ్చిమ దేశాలు

నెల్లూరు నరసింహారావు



నవంబర్ 16వ తేదీనాడు వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన వ్యాసానికి పెట్టిన శీర్షిక పేరు: "రష్యా ఓటమి గురించి భ్రమలను వీడవలసిన సమయం ఆసన్నమైంది". ఈ వ్యాసకర్తలైన యుజెన్ రూమర్, ఆంద్రు వెయిస్ అమెరికా జాతీయ భద్రత, అంతర్జాతీయ రాజకీయాలపై నిష్ణాతులైన అమెరికన్లు. ఈ వ్యాసాన్ని ప్రచురించిన సమయం, సందర్భం, ఇందులో పేర్కొన్న విషయాలకు చాలా ప్రాధాన్యత ఉంది. "ఉక్రెయిన్ లో రష్యా సైనిక చర్యను నిలువరించటానికి పశ్చిమ దేశాలు చేసిన ఎనలేని ప్రయత్నాలను పుతిన్ తిప్పికొట్టగలిగాడు. రష్యా రాజకీయ వ్యవస్థ అన్ని రకాల ఒత్తిడులకు తట్టుకోవటమే కాకుండా అది మరింతగా బలోపేతం అయింది. అమెరికా, దాని మిత్ర దేశాలు రష్యా విస్తరణను ఆపటానికి వ్యూహాన్ని రూపొందించుకోవలసి ఉంటుంది" అని ఆ వ్యాస రచయితలు విశ్లేషించారు.

ఈ వ్యాసం ప్రచురింపబడిన సమయం సంక్లిష్టమైంది. వర్తమానంలో గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ఈ సంక్లిష్టతకు కారణమైన మూడు కారకాలలో ఒకటి. మిగిలిన రెండు: వచ్చే నవంబరులో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు, ఉక్రెయిన్ వేసవి ప్రతిదాడి ఘోర వైఫల్యం. ఇవే కాకుండా పశ్చిమ దేశాలకు ఆవలనున్న అశేష మానవాళిపైన అమెరికా పట్టు సడలుతూ ఉండటం, చైనా అమెరికా ఒత్తిడులను విజయవంతంగా ప్రతి ఘటించటం వంటి విషయాలు కూడా ఈ సంక్లిష్టత కు కారకాలుగా ఉన్నాయి. ఉక్రెయిన్‌కు అందించవలసిన సహాయం విషయంలో అమెరికాలో అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపక్ష రిపబ్లికన్ల నుంచి తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాడు.

అమెరికా రాజకీయాలపైన, ఆర్థిక వ్యవస్థపైన, పాలస్తీనాపైన ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననం వెనుక అమెరికా ఉండటంపైన అమెరికన్ల నిరసనలు రోజురోజుకు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన వ్యాసానికి ప్రాధాన్యత ఏర్పడింది. అత్యంత ప్రమాదకరమైన, గత రెండు సంవత్సరాలలో అత్యంతగా విఫలమైన అమెరికా విదేశాంగ విధానానికి ప్రతీకగావున్న, అమెరికా వెనుక నుంచి నడుపుతున్న ఉక్రెయిన్ యుద్ధం నుంచి తిరోగమించవలసిన సమయం ఆసన్నమైందని పశ్చిమ దేశాల మేధావులు, రాజకీయ నాయకులు గుర్తిస్తున్నారు. గాజా పైన ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధానికి ముందే ఉక్రెయిన్‌తో పశ్చిమ దేశాలు విసిగిపోయాయి. అంతర్జాతీయ సమాజం నుంచి రష్యాను వెలివేయాలనే పశ్చిమ దేశాల ప్రయత్నాలు విఫలమయ్యాయి. వర్ధమాన దేశాలు అమెరికాకు భయపడకుండా రష్యా నుంచి వేరుపడకపోవటం పశ్చిమ దేశాల కూటమిని ఆశ్చ ర్యంలో ముంచెత్తింది. అలాగే రష్యాను వదిలివేయా లని అమెరికా చేసిన సూచనను చైనా పట్టించుకోలేదు. ఈ వాస్తవాలం దరూ కాకపోయినా చాలా మంది విశ్లేషకుల గ్రహించారు. చరిత్రలో కనీవినీ ఎరుగని ఆంక్షలను విధించినా రష్యా ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంది. రష్యా ప్రభుత్వం ప్రజల మద్దతు కోల్పోలేదు. రాజకీయ అస్థిరతలోకి జారు కోలేదు. పశ్చిమ దేశాల పాక్షిక ధోరణివల్ల వాటికి ఈ వాస్తవాలు కనపడలేదు. ఉక్రెయిన్ యుద్ధం మొదలయిన 2022 ఫిబ్రవరికి ముందు కూడా రష్యా ఆర్థిక వ్యవస్థ గురించి, రాజకీయ సుస్థిరత గురించి పశ్చిమ దేశాల మేధావులకు అనేక సందేహాలు ఉండేవి. వ్యాగ్నర్ తిరుగుబాటు తరువాత రష్యాలో అరాచకం రాజ్యమేలుతుందని, అంతర్యుద్ధం ప్రబలుతుందని ఊహించిన వాళ్ళు పశ్చిమ దేశాలలో ఉన్నారు. అయినా ఇవేవీ నిజం కాలేదు. ఇలా రష్యాని తక్కువగా అంచనావేసి, తమను తాము ఎక్కువగా అంచనావేసుకుని

పశ్చిమ దేశాలు చాలా నష్టపోయాయి.

ఉక్రెయిన్‌లో అమెరికా వెనుక నుంచి నడుపుతున్న యుద్ధంలో ఆయుధాలు, నిధులు మాత్రమే కాకుండా దాని రాజకీయ పరపతి కూడా పోయింది. 2022 ఫిబ్రవరిలో యుద్ధం మొదలయినప్పటినుంచి ఇప్పటిదాకా అమెరికా 113బిలియన్ డాలర్లను ఉక్రెయిన్ కోసం వ్యయం చేసింది. ప్రస్తుతం మరిన్ని నిధుల కోసం బైడెన్ చేస్తున్న ప్రయత్నాలను అమెరికన్ కాంగ్రేస్ ముందుకు సాగనివ్వటం లేదు. అలాగే యూరోపియన్ యూనియన్ ఉక్రెయిన్ యుద్ధంపైన 85బిలియన్ల యూరోలను వ్యయం చేసింది. ఓడిపోయే యుద్ధంపైన ఇంతగా వ్యయం చేయవలసి రావటం ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలపైన తీవ్రమైన భారం పడుతోంది. అంతే కాదు యుద్ధానంతర ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి అయ్యే ఊహాతీత వ్యయాన్ని అమెరికా, దాని మిత్ర దేశాలు ఎలా భరిస్తాయో చూడాలి.

ఆర్థిక విషయాలే కాకుండా ప్రతిష్ఠకు సంబంధించిన విషయాలలో కూడా పశ్చిమ దేశాలు చాలా నష్టపోతున్నాయి. తమది కాని ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ప్రేరేపించి ఓటమి పాలవటం నాటో కూటమి బలహీనతను బహిరంగపరుస్తోంది. ఇరాక్, లిబియా, సిరియా, అఫ్ఘానిస్తాన్ లలో జరిగిన వాటికంటే చాలా ఎక్కువగా ఉక్రెయిన్ లో అమెరికా, దాని మిత్ర దేశాలకు అవమానాలు ఎదురౌతున్నాయి. ఎందుకంటే ఉక్రెయిన్‌లో ఈ దేశాలు తలపడింది అగ్రరాజ్యమైన రష్యాతో. ఒక విధంగా చెప్పాలంటే ఉక్రెయిన్ లో యుద్ధం అమెరికా, రష్యాల మధ్య జరుగుతున్నది. ఈ యుద్ధంలో ఓడిపోవటమంటే అమెరికా తన బలహీనతను మరింతగా బయటపెట్టుకోవటమే అవుతుంది. దీని నుంచి బయటపడటం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే సామర్థ్యంపైన ఆధారపడి ఉంటుంది. అటువంటి అవసరాన్ని వాల్ స్ట్రీట్ జర్నల్‌లో ప్రచురింపబడిన వ్యాసం ఎత్తి చూపింది.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- **డాక్టర్ తోట చంద్రశేఖర్**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మిగ్జామ్ తుఫాను ప్రభావంతో అతలాకుతలమై తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. కోస్తా జిల్లాలతో పాటు గోదావరి జిల్లాల్లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చేతికొచ్చిన ధాన్యం, అరటి, జొన్న పంటలు నీట మునిగి వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తోట ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు మిగిల్చిన నష్టంతో రైతులు కుదేలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు లేకుండా తడిసిన, నేలకొరిగిన ధాన్యాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంలో కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. కుండపోత వర్షం, ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయాయన్నారు. దీంతో గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి గ్రామీణ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. పూర్తిగా జలమయమైన లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పించి ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అవసరమైన సహాయక చర్యల్లో పాల్గొనాలని తోట పిలుపునిచ్చారు.

సెన్సెక్స్ @ 69వేలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు పరుగులు పెడుతు న్నాయి. వరుసగా ఆరు సెషన్లలో లాభాలతో నూతన రికార్డులను నమోదు చేశాయి. కొనుగోళ్ల మద్దతుతో మంగళ వారం బిఎస్ఇ సెన్సెక్స్ 69వేల మార్క్‌ను దాటి నూతన చరిత్రను సృష్టించింది. మరోవైపు నిఫ్టీ 21వేల చేరువలో నమోదయ్యింది. వరుసగా ఆరో సెషన్‌లోనూ లాభాలను నమోదు చేశాయి. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 431 పాయింట్లు పెరిగి 69,296కు చేరింది. ఇంట్రాడేలో 69,381 గరిష్ట స్థాయి వద్ద ట్రేడింగ్ అయ్యింది. మరోవైపు నిఫ్టీ 168.30 పాయింట్ల వృద్ధితో 20,855 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో 20 షేర్లు రాణించాయి. పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంక్, ఎంఅండ్‌ఎం, టైటన్, మారుతీ కంపెనీలకు చెందిన షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు హెచ్‌యుఎల్, హెచ్‌సిఎల్ టెక్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐటిసి స్టాక్స్ అధికంగా నష్టాలు చవి చూసిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. ఒక్క పూటలోనే బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.2.5 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.350 లక్షల కోట్ల మార్క్ దాటింది.

పిఎంఎస్‌బివై అమలులో 17% వృద్ధి

- **యూనివర్శల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ వెల్లడి**

హైదరాబాద్ : ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్‌బివై)ని తెలుగు రాష్ట్రాల్లో అమలు చేయడంలో మెరుగైన వృద్ధిని కనబర్చా యూనివర్సల్ మనిసోంపో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గతేడాదితో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో 17 శాతం వృద్ధితో 8 లక్షల మందికి బీమా చేసినట్లు పేర్కొంది. పథకం ప్రారంభించినప్పటి నుండి రెండు రాష్ట్రాల్లో రూ.4.5 కోట్లకు పైగా క్లెయిమ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపింది. ఏడాదికి కనీసం రూ.20 ప్రీమియంతో ప్రమాదవశాత్తు మరణించడం, వైకల్యం పొందితే బీమా కవరేజీని అందించే లక్ష్యంతో పిఎంఎస్‌బివైని కేంద్రం ఏర్పాటు చేసింది.



పాగాలకు కన్నీటి వీడ్కోలు

అశ్రునయనాలతో జెడ్పీ చైర్మెన్ సంపత్ రెడ్డి అంత్యక్రియలు

- పరామర్శించిన కేటీఆర్, పలువురి నివాళి
- అండగా ఉంటామని హామీ
- జనసంద్రంగా మారిన రాజవరం


నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డికి మంగళవారం అభిమానులు, పార్టీలకతీతంగా నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలి రావడంతో రాజవరం జనసంద్రమైంది. సంపత్ రెడ్డి సోమవారం గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఆస్పత్రి నుంచి తన భౌతికకాయాన్ని స్వగ్రామమైన చిల్పూరు మండలం రాజవరంకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. సంపత్ అంత్యక్రియలకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2001 నుంచి రెండు దశాబ్దాల పాటు మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా, జెడ్పీ చైర్మెన్‌గా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆత్మీయ సోదరుడు సంపత్ రెడ్డిని కోల్పోవడం బాధగా ఉందని, పార్టీకి తీరలోటని అన్నారు.

వారి కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, బండా ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సాంబారి సమ్మారావు, జెడ్పీ చైర్మెన్ సుధీర్ బాబు, టీపీసీసీ ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిర, అంగోతు బిందు, సతీష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎడవెళ్ళి కృష్ణా రెడ్డి, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ మారపాక రవి పాల్గొని పూల మాలలు వేసి నివాళ్లర్పించారు.

అహంకారం, అసంతృప్తే కారణమా?

- పనిచేయని సంక్షేమం, అభివృద్ధి మంత్రం
- భారీ ఓట్ల తేడాతో బీఆర్ఎస్ ఓటమి
- పరువు కాపాడిన మాజీ మంత్రి జగదీశ్
- సమస్యలపై పోరాటం చేసేనా..?



నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 'గులాబీ' పార్టీ చతికిల పడింది. 12 స్థానాల్లో 11 స్థానాలు కోల్పోయి ఉనికి లేకుండా చేసుకుంది. ఒకే ఒక్క స్థానం గెలుపొంది మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తన పట్టు నిలుపుకున్నారు. భారీ ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకతతోపాటు కిందిస్థాయి క్యాడర్లలో అసంతృప్తి ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోవడానికి ప్రధాన కారణమనేది విశ్లేషకుల అభిప్రాయం. ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఇంటికి లబ్ది చేకూర్చినా ఫలితం దక్కకపోవడానికి అభ్యర్థులతోపాటు పై నాయకత్వం కూడా ఒక కారణమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో భారీ నష్టం మూట కట్టుకోవాల్సి వచ్చింది.

అహంకారమే కారణం..?

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోవడం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎక్కువ మంది గెలవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కీలకంగా మారింది. నల్లగొండ, కోదాడ, హుజూర్‌నగర్‌లో 2018లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. నాగార్జునసాగర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య చనిపోవడంతో వచ్చిన ఉప ఎన్నికల్లో ఆయన కుమారుడు నోముల భగత్ గెలుపొందారు. మునుగోడులో సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో 2022లో ఉప ఎన్నిక వచ్చింది. నకిరేకల్‌లో కాంగ్రెస్ తరపున గెలుపొందిన చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మూడు నియోజకవర్గాలు పోను మిగిలిన ఐదు నియోజకవర్గాలైన భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల్లో ఆ పార్టీ వారే 10 సంవత్సరాలుగా కొనసాగారు. వారి అహంకారం, కార్యకర్తలు, ప్రజల్లో వారి పట్ల అసంతృప్తి పెరగడమే ప్రస్తుత ఎన్నికల్లో ఓటమికి ప్రధాన కారణం. ద్వితీయ శ్రేణి క్యాడర్‌కు తప్ప సామాన్య ప్రజలకు అందుబాటులో లేకపోవడం, దౌర్జన్యాలు, భూకబ్జాలు, అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నారు. సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం కూడా ప్రజల్లో వ్యతిరేకత పెరగడానికి కారణమని అంటున్నారు.

చక్రం తిప్పిన ఆ ముగ్గురే ..!

కాంగ్రెస్ సీనియర్లుగా పేరొందిన ఆ ముగ్గురు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వారు కావడంతో ఈ ఎన్నికల్లో చక్రం తిప్పి సఫలమయ్యారు. గతంలో పీసీసీగా పనిచేసిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో తన పట్టు పెంచుకుని విజయానికి నాంది పలికారు. తాను గెలవడంతోపాటు ఆయన సతీమణి పద్మావతిని కోదాడ నుంచి గెలిపించుకున్నారు. కోమటిరెడ్డి (బ్రదర్స్) నల్లగొండ, మునుగోడు నియోజకవర్గాల నుంచి గెలవడంతోపాటు నకిరేకల్, తుంగతుర్తి నుంచి వేముల వీరేశం, మందుల శామ్యూల్‌కు టికెట్లు ఇప్పించి వారి గెలుపుకు కృషి చేశారు.

సీనియర్ నాయకుడైన జానారెడ్డి తన కొడుకు జై వీర్ రెడ్డిని నాగార్జునసాగర్ నుంచి గెలిపించుకోవడంతోపాటు మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల అభ్యర్థులకు టికెట్ ఇచ్చి వారికి గెలుపు కోసం పనిచేశారు. సీపీఐ(ఎం)తో పొత్తుకు జాప్యం కారణంగా చివరి నిమిషంలో మిర్యాలగూడ టికెట్ సామాజిక వేత్త బీఎల్ఆర్ రావడంతో జానారెడ్డి సహకరించారు.

దేవరకొండలో తన అనుచరుడైన బాలునాయక్ గెలుపుకు చేయూతనిచ్చారు. ఈ ముగ్గురు సీనియర్ నాయకులు ఐక్యతతో ఉండి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో కీలక పాత్ర పోషించడంతో అత్యధిక స్థానాలు గెలిచేందుకు అవకాశం కలిగింది. అదే సమయంలో సిట్టింగ్ ఎమ్మెల్యేపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చింది.

కలిసిరాని అభివృద్ధి, సంక్షేమం

అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలేవీ ఈ ఎన్నికల్లో పనిచేయలేదు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, ఆసరా పెన్షన్లు, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు, దళిత బంధు, పోడు భూములకు పట్టాల పంపిణీ, ఆయా సామాజిక తరగతులకు రుణాలు వంటివి అందించినా జనం మమ్మల్ని ఆదరించకపోవడానికి మరేదైనా ఉండొచ్చని బీఆర్ఎస్‌లో చర్చ నడుస్తోంది. ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు ఓటుకు నోటు ఇచ్చినా జనం నమ్మలేదు. అత్యధికంగా కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్ ఇవ్వడం కూడా పరాజయానికి కారణంగా ఆ పార్టీ నేతల అభిప్రాయం.



ఉత్తమ్ గడ్డం ఎప్పుడు తీస్తారు? సత్యవతి రాథోడ్ చెప్పులు వేసుకోరా?

- కాంగ్రెస్ గెలుపు...బీఆర్ఎస్ ఓటమి
- ఒకరికి మోదం... మరొకరికి ఖేదం
- నెట్టింట శపథాల వైరల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించిన నేపథ్యంలో, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గడ్డం తీయనున్నారు. తమ పార్టీ విజయం సాధించకపోతే తాను గడ్డం తీయబోనని 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ప్రకటించారు. అప్పట్లో కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐ, తెలంగాణ జనసమితి పార్టీలు మహాకూటమిగా పోటీ చేశాయి. అయినా ఆ ఎన్నికలో కాంగ్రెస్ 21 స్థానాలకే పరిమితమైంది. దాంతో అప్పటి నుంచి ఐదేండ్లుగా ఆయన గడ్డం తీయలేదు. కాగా తాజా ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడంతో ఆయన గడ్డం తీయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. గత రెండు రోజులుగా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం పై నెలకొన్న సందిగ్ధానికి మంగళవారం పార్టీ అధిష్టాం తెరదించుతూ రేవంత్ రెడ్డిని సీఎంగా ప్రకటించింది. ఈ నెల 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనుండటంతో త్వరలో ఆయన గడ్డం తీయనున్నట్టు సమాచారం

కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా మూడోసారి పీఠాన్ని అధిష్టించే వరకూ చెప్పులు వేసుకోనని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ శపథం చేశారు.ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి ఆమె దీక్ష చేపట్టారు. అప్పటి నుంచి చెప్పులు వేసుకోకుండానే తిరుగుతున్నారు గిరిజనులకు 6 శాతం ఉన్న రిజర్వేషన్లను కేసీఆర్10 శాతానికి పెంచారన్నారు. ప్రజల కోసం పదేండ్లుగా ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారు... అందువల్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరో సారి కేసీఆర్ విజయం తథ్యమని ఆమె ప్రచారంలో చెప్పారు. అయితే కాలం కలిసి రాక బీఆర్ఎస్ పరాజయం పాలు కావడంతో సత్యవతి రాథోడ్ చెప్పుల కథ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి ఆమె చెప్పిన మాట ప్రకారం చెప్పులు వేసుకోకుండా ఉంటారా? లేదా? వేచి చూడాలి!



రాష్ట్రంలో విస్తారంగా వాన

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షం
- 517 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు
- నేడు నాలుగు జిల్లాలకు భారీ వర్షసూచన
- కలెక్టర్లతో సీఎస్, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా టెలీకాన్ఫరెన్స్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మిగ్జామ్ తుఫాన్ ఎఫెక్ట్ ఫలితంగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి 10 గంటల వరకు 517 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. బుధవారం నాడు రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలతో పాటు ఈదురుగాలు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేశారు.

అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

అశ్వరావుపేట (భద్రాద్రి కొత్తగూడెం)	18.23 సెంటీమీటర్లు
సదాశివునిపాలెం(ఖమ్మం)	12.90 సెంటీమీటర్లు
మధిర (ఖమ్మం)	11.83 సెంటీమీటర్లు
వేంసూరు(ఖమ్మం)	11.30 సెంటీమీటర్లు
నాగుపల్లి(భద్రాద్రి కొత్తగూడెం)	11.05 సెంటీమీటర్లు
రావినూతల(ఖమ్మం)	10.83 సెంటీమీటర్లు
అంకంపాలెం(భద్రాద్రి కొత్తగూడెం)	10.60 సెంటీమీటర్లు
నాగులవంచె(ఖమ్మం)	9.38 సెంటీమీటర్లు
మల్కారం(భద్రాద్రి కొత్తగూడెం)	8.88 సెంటీమీటర్లు

అప్రమత్తంగా ఉండండి :

కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి ఆదేశం

మిగ్జామ్ తుఫాన్ ఎఫెక్ట్‌తో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్లంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం ఈ మేరకు సచివాలయం నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతోపాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, సూర్యాపేట తదితర జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. వరదప్రభావిత ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించామన్నారు. ఇప్పటికే పూర్తిగా నిండిన చెరువులకు గండ్లు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని సూచించారు.

కడియం మాటలు అప్రజాస్వామికం.. ప్రజాస్వామిక పరిరక్షణ వేదిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజాస్వామ్య స్ఫూర్తికి భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలు ఉన్నాయని ప్రజాస్వామిక వేదిక నేతలు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్ లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అధ్యక్షతన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆరునెలల్లో తిరిగి కేసీఆర్ సీఎం అవుతారంటూ శ్రీహరి మాట్లాడటం చూస్తే..ప్రజాస్వామ్యం పట్ల వారికి ఏ మాత్రం గౌరవం లేదనే విషయం విదితమవుతున్నదని అన్నారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలకు పాల్పడితే పౌర సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో బీఎస్ రాములు, మామిడి సోమయ్య, రాఘవులు, కరుణాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.



వీఎన్ పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తి

రైతు సంఘ రాష్ట ప్రధాన కార్యదర్శి సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు వెంకట నర్సింహారెడ్డి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ అన్నారు. వీఎన్ 19వ వర్ధంతి కార్యక్రమం ముషీరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగింది. రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో సాగర్ మాట్లాడుతూ నిజాం నవాబు, జమీందార్లు, జాగిర్దార్లకు వ్యతిరేకంగా వీఎన్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వీఎన్ తదితర కమ్యునిస్టు నేతల పోరాటాల ఫలితంగా ఆరోజు రక్షిత కౌలు దారీ చట్టం సాధించుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమాల్లో ఆయన ప్రత్యక్షంగా పాలొన్నారని అన్నారు. రైతులను గుర్తించటానికి కూడా నేటి పాలకులు సిద్ధం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని మళ్ళీ రైతాంగ పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, నాయకులు రాగిరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఎన్ఆర్ ప్రజావైద్యశాల సేవలు ఆదర్శనీయం

కార్పొరేటీకరణతో విద్యా, వైద్యసేవలు ఖరీదు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

- ఘనంగా ఎంవీఎన్ఆర్ ప్రజావైద్యశాల 13వ వార్షికోత్సవం
- వైద్యశాలకు వీఎన్ కుటుంబ సభ్యుల విరాళం



మాట్లాడుతున్న ఎస్.వీరయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్పొరేటీకరణతో పేద ప్రజలకు వైద్యం ఖరీదైపోయిన ఈ కాలంలో నవతెలంగాణ ఆధ్వర్యంలో మల్లు వెంకటనర్సింహారెడ్డి (వీఎన్) ప్రజా వైద్యశాల అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య ప్రశంసించారు. మంగళవారం హైదరాబాద్‌లోని నవతెలంగాణ దినపత్రిక కార్యాలయంలో ఎంవీఎన్ఆర్ ప్రజా వైద్యశాల 13వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పత్రిక జీఎం భరత్ అధ్యక్షత వహించారు. ప్రజావైద్యశాలకు ఎంవీఎన్ఆర్ కూతురు పాదూరు కరుణ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపారు.

ఆ చెక్కును పత్రిక సీజీఎం పి.ప్రభాకర్‌కు మేనేజర్ వీరయ్య అందజేశారు. వీఎన్, ప్రజావైద్యశాలలో సుదీర్ఘకాలం సేవలందించి ఇటీవల మరణించిన డాక్టర్ అల్వాల్ స్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్.వీరయ్య మాట్లాడుతూ..వ్యాపారీకరణ పెరుగుతున్న కొద్దీ అత్యంత ప్రాధాన్యమైన విద్యావైద్య రంగాలు ఖరీదైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రులన్నీ అంతర్జాతీయ సంస్థల గుప్పిట్లోకి పోతున్నాయనీ, అక్కడ ఎవరు చెప్పినా పేదలకు వైద్యసేవలు అందని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇలాంటి తరుణంలో సమాజంలో ప్రజావైద్యశాలలు వేల సంఖ్యలో రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేరళ తర్వాత ఎంతో కొంత మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణనే అన్నారు. అయితే, ఆ సేవలు ప్రజల అవసరాలకు సరిపోయేరీతిలో లేవన్నారు. భవిష్యత్‌లో ఎంవీఎన్ఆర్ ప్రజావైద్యశాల ద్వారా మరిన్ని వైద్యసేవలను విస్తరించాలని ఆకాంక్షించారు. పి.ప్రభాకర్ మాట్లాడుతూ..మల్లు వెంకటనర్సింహారెడ్డి, ఆయన సతీమణి మల్లు స్వరాజ్యం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారనీ, వారు జీవితాంతం పేద ప్రజల కోసమే పనిచేశారని కొనియాడారు. నవతెలంగాణ బిల్డింగ్ నిర్మాణ సమయంలో పత్రిక కార్యాలయంలో ఒక ఆస్పత్రి ఉంటే బాగుంటుందని ఎంవీఎన్ఆర్ సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. తదనంతర కాలంలో ఆయన పేరుతోనే ప్రజావైద్యశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆస్పత్రి నిర్వహణకు ఎంవీఎన్ఆర్ కూతురు, మనువళ్లు, మనువరాళ్లు అందిస్తున్న ఆర్థిక సహకారం మరువలేనిదన్నారు. ఆస్పత్రి నిర్వహణలో నష్టాలొస్తున్నా ప్రజలకు వైద్యసేవలు అందించాలనే ఏకైక లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందవనే భావనను తమ మనస్సుల్లో నుంచి ప్రజలు తొలగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో టెస్‌టీవీ మాజీ ఎమ్‌డీ వేణుగోపాల్, చిన్నపిల్లల వైద్యులు, ప్రొఫెసర్ నర్సింగ్‌రావు, వీఎన్ మనువడు, ప్రజావైద్యశాలలో సేవలందిస్తున్న ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్, వంశీరెడ్డి, దంతవైద్యులు శ్రీనివాస్, ఫిజియోథెరఫిస్టు విష్ణుప్రియ, ఆస్పత్రి సిబ్బంది విజయ్‌కుమార్, నర్సు సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

మిగ్జామ్ తుఫాన్.. హైదరాబాద్‌లో వర్షం

అప్రమత్తమైన జీహెచ్ఎంసీ అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్జామ్ తుఫాన్ కారణంగా హైదరాబాద్‌తో పాటు నగర శివారు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం సికింద్రాబాద్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, కోఠీ, హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, మెహిదీపట్నం, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లితో పాటు తదితర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వర్షం కురిసింది. దాంతో ఉదయం ఆఫీసులకు వెళ్లేవారితోపాటు విద్యార్థులు ఇబ్బందిపడాల్సి వచ్చింది.

హైదరాబాద్ వాతావరణ కేంద్రం నగరంలో వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనల నేపథ్యంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, కూకట్‌పల్లి, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట్, కుత్బుల్లాపూర్, అల్వాల్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, గచ్చిబౌలి, నిజాంపేట్ తదితర ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. రోడ్లపైకి వరదనీరు చేరడంతో ట్రాఫిక్ జామైంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మూడుసార్లూ.. మూడు చోట్లా..!


- గెలిచిన చోట బీఆర్ఎస్ మళ్లీ గెలవలే..
- ఇదీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 'కారు' తీరు..
- ఈసారి చేరికల సీన్ రివర్సవుతుందేమో..!

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ఏర్పాటు నుంచి మూడుసార్లు 2014, 2018, 2023లో తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరగగా.. రాష్ట్ర ఆవిర్భావం నుంచి కీలకంగా మారిన బీఆర్ఎస్.. ఏ ఒక్కసారీ గెలిచిన చోట గెలవలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పది నియోజకవర్గాలు ఉండగా ఈ మూడు దఫాల్లో ఒక్కసారి కూడా ఒక్కస్థానానికి మించి బీఆర్ఎస్ సాధించలేకపోయింది. ఉమ్మడి జిల్లాలో ఒక్కస్థానం రావడం.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఆనవాయితీగా భావించారు. ఈసారి కూడా అదే జరుగుతుందేమోనని ఊహించారు. మొన్న వెలువడిన ఎన్నికల ఫలితాల సమయంలో భద్రాచలం మినహా మిగిలిన ఏ ఒక్కచోట ఆధిపత్యం కనబరచలేకపోయిన బీఆర్ఎస్ ఆనవాయితీ ప్రకారం అధికారంలోకి వస్తుందేమోనని అనుకున్నారు. కానీ అనూహ్యంగా కాంగ్రెస్ దాన్ని బ్రేక్ చేసింది.

ఆ రెండుసార్లూ ఫిరాయింపుల బలమే..

ఉమ్మడి ఖమ్మంలో 2014 ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ (బీఆర్ఎస్) అభ్యర్థిగా జలగం వెంకట్రావు ఒక్కరే గెలిచారు. కానీ ఆ తర్వాత కాంగ్రెస్, వైఎస్ఆర్‌సీపీ తదితర పార్టీల నుంచి నెగ్గిన అభ్యర్థులు పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం), కోరం కనకయ్య (ఇల్లెందు), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట), బాణోత్ మదన్‌లాల్ (వైరా)తో పాటు ఖమ్మం ఎంపీగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు)ని తమ వైపు తిప్పుకోవడంతో బీఆర్ఎస్ జిల్లాలో బలం పుంజుకుంది. ఈ క్రమంలోనే పాలేరు నుంచి నెగ్గిన రాంరెడ్డి వెంకటరెడ్డి మృతి చెందారు. అయితే టీడీపీ నుంచి ఖమ్మం అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన తుమ్మల నాగేశ్వరరావును టీఆర్ఎస్‌లో చేర్చుకుని ఎమ్మెల్సీ, మంత్రి పదవి ఇచ్చారు. రాంరెడ్డి మృతితో పాలేరు నియోజకవర్గానికి 2016లో జరిగిన ఉప ఎన్నికలో తుమ్మల నాగేశ్వరరావు నెగ్గారు. దాంతో ఉమ్మడి ఖమ్మంలో నేరుగా ఎన్నికల్లో నెగ్గి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య రెండుకు చేరింది. ఆ తర్వాత 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఉమ్మడి జిల్లా నుంచి టీఆర్ఎస్ తరఫున పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం) ఒక్కరే గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్, టీడీపీ, స్వతంత్ర అభ్యర్థులుగా నెగ్గిన కందాల ఉపేందర్‌రెడ్డి (పాలేరు), బాణోత్ హరిప్రియ (ఇల్లెందు), రేగా కాంతారావు (పినపాక), వనమా వెంకటేశ్వరరావు (కొత్తగూడెం), సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి), మెచ్చా నాగేశ్వరరావు (అశ్వారావుపేట), స్వతంత్ర అభ్యర్థి లావుడ్యా రాములునాయక్ (వైరా)ను టీఆర్ఎస్‌లో చేర్చుకుని.. ఫిరాయింపుదారులతో బీఆర్ఎస్ బలం పుంజుకుంది.



ఈసారి సీన్ రివర్సైంది..

గత రెండు పర్యాయాలూ ఒక్కస్థానంలో మాత్రమే నెగ్గి ఆతర్వాత ఫిరాయింపులతో బలోపేతమై స్థానిక సంస్థలు, ఇతర ఎన్నికల్లో సత్తా చాటుతున్న బీఆర్ఎస్‌కు ఈసారి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. కాకపోతే ఈసారి సీన్ రివర్సయ్యేలా తీర్పు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 8 స్థానాల్లో కాంగ్రెస్, ఆ పార్టీ మద్దతుతో సీపీఐ ఒక స్థానంలో నెగ్గింది. కాంగ్రెస్ అభ్యర్థులు 50వేలకు పైగా మెజార్టీలతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం కనకయ్య, తుమ్మల నాగేశ్వరరావు గెలుపొందారు. మిగిలిన జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, భట్టి విక్రమార్క, మాళోత్ రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, కూనంనేని సాంబశివరావు (సీపీఐ) సైతం భారీ ఆధిక్యతతో నెగ్గారు. ఎప్పటిలాగే బీఆర్ఎస్‌కు ఒకే స్థానం దక్కింది. భద్రాచలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నెగ్గిన తెల్లం వెంకట్రావు మాత్రం 5,719 ఓట్లతో మాత్రమే గెలిచారు. గత రెండు ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా నుంచి ఒక్కోస్థానాన్ని మాత్రమే గెలుచుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ సీన్ రివర్సైంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో ఉమ్మడి జిల్లా నుంచి ఆ పార్టీ నెగ్గిన (8+1) సీట్లు కీలకంగా మారాయి. పార్టీ ఫిరాయింపుల సీన్ కూడా ఈసారి రివర్సయ్యేలా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి నెగ్గిన తెల్లం వెంకట్రావు తాను పార్టీ మారనని, కేసీఆర్‌పై విశ్వాసం ప్రకటించినా.. ఆయన కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | డిసెంబర్ 06, 2023 | www.navatelangana.com

'భగీరథ' నీరు వృథా

- ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే తాగు నీరు లికేజీ

నవతెలంగాణ-దోమ

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తోంది. కానీ తాగు నీటివృథాను అరికట్టడంలో అధికారలు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగా మిషన్ భగీరథ నీరు వృథాగా పోతోంది.మండల పరిధిలోని దాదాపూర్‌లో మిషన్ భగీరథ పథకంలో భాగంగా వేసిన తాగు నీటి పైపు పగిలి 2నెలలుగా నీరు వృథాగా పోతు న్న సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధు లు పట్టించుకో వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పలుచోట్ల పైపులు లికేజీలు అవుతున్నా ప్రతి ఇంటికీ పూర్తి స్థాయిలో నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పట కైనా అధికారులు ఈ లీకేజీలను గుర్తించి, నీరు వృథాకాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

- ఇంట్లోని పత్తి దగ్ధం
- సుమారు రూ 2. లక్షల 50 వేలు ఆస్తి నష్టం

నవతెలంగాణ-తాండూరు రూరల్

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పత్తి అంటుకొని ఇల్లు దగ్ధమైన ఘటన తాండూరు మండలం పర్వతాపూర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. .గ్రామానికి చెందిన ధనసిరి వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డికి చెందిన 23 క్వింటాళ్ల పత్తి, వారు నివసించే ఇంటికి అనుకొని ఉన్న వారి ఇంట్లోనే ఒక స్టోర్ రూమ్‌లో పత్తిని ఉంచారు. సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రాత్రి 10 గంటల సమయంలో పత్తి అంటుకొని పొగలు రావడంతో దానిని పక్కింటి వారు గమనించి 11:30 నిమిషాల సమ యంలో నీళ్లు పోసి ఇంటి యజమానులకు నిద్ర లేపడంతో మంటలు ఆర్పేందుకు ఓ మోటారు సాయంతో పాటు అగ్నిమాపక సిబ్బందికి సమా చారం అందించారు.

'సీఎం పదవి మాదిగలకే కేటాయించాలి'



మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ జేఏసీ నేతల డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పదవి మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికే ఇవ్వాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ జేఏసీ నేతలు కొక్కెర భూమన్న మాదిగ, ఇటుక రాజు మాదిగ, జున్ను కనకరాజు మాదిగ లు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో మాట తప్పితే మాదిగలందరం తిరగబడతామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గకరణ కోసం పోరాడుతున్న తమ సామాజిక వర్గానికి కాంగ్రెస్ మొదటి అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. ఎస్సీ వర్గీకరణలో కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తే గతంలో ముగ్గురు అమరులైన సంగతి గుర్తు పెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసే దిశగా పని చేయాలని కోరారు. రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు పేరు మార్చి రూ.10 వేలను రూ.12 వేలకు పెంచిన పథకాన్ని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రేవంత్ రెడ్డి చేవెళ్ల సభలో ఇచ్చిన హామీలలో చేవెళ్ల డిక్లరేషన్ చేయాలని కోరారు.మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న దళిత కుటుంబానికి రూ.10 లక్షల దళిత బంధు తీసుకొచ్చిన పథకాన్ని నిరంతరంగా కొనసాగించాలని వారు కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నేతలు బాల మల్లేష్, అక్కనపల్లి శ్రీనివాస్, వేముల బలరాం, జెర్రి పోతుల శ్రీనివాస్ మాదిగ, గోపి తదితరులు పాల్గొన్నారు.

దళితులు కేవలం డిప్యూటీ సీఎం పదవికే అర్హులా..

సీఎం పదవికి అర్హులు కారా..?

- తెలంగాణకు దళితుడిని సీఎం చేయాలి
- తెలంగాణ బీసీ సీఎం సాధన సమితి చైర్మెన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దళితులు కేవలం డిప్యూటీ సీఎం పదవికే అర్హులా సీఎం పదవీకి అర్హులు కారా అని తెలంగాణ బీసీ సీఎం సాధన సమితి చైర్మెన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటాడుతూ కేసీఆర్ దళితుడిని సీఎంగా చేయలేదని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు నేడు అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో దళితుడిని సీఎంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం గురించి పదే పదే మాట్లాడే కాంగ్రెస్ నాయకులు దీనికి రెడ్లు ముఖ్యమంత్రి కావడమే ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వర్ధిల్లాలంటే మెజార్టీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను సీఎంగా చేయాలని కోరారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే దానికి కారణం దళిత బహుజనుల ఓట్లే కారణమన్నారు. దళితుడిని సీఎంగా చేసి కాంగ్రెస్ దేశంలో రోల్ మోడల్‌గా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో సాధన సమితి నాయకులు నాగుల శ్రీనివాస్ యాదవ్, వైఎస్. రామస్వామి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రజలు కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ గెలుపునకు రేవంత్ కృషి
- ఎంపీటీసీ జెడ్పీటీసీ కార్పొరేటర్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మంచాల వెంకటస్వామి



నవతెలంగాణ-ముషీరాబాద్

యావత్ తెలంగాణ ప్రజానీకం పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని ఎంపీటీసీ జడ్పీటీసీ కార్పొరేటర్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మంచాల వెంకటస్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంచాల వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 65 సీట్లు రావడానికి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఆయనను ముఖ్యమంత్రిగా చూడాలని మెజారిటీ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డిని ఏఐసీసీ మల్లికార్జున్ కార్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణలో ఉన్నప్పుడు నిరంకుశ కేసీఆర్ దొర అహంకారాన్ని గద్దెదించేందుకు నాలుగు కోట్ల ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడుటకు రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోరాష్ట్రంలో 65 సీట్లతో విజయకేతనం ఎగురవేసిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఉద్యోగులు నిరుద్యోగులు రైతులు కార్మికులు , కర్షకులు ఉద్యమకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు , కులమత వర్గాల సమస్త ప్రజానీకం ఏకమై రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో సలహాదారులు ప్రఫుల్ రామిరెడ్డి, చంద్రన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ఓడిపోవడానికి కేసీఆర్ అహంభావమే కారణం'

భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అహంభావం, మితిమిరిన పొగరుతో పార్టీ నాయకులు, కార్యకర్తలను విస్మరించడం వల్లనే 39 స్థానాలకే పరిమితమై ఓడి పోయారని భారత లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని, ప్రజలకు న్యాయం చేసి సుపరి పాలన అందించాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీ, హెూం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించినప్పటికి బీజేపీ2 8 స్థానాల్లో గెలిచి 68 స్థానాల్లో డిపాజిట్ కోల్పోవడం, జనసేన పార్టీతో పొత్తు నష్టదాయకమైందని ఆయన ఎద్దేవా చేశారు.

స్వచ్ఛంద సేవలో సంతృప్తి ఉంటుంది



రాచకొండ అడిషనల్ డీసీపీ వెంకటరమణ
పాల్గొన్న కాచిగూడ ఏసీపీ శ్రీనివాస్

నవ తెలంగాణ.అంబర్‌పేట:

స్వచ్ఛంద సేవలో చాలా సంతృప్తి ఉంటుందని రాచకొండ అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం గోల్నాకలో పారిశుధ్య కార్మికులు, జర్నలిస్టులకు సన్మానం జరిగింది. దీనికి కాచిగూడ ఏసీపీ శ్రీనివాస్‌తో కలిసి రాచకొండ అడిషనల్ డీసీపీ వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రతి ఏటా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతారని కితాబిచ్చారు. సేవ చేయడం అనేది ఒక గొప్ప వరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త చంద ర్పాల్ బాబా, అసోసియేషన్ ప్రతినిధులు కె.విజయ్కుమార్, ఎస్.పాండురంగం, ఎ.మధు, డి. భాగ్యలక్ష్మి, పెద్దబొమ్మ దామోదర్, గందమల్ల శ్రీనివాస్, వి.రాజేందర్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

భూమి సారం తగ్గిపోవడం ప్రపంచంలోనే అతి పెద్ద సమస్య

అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ - ముషీరాబాద్

భూమిలోని సారం తగ్గిపోవడం మన దేశానికే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద సమస్యని అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. భూ సంరక్షణ దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడలోని ఇంగ్లీషు యూనియన్ హై స్కూల్ విద్యార్థులు ఈశా ఫౌండేషన్ సంయుక్తంగా ట్యాంక్ బండ్ పై సేవ్ సాయిల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులి గారి గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. ఇప్పుడు మన ముందున్న అతిపెద్ద సమస్య భూమిలోని సారం తగ్గిపోవడం. ఇది మన దేశానికే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద సమస్య. అదేంటి అంటే మన భూమిలో ఉన్న సారమంతా 70% వరకు తగ్గిపోయింది. దీనికి కారణాలు చాలా ఉన్నాయి అని తెలిపారు. కార్బన్ డై ఆక్సైడ్ ఎక్కువ అవడం అధిక దిగుబడిని ఆశించి రసాయన ఎరువులు వాడడం వలన సూక్ష్మ జీవులు నశించి పోయి మొక్కలకు సరైన పోషకాలు అందడం లేదు అని తెలిపారు. పండిన వాటిలో ఇనుము, జింక్ ప్రోటీన్ పోషక విలువలు తక్కువ శాతంతో ఉంటున్నాయి. అటువంటి ఆహారం తీసుకోవడం వలన ప్రజలు రకరకాల వ్యాధులకు గురి కావలసి వస్తుంది. కనుక ప్రభుత్వం ప్రతి ఒక్క మానవుడు మేల్కొని ఈ భూమిని కాపాడు కోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నరు. ఇప్పుడు కనుక భూమిని కాపాడు కోకపోతే 2040 నాటికల్లా 70% మందికి ఆహారం కొరత ఏర్పడుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, ఇషా ఫౌండేషన్ ప్రియదర్శిని, అభిరాం, రేఖ, అఖిల్, చక్రవర్తి స్కూల్ స్టాఫ్ కృష్ణవేణి, వందన, ప్రతిభ, అనురాధ, భాస్కర్, విజయకుమార్, సత్య నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

' రేవంత్ రెడ్డిని సీఎం చేయడం హర్షణీయం'

- కేసీఆర్ అహంకారానికి, నిరంకుశ పాలనకు పరాకాష్ట
- రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలి
- జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షులు గోరకపూడి చిన్నయ్య దొర



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేసిన, సమర్థుడైన రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం సమంజసమని, హర్షించ దగ్గ విషయమని జై భారత్ నేషనల్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఛాంబర్స్ మాజీ చైర్మన్ గోరకపూడి చిన్నయ్య దొర చెప్పారు.ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిన్నయ్య దొర మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అహంకారానికి, నిరంకుశ పాలనకు పరాకాష్టగా తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి తగిన బుద్ధి చెప్పారని ఆరోపిం చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో కేసీఆర్ ఒక నియంతలాగా వ్యవహరించారని, చంద్రబాబు అభిమాను లు, ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో నిరసన ప్రదర్శనలు చేస్తున్న నేపథ్యంలో మంత్రులు కేటీఆర్, టి.హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించడం బీఆర్ఎస్ ఓటమికి కారణమన్నారు. రేవంత్‌రెడ్డి నాడు టీడీపీని, చంద్రబాబు ను వీడి వెళుతున్న సమయంలో ఎంతో హుందాగా వ్యవహరించారో అంతే హుందాగా రేవంత్ రెడ్డి సీఎం పదవి చేపట్టబోతు న్నారని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, ఇందుకు అవసరమైతే ఏపీలో ఉన్న రేవంత్ రెడ్డి అభిమానులు అండగా ఉంటారని చిన్నయ్య దొర చెప్పారు.రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఏపీ నుంచి తెలంగాణకు వచ్చిన సెటిలర్లను కన్నబిడ్డల్లాగా చూసుకోవాలని ఆయన రేవంత్ రెడ్డిని కోరారు.

రంగస్థల తపస్వి చాట్ల శ్రీరాములు



తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగేడు కిషన్ రావు

నవతెలంగాణ-కల్చరల్

నాటక రంగమే ఊపిరిగా నిత్య కృషీ వలుడు రంగస్థల తపస్వి చాట్ల శ్రీరాములు అని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగేడు కిషన్ రావు కొనియాడారు. తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్.టీ.ఆర్.కళా మందిరంలో ప్రముఖ నాటక సంస్థ రసరంజని చా ట్ల శ్రీరాములు థియేటర్ ట్రస్ట్ నిర్వహణలో ఆయన 92 వ జయంతి సందర్భంగా ప్రముఖ నాటక రచయిత నటుడు డాక్టర్ కందిమల్ల సాంబశివ రావు కు శ్రీరాములు ప్రతిభ నగదుపురస్కారం ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య కిషన్ రావు పాల్గొని పురస్కారం బహూకరించి మాట్లాడారు. ఆధునిక నాటకానికి ప్రయోగాత్మక రంగు లాద్దిన నాటక శిల్పి శ్రీరాములు అన్నారు. పురస్కార గ్రహీత సాంబశివ రావు నాటక రంగం విశేష పరిశోధన చేశారని ఆయన నేటి యువతకు మార్గదర్శనం చేయలనీ కోరారు. నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ శ్రీరాములు ఎందరో తెలుగు సినీ నటులకు భాష వుచ్చరణ లో శిక్షణ ఇచ్చారనీ గుర్తు చేశారు. ఆంధ్ర నాటక కళా పరిషత్ అధ్యక్షుడు బొల్లినేని కష్ణయ్య అధ్యక్షత వహించిన సభలో రంగస్థల ప్రయోక్త డాక్టర్ మూర్తి నటరాజ్ మోహన్ సేనాపతి తదితరులు పాల్గొనగా కార్యదర్శి ముట్నూరి కామేశ్వర రావు నివేదిక సమర్పించారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గం నుండి మూడోసారి ఎన్నికైన రాజా సింగ్‌ను అంజీర్ మాలతో సత్కరిస్తున్న రమేష్ సాంక్లా, పుఖ్రాజ్ భాటి, ఘన శ్యామ్ కచవ్వా తదితరులు



కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మంగళవారం గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత ముదిరాజ్, రోహిన్ రెడ్డి, శాంమ్ సంగ్ , నరేందర్ ,నిర్మల్ యాదవ్ తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్


ప్రేమ తత్వం మూర్తీ భవించిన వ్యక్తి సంజీవ రెడ్డి



ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్

నవతెలంగాణ-కల్చరల్

సాహిత్యంపై మక్కువ, పాలనాదక్షుడు పీ.ఎల్. సంజీవ రెడ్డి ప్రేమతత్వం మూర్తీ భవించిన వ్యక్తి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి నిర్వహణ సీవిల్ సర్వీస్ విశ్రాంత వున్నతాధికారి డాక్టర్ పీ.ఎల్.సంజీవ రెడ్డి 83వ జయంతి జరిగింది. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి పేరిట ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ప్రత్యేక కార్యదర్శి డీ.శ్రీనివాసులు కు పురస్కారం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య ఇనాక్ బహూకరించి మాట్లాడారు. సంజీవరెడ్డి తండ్రీ పైడి లక్ష్మయ్య వల్లనే ఆధ్యాత్మికత సేవా గుణం కల వారని గుర్తు చేసుకున్నారు. పురస్కార గ్రహీత శ్రీనివాసులు ఆదివాసీ సంక్షేమానికి విశేష కృషి చేశారని ప్రశంసించారు. అధ్యక్షత వహించిన ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ నరసింహాప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రూప కల్పనలో పాలన రంగంలో సమర్థుడు సంజీవ రెడ్డి అన్నారు. స్వాగతం పలికిన డాక్టర్ ఏం.కే.రాము సంజీవ రెడ్డి తో తనకున్న అనుబంధం గుర్తు చేసుకుంటూ శ్రీశైలం దేవాలయం కు పీ. సుశీల చే సుప్రభాతం పాడించి క్యాసెట్‌ను అంద జేసారని చెప్పారు. ఆయన గొప్ప మానవతా వాది ఆయన పేరిట పురస్కారం అందుకున్న శ్రీనివాసులు ఉన్నత విద్యావంతుడు అభ్యుదయ వాది అని వివరించారు. ఆశాలత వ్యాఖ్యానం చేశారు కార్యక్రమంకు తొలుత శ్రీనివాస్ యాదవ్ బందం అన్నమయ్య కీర్తనలు మధురంగా గానం చేశారు.



ఉప్పల్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డి మంగళవారం మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవెల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ-కాప్రా

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

బుధవారం | డిసెంబర్ 06, 2023 | www.navatelangana.com



అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డి మంగళవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. కేటీఆర్ ఎమ్మెల్యేగా గెలిచిన బండారికి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-కాప్రా

9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అందరికీ అన్యాయం

- సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురైయ్యారని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి. దామోదర్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..ప్రజల మన్ననలు పొంది, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న కాంగ్రెస్ పార్టీకి సీపీఐ తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. 9ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. లోపభూయిష్టమైన విధానాలతో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ప్రజా ఆకాంక్షలను పక్కనపెట్టి, స్వార్థ, నియంత పోకడలను అనుసరించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేయాలని కోరారు. నిర్ణయాల అమలులో ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలని సూచించారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారిగా ఉండాలన్నారు.

బండారికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డికి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, గ్రేటర్‌లోని బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, నాచారం డివిజన్ మహిళా నాయకులు ప్రీతిరెడ్డి, ఆదిలక్ష్మీ, సుఖపాల పద్మావతి, సుజాత, నిర్మలారెడ్డి, అజ్మీరా బేగం, జ్యోతి, సమీన్, జయమ్మ, సరస్వతీరెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ గెలుపుతో ఆర్టీసీ కార్మికుల సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించటంతో కుషాయిగూడ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు మంగళవారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు అందరూ కాంగ్రెస్ గెలుపునకు కృషి చేశారన్నారు. మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు ప్రస్తావించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్‌కు ఆర్టీసీ కార్మికుల ఉసురు తగిలి ఓడిపోయారని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు నరసింహారావు, కే.ఆర్.చారి, సునీత, సుధ, యాకూబ్ రాజ్, భూమయ్య, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రక్షణా పరికరాల కిట్ పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిచిన బండారి లక్ష్మారెడ్డి మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా చేయడానికి కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఈ కిట్స్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కరోనా కష్ట కాలంలో పారిశుధ్య కార్మికుల పని తీరు అభినందనీయం అని కొనియాడారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, ఎస్ఎఫ్ఏలు, జవాన్లతో పాటు స్థానిక నాయకులు బోదాసు రవి, శశి రాజు, నవీన్ గౌడ్, శంకర్, కన్నయ్య, నరేష్, శేఖర్ గౌడ్, నిస్సార్ అహ్మద్ ఘోరీ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజల్లో ఉండే నాకు గన్‌మెన్లు అవసరం లేదు

ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

నిత్యం ప్రజల్లో ఉండే తనకు గన్‌మెన్లు అవసరం లేదని ఇటీవల ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గన్‌మెన్లను కేటాయించించడంతో తనకు అవ సరం లేదని చెప్పి వెనక్కి పంపిచారు. గన్‌మెన్లను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేదని తెలిపారు.

కట్ట మైసమ్మను దర్శించుకున్న బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఇందిరానగర్‌లోని కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారిని ఉప్పల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

పారిశుధ్య కార్మికులకు పీపీ కిట్స్ అందజేత



నవతెలంగాణ-కాప్రా

నాచారం పరిధిలోని జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు నాచారం కార్పొరే టర్ స్టాడింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజేన్ శేఖర్ మంగళవారం పీపీ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిజన్ శేఖర్, విఠల్‌యాదవ్, బుచ్చిగౌడ్, జవాన్‌కృష్ణ, ఎస్ఎఫ్ఏలు యాకస్వామి, శ్యామల, రాజేష్, నరేష్, కార్మికులు ఉన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వాసవి
- 'భేటీ బచావో-భేటీ పడావో'పై విద్యార్థులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో

బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వాసవి అన్నారు. మచ్చ బొల్లారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం 'భేటీ బచావో-భేటీ పడావో' కార్యక్రమంపై బాలలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాట్లాడుతూ బాలలు వారి హక్కులను వారు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాల న్నా రు. బాలికలను చదివిస్తే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల గురించి విద్యార్థినులకు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలికలకు బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, చైల్డ్ లైన్, సఖి సెంటర్, హెల్ప్‌లైన్ నెంబర్ 100, 181, 1098, 14567 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణరాజు, ఉపాధ్యాయ బృందం, మహిళా సాధికారత బృందం పాల్గొన్నారు.

శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గౌడ సంఘం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం గౌడ సంఘం ప్రతినిధులు అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ అన్నదానంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు, రోడ్డుపై వెళ్లేవారు ప్రసాదం స్వీకరించారు.

బండారిని సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ శాసన సభ్యుడిగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని డాక్టర్ తుమ్మల దుర్గాప్రసాద్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నల్లూరి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు. కొండబాల పద్మారావులు మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న లక్ష్మారెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు చేపడతారని పేర్కొన్నారు. కుల మతాలు, ప్రాంతాలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్‌లో అధికారంలోకి రావడంతో దళిత విభాగం అధ్యక్షులు నగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీభవన్‌లో స్వీట్లు పంపిణీ చేస్తూ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తికుమార్, హైదరాబాద్ చైర్మెన్ అచ్యుత్ రమేష్ బాబు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం చైర్మెన్ బర్రెరాజ్, రాజేశ్వర్, పృథ్వీరాజ్, జిల్లా సలహాదారులు పీజీ సుదర్శన్, శ్యామ్‌సుందర్, మేడ్చల్ జిల్లా వైస్ చైర్మెన్ మధు మోహన్, కన్వీనర్ ముఖేందర్, మధు, సాయి, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రీతం, పత్తికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పేదలకు న్యాయం చేస్తుందన్నారు.

బీర్ల ఐలయ్య కురుమకు మంత్రి పదవి ఇవ్వాలి



కురుమ సంఘం నాయకులు డిమాండ్

నవతెలంగాణ-ఉప్పల్

ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలని కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గోరిగే మల్లేష్ కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరిగే రమేష్ కురుమ, ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు రేవు కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటిసారి బీర్ల ఐలయ్య కురుమ ఆలేరు నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు. రాష్ట్రంలో 50 లక్షల మంది జనాభా కురుమలకు అన్ని రంగాల్లో అవకాశం ఇవ్వాలన్నారు. గొర్రెల పెంపకందారుల కులం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్యకు క్యాబినెట్ మినిస్టర్‌గా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, బెల్లం గట్టయ్య కురుమ, ఉపాధ్యక్షులు చౌదర్‌పల్లి పర్వతాలు కురుమ, ప్రధాన కార్యదర్శి చిందం వెంకటేష్ కురుమ, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు గొరిగే ఐలయ్య కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు జన్నే రగు కురుమ, మాజీ అధ్యక్షుడు భూమష్ల శ్రీశైలం కురుమ, జోన్ యువత అధ్యక్షుడు బండారి మంజుల కురుమ, జోన్ మహిళా అధ్యక్షురాలు సోము బాలమణి కురుమ, ఉప్పల్ మహిళ అధ్యక్షురాలు మాటే నర్సింహ కురుమ, తదితరులు ఉన్నారు.

బండారి గెలుపు ఉప్పల్ ప్రగతికి మలుపు : బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఉప్పల్ ప్రగతికి మలుపు అని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. మంగళవారం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో బండారిని డివిజన్ నాయకులు, కార్యకర్తలు సైనిక్‌పురిలోని ఆయన ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ..బండారి లక్ష్మారెడ్డి గెలవడంతో తన దీక్ష ఫలించిందన్నారు. బండారి గెలుపు కోసం 50 రోజులుగా చెప్పులు వేసుకోనని దీక్ష చేపట్టింది. బండారి మెజార్టీతో గెలవడంతో ఆయన నిమ్మకాయ రసం తాగించి బన్నాల దీక్ష విరమింపజేశారు.

మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన చామకూర మల్లారెడ్డిని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం బోయిన్‌పల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు మల్లారెడ్డి అని కొనియాడారు. సేవ చేసే నాయకుడిని ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తారని తెలిపారు. కలిసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డిలకు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-శామీర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన చామకూర మల్లారెడ్డికి, మల్కాజిగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన మర్రి రాజశేఖర్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మూడు చింతలపల్లి మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్ పాషా, ఇతర బీఆర్ఎస్ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన

బీజేపీ మేడ్చల్ నాయకులు



నవతెలంగాణ-మేడ్చల్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డిని ఓడించి విజయ బావుట ఎగరవేసిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాట్టిపల్లి వెంకటరమణరెడ్డిని మేడ్చల్ బీజేపీ నాయకులు మంగళవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్, మెదక్ పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి, నాయకులు సాయిబాబా గౌడ్, మేడ్చల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవ రెడ్డి, మండలకార్యదర్శి మహేష్ ఉన్నారు.

కాబోయే సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

కట్ట శశిధర్‌రెడ్డి, గూడూరు నర్సారెడ్డి





నవతెలంగాణ-శామీర్‌పేట

రాష్ట్రంలో కాబోయే సీఎం టీ పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి అని దేవరయాంజాల్ రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట శశిధర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గూడూరు నర్సారెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ అధిష్టానం రేవంత్‌రెడ్డిని సీఎల్పీ నేతగా, సీఎంగా ప్రకటిచడంతో రేవంత్ రెడ్డికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ఎన్నికల్లో అన్నీ తానై రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల తరపున వారిని గెలిపించడానికి ప్రచారం చేసి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆయన వాక్చాతుర్యం, దూకుడు తనంతో తెలంగాణ ప్రజల మన్ననలు పొంది 64 మంది కాంగ్రెస్ నేతలను మిత్రపక్షమైన సీపీఐ అభ్యర్థిని గెలిపించించారని చెప్పారు. రేవంత్‌రెడ్డి శ్రమను గుర్తించిన అధిష్టానం సీఎల్పీనేతగా ప్రకటించడం శుభపరిణామం అన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వ్యక్తి అదశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ క్రాంతి కుమార్ తెలిపిన ప్రకారం జగద్గిరిగుట్ట సమీపంలోని లేనిన్ నగర్ ప్రాంతంలో నివసించే 50 ఏండ్ల యాదాతి రాము ప్రయివేటు ప్రింటింగ్ ప్రెస్ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇదిలా ఉండగా ఈనెల 2న సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో బయటికి వెళ్ళొస్తానని ఇంట్లో వారికి చెప్పి రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. బంధువులు,చుట్టుపక్కల తెలిసిన వారిని వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో ఆయన కుమారుడు యాదాతి మోహన్ బాబు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదశ్యమైన వ్యక్తి వద్ద ఫోన్ కూడా లేదని, అప్పుడప్పుడు ఫిట్స్ కూడా అతనికి వస్తుంటుందని, తెలుగు,హిందీ భాషలు మాట్లాడుతారని తెలిపారు. ఇంట్లో నుంచి వెళ్లినప్పుడు పసుపు కలర్ చొక్కా, బ్లాక్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-కూకట్ పల్లి

మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించి , 70 వేల పైచిలుకు భారీ మెజారిటీతో గెలిచిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావును ఆయన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ,అభిమానులు వేలాదిగా తరలి వచ్చి కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కష్ణారావు తన మీద నమ్మకం ఉంచి మూడో సారి భారీ మెజార్టీ అందించి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ,అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

వివేకానంద్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే వివేకానంద్‌ను మంగళవారం జగద్గిరిగుట్ట సగర సంఘం నాయకులు ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. సగర సంఘం అధ్యక్షులు రంగాపురం దయాసాగర్ ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా సమస్యల పరిష్కారంలో వెన్నంటే ఉంటున్న ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ హ్యాట్రిక్ విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ చైర్మెన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, నాయకులు ఏ.కొండయ్య సాగర్, ఏం రామకృష్ణ సాగర్, జి. సత్తెన్నసాగర్, డి. శ్రీరాములు సాగర్, వెంకటరమణ సాగర్, ఆంజనేయులు సాగర్, కృష్ణసాగర్, వెంకటేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల అభినందనలు

ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ వరసగా హ్యాట్రిక్ విజయం సాధించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు .ఎమ్మెల్యే వివేకానంద్‌ను మంగళవారం



ఆయన నివాసం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలుకుల జైహింద్ తోపాటు జగద్గిరిగుట్ట డివిజన్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ రషీద్, వేణు యాదవ్, పేర్తి విఠల్ జి.గణేష్, బండ మహేందర్, మహిళ నాయకురాళ్ళు బింగి ఇందిరా గౌడ్, ఎంద్రి సువర్ణ, లత, కుసుమమ్మ, రేణుక, బాలలక్ష్మి భాగ్య, జ్యోతి , సునీత, అనిత, మహిళా మండలి నాయకురాళ్లు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

కుత్బుల్లాపూర్ : ఎమ్మెల్యే కేపీ వివేకానందను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా కేపీ వివేకానంద భారీ మెజారిటీతో గెలిచారని.. వారి పనితనానికి ప్రజల బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఎమ్మెల్యే ఉదయం



7గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలే తన బలం... తన బలగంగా భావిస్తారన్నారు. ప్రజా సేవకుడిగా పనిచేస్తారు కాబట్టే ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించారన్నారు. ఇప్పటికి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల సాధకాలు, బాధకాలు, కష్టాలు, నష్టాలు, బాధల్లో ఎమ్మెల్యే వివేకానంద తోడు ఉన్నారని అన్నారు. ఆ సేవలు గుర్తు ఉంచుకున్న కుత్బుల్లాపూర్ ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర టాపర్‌గా 85,576 ఓట్లు మెజారిటీతో గెలుపు తిలకం దిద్దరిని, ఎమ్మెల్యే సారథ్యంలో ప్రజలే ఎమ్మెల్యేకు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేకు గెలుపు కోసం అర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు,నాయకుడికి, ప్రజా బంధువులకు, ప్రజా ప్రతినిధులకు సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఏ.రేనయ్య నాయీ, ప్రధాన కార్యదర్శి కే.పరమేష్ నాయీ , ఎస్.రవిబాబు నాయీ ,గడీల. వెంకటేశ్వర్లు నాయీ, మైలారం యాదగిరి నాయీ , బండారి సురేష్ నాయీ, రాష్ట్ర ప్రజా యువజన, జీడిమెట్ల 132 డివిజన్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వి. ఎస్.ఆర్. వెంకట్ నాయీ, నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సోదరులు పాల్గొన్నారు.

తాజా పండ్లు కూరగాయలతో

ఆరోగ్యాన్ని అందిస్తున్న ప్యూర్ ఓ నాచురల్

- ఎక్జోటిక్ ఫ్రూట్స్,వెజిటబుల్స్, డ్రై ఫ్రూట్స్ లభించే ఏకైక స్టోర్
- నాణ్యమైన తాజా కూరగాయలు, పండ్లకు నిలయం
- పలు మార్లు టైమ్స్ బిజినెస్ వారిచే మోస్ట్ పాపులర్ స్టోర్ అవార్డు
- రైతు నుంచి కొనుగోలు చేసి నేరుగా వినియోగదారుడికి అందించే ఫార్మ్ ఫ్రెష్ స్టోర్ ప్యూర్ ఓ నాచురల్ 20వ వార్షికోత్సవం





నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలం అనే విషయం అందరికి తెలిసిందే. అయితే ఆ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోగ నిరోధక శక్తి పెంచుకోవడానికి, ఆహారపు అలవాట్లను మార్చుకోవడానికి, కొవిడ్ - 19 పూర్తిగా దోహదపడిందనే చెప్పాలి. మన ఆరోగ్య రక్షణలో ,కూరగాయలు, పండ్ల వల్ల వచ్చే పోషకవిలువల లాభాలు అందరికీ అర్థమయ్యేలా చేసింది కొవిడ్ -19

నగరంలో రెండు దశాబ్దాల క్రితం అంటే 2003లో మల్లికార్జున ప్రసాద్, శివరావుల ఆధ్వర్యంలో ఒక్క స్టోర్ తో ప్రారంభమై నేడు 45 స్టోర్‌లతో వినియోగదారులకు తాజా పండ్లు, కూరగాయలు అందిస్తూ ప్రజల ఆరోగ్యరక్షణలో ఎంతగానో దోహదపడుతున్నది ప్యూర్ ఓ నాచురల్ స్టోర్స్. బంజారా హిల్స్ లో ఒక్క స్టోర్‌తో మొదలై నేడు నగరంలో 40 స్టోర్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో 5 స్టోర్‌లతో,రెండు తెలుగు రాష్ట్రాల, వినియోగదారుల ఆదరాభిమానాలతో విజయవంతంగా ముందుకు సాగుతూ వినియోగదారుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుని విజయవంతంగా దూసుకుపోతోంది ప్యూర్ ఓ నాచురల్ స్టోర్స్ ,

20 వసంతాలు పూర్తి

వివిధ దేశాల సంప్రదాయ వంటల రుచులు ఇప్పుడు నగర ప్రజల ఇండ్లలోని వంటశాలలో సైతం స్వయంగా వండుకునేందుకు, ప్యూర్ ఓ నాచురల్ స్టోర్లలో ఎక్సోటిక్ ఫార్మ్ ఫ్రెష్ వెజిటబుల్స్, ఫ్రూట్స్ వివిధ రకాలు అందుబాటులో ఉంటున్నాయి. వాటిలో సలాడ్ కొరకు లెట్యూస్ ,జూసీ చెర్రీ,టమాటోస్ , ఫ్రై ఐటమ్స్ కు బక్చయ్, జస్మైని, గ్రిల్స్ బ్రసెల్ స్ప్రౌట్స్,లోటస్ స్టెమ్, ఆస్పరాగస్, రాకెట్ లీవ్స్, కాఫిర్ లైమ్ లీవ్స్ వంటి అనేక రకాల ఆకు కూరలు,కాయగూరలు, పండ్లు వంటి ప్రతీ వంటింట్లో ఉంచాల్సినవి లభించే ఏకైక స్టోర్. అంతే కాకుండా నట్స్ అండ్ డ్రై ఫ్రూట్,ప్రపంచ నలుమూలలో లభించే బెర్రీస్,మంచి క్వాలిటీ ఉండే డ్రై ఫ్రూట్ సైతం ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ప్యూర్ ఓ నాచురల్ స్టోర్‌లలో దేశీయ మార్కెట్ కూరగాయలతో పాటుగా ఎక్సోటిక్ ఇతర దేశాల నుంచి వచ్చే కూరగాయలు ,పండ్లు సైతం అనేక రకాలు ఈ స్టోర్లలో లభించడం ప్యూర్ ఓ నాచురల్ స్టోర్ల ప్రత్యేకత.

రైతుల నుంచి సేకరించి.. ఫ్రెష్‌గా వినియోగదారులకు..

రెండు దశాబ్దాలుగా పండ్లు, కూరగాయల వ్యాపారం చేస్తూ, దీర్ఘ కాలంగా వినియోగదారులకు నాణ్యమైన తాజా కూరగాయలు,పండ్లు అందించడంలో ప్యూర్ ఓ నాచురల్ యాజమాన్యం 5000 మంది స్థానిక రైతుల నుంచి నేరుగా కూరగాయలు, పండ్ల తోటల రైతుల నుంచి నాణ్యత గల పండ్లు,కూరగాయలు కొనుగొలు చేసి, ఎలాంటి కోల్డ్ స్టోరేజ్ లో నిలువ ఉంచకుండా వాటిని డైరెక్ట్ తోటల నుంచి స్టోర్ లకు చేర్చి 18 గంటల లోపు డైరెక్ట్ స్టోర్‌ల ద్వారా వినియోగదారులకు అందించడంతో, వినియోగదారులకు నాణ్యమైన తాజాదనంతో కూడుకున్న పండ్లు ,కూరగాయలను వినియోగదారులకు అందించగలుగుతున్నామని ప్యూర్ నాచురల్ యాజమాన్యం మల్లికార్జున ప్రసాద్,శివ రావు లు తెలిపారు.



మాధవరం మూడోసారి గెలుపులో అరోరా కీలక పాత్ర

- కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తల సమన్వయంలో తనదైన ముద్ర



నవతెలంగాణ - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు, ముచ్చటగా మూడో సారి గెలుపొందడంలో బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా కృషి ఎనలేనిది. నియోజకవర్గంలో అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీనాయకులు కార్యకర్తలను సమన్వయం చేయడంలో సతీష్ అరోరా కీలకపాత్ర వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన నాటి నుంచి మొదలుకొని ఎన్నికలు పూర్తయ్యే వరకు మాధవరం కృష్ణారావు గెలుపుకోసం, ప్రణాళికలు రూపొందించి వాటిని పక్కాగా అమలు చేసి లక్ష్యం సాధించడంలో సఫలమయ్యారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా, తననే లక్ష్యంగా చేసుకొని మీడియాలో దుష్ప్రచారం చేసినా ,పట్టించుకోకుండా తను నమ్ముకున్న నాయకుడిని గెలిపించు కునేందుకు కృషి చేసి ప్రత్యేకత చాటారు. కూకట్ పల్లిలో మూడో సారి బీఆర్ఎస్ గెలుపొందడంలో ఆద్యంతం తనదైన పాత్రను పోషించిన సతీష్ అరోరను ప్రతీ ఒక్కరు కొనియాడుతున్నారు. లీడర్‌ను క్యాడర్‌ను సమన్వయం చేస్తూ మాధవరం కృష్ణారావు గెలుపులో కీలక పాత్ర వహించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ ఆఫీసును సందర్శించి అధికారులతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ రాజు, ఈఈ లక్ష్మణ్, డిప్యూటీ ఎస్ ఈ దుర్గప్రసాద్, ఎంటమాలజీ విభాగం డీఈ లౌక్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ కార్డులను అమలు చేస్తాం



- కార్యకర్తలను కాపాడుకుంటా..
- మైనంపల్లి హన్మంతరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఆరు గ్యారంటీ కార్డులను అమలు చేస్తుందని మైనంపల్లి హన్మంతరావు అన్నారు.నియోజకవర్గంలో తనకోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు , నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. మంగళవారం మల్కాజిగిరి పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి అందరికీ అందు బాటులో ఉంటానని తెలిపారు. ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటానని, వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేలా కషి చేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో 9 సీట్లను గెలిపించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్,ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, రాంచందర్, సత్యమూర్తి,ఎస్ ఆర్ ప్రసాద్, సత్యనారాయణ, సంతోష్ రాందాస్,మోతే సాయి కుమార్,చాకో,కుట్టి శ్రీను, నహీం ఖాన్,రఘు యాదవ్,చెన్నారెడ్డి, రోజా రమణి,మనోజ్, ఆశా, పద్మా, సుమలత యాదవ్,పుష్పలత,కనకలక్ష్మి,లత,పిట్ల నాగ రాజు తదితరులు పాల్గొన్నారు,



నగరంలో నివసించే యువత సొంతూళ్లల్లో ఓటు నమోదు చేసుకోవాలి

- పలువురు వక్తలు

నవతెలంగాణ - కూకట్ పల్లి

సమాజ భవిత నేటి తరం యువత పైనే ఆధారపడి ఉందని పలువురు వక్తలు అన్నారు. సీబీయన్ ఫోరం - విజన్ 2047 ఆధ్వర్యంలో కూకుట్ పల్లి లోని ఓ గార్డెన్స్‌లో జరిగిన డియర్ ఫస్ట్ టైం ఓటర్స్ - యూత్ మీటింగ్ పేరుతో ప్రత్యేక అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సమాజ భవితవ్యాన్ని మార్చే సత్తా యువతరానిదేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భవితను మార్చడానికి యువత నడుం బిగించాలని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సంస్కరణలతోనే ఉమ్మడి రాష్ట్రం పురోగమించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏపీలో ఆయన ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యతక ఉందన్నారు. నగరంలో నివసిస్తున్న యువత తమ సొంతూళ్లల్లో ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, విజన్ 2047 సీబీఎన్ ఫోరం అధ్యక్షుడు జీనెక్స్ అమర్, జి.వి. ఆంజనేయులు, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ లు మాట్లాడారు. గ్రీష్మ. డాక్టర్ పొగాకు జయరాం చందర్‌లు ప్రసంగించిన వారిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సీబీయన్ ఫోరం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరిన్ని నిర్వహించనున్నదని జీనెక్స్ అమర్ తెలిపారు.

ఎమ్మెల్యేకు కార్పొరేటర్ల శుభాకాంక్షలు



నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లిలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద నివాసం వద్ద ఆయనను కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రజిత రవి కాంత్ , ఆవుల పావని జగన్ యాదవ్, బొర్రా దేవి చందు , సుజాత, కో- ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా కేపీ వివేకానంద భారీ మెజారిటీతో గెలవటం వారి పనితనానికి నిదర్శనమని, ప్రజల మద్దతు నిరూపించారాని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ నాయకులు రవి కాంత్, నాయకులు మంజునాథ్, రాము యాదవ్, కూరాకుల రాము, 191 ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పూర్ణ, రాజేష్, వినోద్, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు ఉన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో స్టూడెంట్ యాక్షన్ కమిటీ



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం స్టూడెంట్ యాక్షన్ కమిటీ (సాక్) పేరిట విద్యార్థి సంఘాన్ని కళాశాల చైర్మెన్ జె .నర్సింహా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంఘానికి అధ్యక్షులుగా షేక్ జకీర్, ఉపాధ్యక్షులుగా షైన్వాజ్ హుస్సేన్, కార్యదర్శిగా నవీన్ కుమార్, కోశాధికారిగా దివ్య శ్రీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి విద్యార్థి సంఘాలు స్థాపించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతోపాటు , వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యంగా కలిసి ఉండటం వల్ల సమిష్టిగా అందరూ కలిసి ఏమైనా సాధించవచ్చు అన్నారు. కళాశాల డైరెక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ ఇలాంటి సంఘాల వల్ల విద్యార్థుల్లో సామాజిక స్పృహ బాధ్యత పెంపొందించొచ్చు అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఆర్ లోకనాథ మాట్లాడుతూ సాంకేతికంగా సమాజంలో వచ్చే మార్పులను అధిగమించుకోవాలని అందుకు తగ్గ వర్క్ షాప్ నిర్వహించుకొని సాంకేతికంగా విజ్ఞానాన్ని పెంపొందిం చుకునేందుకు ఈ సంఘాలు ఉపయోగపడతాయని తెలిపారు. డీన్ ప్రొ. రామదాసు మాట్లాడుతూ అసోసియేషన్ వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉందని, వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కోశాధికారి జే. త్రిలోక్ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త సౌమ్య పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు .

స్వచ్ఛంద సేవకుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతిఫలాన్ని ఆశించకుండా నిస్వార్థంగా తన విలువైన సమయాన్ని సమాజహితం కోసం కేటాయించడమే స్వచ్ఛంధ సేవకుల లక్షణం అని, సేవను మించిన ధర్మం లేదని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్ అన్నారు. సేవను జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకుంటే మనిషిలో ఎన్నో మంచి మార్పులు పొందుతారని తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సమ సమాజం మీకు ఏమి ఇచ్చింది అనే ఆలోచన నుంచి మీరు సమాజానికి ఏమి ఇవ్వాలి అనే ఆలోచన ఉద్భవిస్తే సమాజంలో ప్రతి ఒక్కరు మంచి జీవితాన్ని పొందుతారన్నారు. అంతర్జాతీయ స్వచ్ఛంధ సేవకుల దినోత్సవం సందర్భంగా స్కై ఫౌండేషన్ సేవ సభ్యులతో కేక్ కట్ చేయించి సేవ సభ్యులకు ప్రశంస పత్రాలను అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని పాల్గొన్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న సేవ సభ్యులు శ్రీ వర్ష హైమావతి, అఖిల్, హరీష్ కుమార్, బి. సాయి కిరణ్, ప్రణీత్, రవినందన్, కె.సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, వివిధ డివిజన్‌ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ,శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో తనను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటానని , తనను వెన్నంటి నడిపించిన కేసీఆర్‌కు, కేటీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు,ఉద్యమకారులకు, కార్యకర్తలకు, అభిమానులకు,కాలనీ అసోసియేషన్ సభ్యులందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. ఇప్పటి నుండి మరింత భాధ్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని గాంధీ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
బుధవారం | డిసెంబర్ 06, 2023 | www.navatelangana.com

రేవంత్ రెడ్డిని కలసిన ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్ర సీఎంగా నియామకమైన ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ నెల 7న రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట సైదులు తదితరులు ఉన్నారు.

సబితమ్మకు పుష్పగుచ్ఛం అందజేసిన కార్పొరేటర్



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24 డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డిని డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల తో కలిసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తర్వాత ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

సబితమ్మకు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ- బడంగ్ పేట్

2023 సార్వత్రిక ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో మంగళవారం జల్ పల్లి మున్సిపల్ యూత్ వింగ్ అధ్యక్షులు యంజాల అర్జున్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితమ్మను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి..పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్పందించిన సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సబితమ్మను కలిసిన వారిలో వెంకటేష్ నాయక్, బలగం సిద్దు, గంగానాయక్, వీరేశం, బాబు నాయక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఉన్నారు.

లక్ష్మీనారాయణ స్వరూపం కల్యాణంలో సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన సబితా ఇంద్రారెడ్డి మంగళవారం ఆర్కేపురం డివిజన్‌లో పర్యటించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆర్కేపురం పార్కులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యంగిరా దేవాలయంలో ప్రత్యేక పూజకు హాజరయ్యారు. ఇన్‌కమ్ టాక్స్ కాలనీలో కార్తీక మాసంలో భాగంగా లక్ష్మీనారాయణ స్వరూపం రాగి చెట్టు వేపచెట్టుకు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత పార్కులో జరిగిన వన భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్,



నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు నగేష్, జాహిద్, ముచ్చింతల జగన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పహాడి షరీఫ్ కౌన్సిలర్ పుష్పమ్మ కొండల్ యాదవ్, మాజీ సర్పంచ్ మెరాజ్ ఖాన్, మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ఉపాధ్యక్షులు నాసర్ అవల్గిల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం ఆమె నివాసంలో కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రికి పాత్రికేయుల శుభాకాంక్షలు..



నవతెలంగాణ - చైతన్యపురి

మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం ఆర్కే పురంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టీయూ డబ్ల్యూజే-143 ఉపాధ్యక్షుడు తగరం సత్య నారాయణ, రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఉపాధ్యక్షుడు కటకం సుభాష్‌ల ఆధ్వర్యంలో పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డికి శాలువా కప్పి, పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఎల్బీనగర్ అధ్యక్షుడు చిత్రం సైదులు, శ్రీనివాస్, రాజు, అశోక్ గౌడ్, జయప్రకాశ్ రెడ్డిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్‌పేట్

మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా మంగళవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మారెడ్డి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె.శిశుపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రేణుకలు సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 14వ డివిజన్ మల్లాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జెనిగ శ్రీనివాస్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి సాంబశివల ఆధ్వర్యంలో మంగళవారం కలిశారు. తర్వాత సబితా ఇంద్రారెడ్డిని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సుధీర్ రెడ్డిని సన్మానించిన నాయకులు

సుధీర్ రెడ్డిని సన్మానించిన రవికుమార్



నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోసారి విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని వనస్థలిపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వనస్థలిపురం డివిజన్‌కు చెందిన పలు కాలనీల మహిళా కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కొనియాడారు. తనపై నమ్మకంతో మళ్లీ శాసన సభ్యుడిగా అసెంబ్లీకి పంపుతున్న కాలనీ వాసులకు అభివృద్ధిలో తోడ్పాటునందిస్తూ ఎల్లప్పుడూ మీ సేవలో నిమగ్నమై ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీలో మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డికి అభినందనల వెల్లువ



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ మేరకు మంగళవారం ప్రజలు భారీ ఎత్తున సుధీర్ రెడ్డి ఇంటికి వెళ్లి అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మరింతగా అందు బాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఎల్బీనగర్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

సుధీర్ రెడ్డి గెలుపు హర్షణీయం : ఆందోజ్ సత్యం చారి

నవతెలంగాణ - హస్తినాపురం

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడోసారి గెలిచిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి పూల బొకే అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి చేసిన సేవలను ప్రజలు మరువలేదన్నారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు నారగోని శ్రీనివాస్ యాదవ్, లోహిత్ రెడ్డి, రోహిత్, కార్యకర్తలు ఉన్నారు.



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్, నిసికాంత్ రెడ్డి, నాగేశ్వరరావు శ్రీనివాస్ గౌడ్, విట్టలేస్, తిరుమల్ రత్నమాచారి, బద్రి రావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- హయత్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని మన్సూరాబాద్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ రెడ్డిని కలిసిన వారిలో యువ నాయకులు జక్కిడి రఘువీరారెడ్డి, జగదీష్ గౌడ్, యాదగిరి, అంజయ్య, జాకీర్, సతీష్, శివ శంకర్, రవి, శంకరయ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



మల్ రెడ్డి విజయం హర్షణీయం

నవతెలంగాణ - బడంగ్‌పేట్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డి విజయం సాధించటం హర్షణీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం తిరుమలా హిల్స్‌లోని మల్‌రెడ్డి నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, ధనార్జనే ధ్యేయంగా పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ బండ్లగూడ కల్సా రైతు సేవా సహకార సంఘం బ్యాంకు వైస్ చైర్మన్ కొలన్ తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



బీజేపీ రెండో స్థానంలో నిలవడం గొప్ప విషయం

● సామ రంగారెడ్డి



నవతెలంగాణ - హయత్‌నగర్

2023 సార్వత్రిక ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ 90వేల ఓట్లతో రెండో స్థానంలో నిలవడం చాలా గొప్ప విషయమని అర్బన్ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్‌లోని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యాలయంలో సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 2018 నుంచి దేశంలో విజయ పతాకం ఎగరవేసిందన్నారు. ప్రజలు 2019లో జీహెచ్ఎంసీలో 47 బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారన్నారు. 2019లో బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర చేయడంతో ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. ఒక ఎమ్మెల్యే ఉన్న బీజేపీ పార్టీ నేడు 8 ఎమ్మెల్యేల వరకు చేరిందంటే బీజేపీ ఏరకంగా పుంజుకుందో అర్థం అవుతుందన్నారు. ఈ ఎన్నికలలో జరిగిన పొరపాట్లు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకొని ఎంపీ ఎలక్షన్స్‌కు ఎల్బీనగర్ నియోజకవర్గం గుండెకాయల ఉంటుందని, భారీ మెజార్టీ వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. ప్రజా క్షేత్రంలో గెలుపు, ఓటములు సహజమని అన్నారు. ఎల్బీనగర్‌లో గెలుపొందిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కళ్లెం జీవన్ రెడ్డి, ప్రేం మహేశ్వర్ రెడ్డి, రంగ నర్సింహా గుప్తా, లచ్చిరెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్ , వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, చింతల సురేందర్ యాదవ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, రామేశ్వర్, నూతి శ్రీనివాస్, విజయ్ భాస్కర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చిన ఒక్కడు.. రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఒక్కొక్కరిగా కాంగ్రెస్ పార్టీని విడిపోతున్న సీనియర్ నాయకులు, వరుసగా జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఓటమిపాలవుతున్న పార్టీ, రోజురోజుకు సన్నగిల్లుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆత్మ విశ్వాసం,నమ్మకం ఇవన్నీ సరిగ్గా సంవత్సరం క్రితం కరెక్టుగా చెప్పాలంటే 2022 నవంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి. పార్టీ అధోపాతాళానికి వెళ్లినట్లుగా చూపిస్తున్నా యానడానికి నిదర్శనాలు, కానీ సంవత్సరం తిరిగేసరికి రాష్ట్ర రాజకీయ యవనికపై కాంగ్రెస్ పార్టీ తనదైన ముద్ర వేస్తూ అగ్రపథానికి దూసుకు వచ్చింది.దీనివెనుక కఠోర శ్రమ దీక్ష పట్టుదలతో పనిచేసిన వ్యక్తులలో అగ్రభాగాన నిలిచే వ్యక్తి టీపీసీసీ అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి అని చెప్పవచ్చు.పార్టీలో ఉన్న సీనియర్లు కాడి వదిలేయడానికి సిద్ధం అయినా తాను యుద్ధానికే సిద్ధం అంటూ శంఖారావం పూరించిన నేత అయన.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రం మొత్తం సుడిగాలి పర్యటన చేసి 83కు పైగా సభలు, లెక్కకుమించి అంతర్గత సమావేశాల్లో పాల్గొని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించాడనడంలో సందేహం లేదు. రాష్ట్ర రాజకీయాల్లో ఇన్ని డక్కామొక్కీలు తిన్న నాయకులు చాలా తక్కువ. నమ్మిన, తెలిసిన దాని గురించి ఎవరు చెప్పినా వినకపోవడం, తూటాల్లాంటి మాటలతో ఎదుటివారిపై విరుచుకోవడం, ఏ విషయంపైన అయినా స్పష్టమైన అవగాహనతో మాట్లాడడం రేవంత్ శైలి. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరానికి వ్యతిరేకంగా వెళుతున్నదని దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని సమాయత్తం చేయడంలో ఆయన వేసిన ఎత్తుగడలు సత్ఫలితాలను ఇచ్చాయి. ప్రాంతీయ పార్టీల తరహాలో ఆలోచిస్తూ ఎన్నికల్లో ఆయన పనిచేశారు గెలుస్తారు అనుకున్న ప్రతి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు.

ఏ విషయమైనా స్పష్టంగా మాట్లాడడం, ముక్కుసూటి తత్వంతో దూకుడుగా వ్యవహరించడం రేవంత్ శైలి అది ప్రజల్లో ఆయనకు మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం పార్టీని వీడిన వారు పార్టీలోకి వస్తామంటే ఎన్ని మెట్లు అయినా దిగడానికి తాను సిద్ధమే అంటూ ఆయన స్పందించిన తీరు ఇతర పార్టీల్లోకి వెళ్లిన నాయకులు కూడా తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ఉపయోగపడింది. రేవంత్ రెడ్డి రేటెంత రెడ్డి, ఓటుకు నోటు దొంగ, పార్టీలు మార్చేవాడు, దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్సు అంటూ వ్యతిరేక పార్టీలు ఆయనను వ్యతిరేకించే వాళ్ళు ఎంత తీవ్రంగా తనని విమర్శించిన వారందరికీ తన పనితీరుతో తాను అనుకున్న లక్ష్యం వైపు రేవంత్ రెడ్డి దూసుకెళ్లి శభాష్ అనిపించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎదగటానికి ఎంత కసిగా కష్టపడ్డాడో,తన శక్తిసామర్థ్యాలను పూర్తిస్థాయిలో చూపి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఆశిద్దాం.ఆల్ ది వెరీ బెస్ట్ రేవంత్.

నవతెలంగాణ

హైదరాబాద్
HMDA

బుధవారం | డిసెంబర్ 06, 2023 | www.navatelangana.com

ఓయూలో సంబురాలు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి పేరును ప్రతిపాదిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఢిల్లీలో ప్రకటించడంతో మంగళవారం రాత్రి ఓయూ జేఏసీ చైర్మెన్ ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో సంబరాలు నిర్వహించారు. బాణ సంచా కాల్చి స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఈడ బ్ల్యూఎస్ ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ వ. భీరావు నాయక్, యేసు, బాబు, ప్రభాకర్, సురేందర్ నాయక్, సంతోష్, గోపి, కిరణ్ ఓయూ స్కాలర్స్ మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE AT: ATHIVELLI
O.S No. 638 OF 2023

BETWEEN:
1. Gude Lakshmi,W/o Gude Sathyanarayana,D/o Late Gorige Agamaiah, Aged about 47 years, R/o H.No 5-6,Aliyabad, Aliyabad , Rangareddy Dist.
2. Gude Pramila,W/o Gude Kumar, D/o Late Gorige Agamaiah Aged about 46 years,R/o H.No 3-4-92, Jeedimetla, Village, Pet Basheerabad,Medchal-Malkajgiri Dist.
3. Mekala Saritha, W/o Mekala Jeethaiah,D/o Late Gorige Agamaiah Aged about 41years, R/o H.No 3-4-92,Jeedimetla, Village, Pet Basheerabad, Medchal-Malkajgiri Dist.
......Plaintiffs

AND

1. The MRO Quthbullapur , Medchal-Malkajgiri Dist.
2. All Concerned.
..... Defendants

Please take notice the above O.S. No. 638 of 2023 is filed by petitioners to declare them as legal heirs of Late Gorige Agamaiah. If any person/s have any objection they may appear either in person or through an Advocate in the above said Court at 10:30 a.m. on 18-12-2023, as otherwise the O.S No. 638 of 2023. Will be decreed on merits.

// BY ORDER OF HON'BLE COURT //

C.Krishna ,
ADVOCATE
H.No. 5-237
Medchal Village
Medchal-Malkjgiri Dist

గౌరవనీయులు III అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డిజిల్లా కోర్టులో సంగారెడ్డి
O.S. NO. 453 OF 2021

మధ్య:
మేడి శాంత & మరొకరు.
...వాదిదారులు

మరియుజి

జూలకంటి నర్సింహులు & ఇతరులు
... ప్రతివాదులు

కు,
1. పి.గాంధీ రాజు S/o సత్యనారాయణ రాజు, వయస్సు 75 సంవత్సరాలు, R/o H.No.41-A, ఫ్లాట్ నం. 101, శ్రీ రామనిలయం, వెంగల్ రావ్ నగర్, హైద్ - 38

నోటీసుజి

వాదిదారులు పై దావా వేసినట్లు దయచేసి గమనించండి. అంటే, S/o. సంగారెడ్డిలోని గౌరవనీయులైన III అదనపు జూనియర్సివిల్ జడ్జి ఫైల్పై మీకు వ్యతిరేకం O.S. No. 453 of 2021 along with I.A No. 140/2021 మరియు గౌరవనీయన్యాయస్థానం ఈ వార్తాపత్రిక ద్వారా మీపై ప్రత్యామ్నాయ సేవకోసం ఆదేశించడం జరిగింది. మీరు 19.01.2024న ఉదయం10.30 గంటలకు హాజరు కావడానికి మరియు పైన పేర్కొన్న తేదీమరియు సమయానికి మీరు గౌరవనీయమైన కోర్టుకుహాజరుకావలెను. లేనిచో కేసుమీపరోక్షంలో-నిర్ణయించబడుతుంది.

//కోర్టు ఆదేశానుసారం//

పి. అనిల్ కుమార్
న్యాయవాదిజి
5-24, సునీల్ కాంప్లెక్స్
చందానగర్
హైదరాబాద్ -50

IN THE COURT OF THE HON'BLE SPL. MOBILE CUM II ADDL. JUNIOR CIVIL JUDGE SANGAREDDY
O.S.NO. 595 OF 2021

Between:
1. Smt. Dade Jayamma & others
... Plaintiffs

AND

1. Smt. Nagarm Yadamma and others
.... Defendants

NOTICE

To,
1. Akula Vijaya Bhaskar S/o. Bagaiah, Age: 40 Yrs, Occ: Business, R/o.H.No.2-2-124/96, Venkateswara Enclave, Maccha Bollaram, Secunderabad -500 010.

Sir,

Please take notice that the plaintiff filed the above Suit for partition and separate possession against you both and other defendants in respect of agriculture land bearing Sy.No.422/EE Admg. Ac. 2-04 Gts situated at Sulthanpur village, Ameenpur Mandal, Sangareddy District. In which the Hon'ble court was pleased to order issue summons to you and the suit is posted on 12-12-2023 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above suit will be decided in your absence.

(By order of the court)

Sd/-
M. Narsimlu
Advocate
H.No. 11-201, Shanthi Nagar
Patancheru Town and Mandal,
Sangareddy District.
9440477482

Date: 05 -12-2023
Place:Sangareddy

CHANGE OF NAME

I,Shaikh Zareena Spouse Of JC668371Y Sub(retd) S Mahammad Rafi R/o Winchipeta, Vijayawada, Have Changed My Name From Shaikh Zareena To Shaik Zareena Vide Affidavit Date 05 Dec 2023 Before Advocate & Notary At Secunderabad

---

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL. JUDGE R.R. DISTRICT AT RAJENDRANAGAR
O.S.No. 501 OF 2023

Between
Mungi Chandra Shekar Reddy and Others
....PLAINTIFFS

A N D

All Concerned & another
....DEFENDANTS

NOTICE

To, All Concerned.

Take Notice that the above named plaintiffs have filed the above suit for Declaration, that they are the Legal Heirs of Late Sri Mungi Laxma Reddy and Late Smt. Mungi Kalavathi. The above suit is posted on 18-12-2023, at 10.30 am, before the above said court. If anyone has got any objections for the above declaration they can appear before the said court, failing which the matter will be heard and decided as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

P.VIJAYA BHASKER REDDY
M.MADHAVA REDDY
ADVOCATES
3-4-729, Lingampally, Barkatpura,
HYDERABAD - 27

ప్రకటన
గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆమన్‌గల్
I.A.No. 403 of 2022
and
O.S.No. 859 of 2022

వారి మధ్య:
నేనవత్ అనురాధ
...వాది

మరియు

మూడవత్ శంకర్
.... ప్రతివాది

To,
1)మూడవత్ శంకర్ S/o Late ధర్మ్య,వయస్సు. 41 సం॥.వృత్తి,వ్యవసాయం,నివాసంH.No 2-2-1093/93/A,Bhagyangar.Golnaka,Amberpet,Hyd.గారికి సమను మరియు నోటీసు తామలు గురించి

ఈ పేపర్ ప్రకటన ద్వారా పైన తెలిపిన వ్యక్తికి తెలియ జేయునది ఏమనగా మీరు కోర్టు ద్వారా పంపించిన నోటీసు మరియు సమను పలు మార్లు పంపిన తీసుకోవడం లేదు కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరుచునది ఎమనగా గౌరవ న్యాయస్థానం నందు తేది.20-12-2023 నాడు ఉదయం 10.30 ని॥ మీరు స్వయంగా లేదా మీ వకీలు ద్వారా పై న్యాయస్థానం నందుI.A.No. 403 of 2022 మరియుO.S.No 859 of 2022 కేసు నందు హాజరు కాగలరు.లేని యెడల లభ్యంగా ఉన్న డ్యాకుమెంట్లు ఆధారంగా కేసు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

S.BHASKAR REDDY
BA.LLB
ADVOCATE
AMANGAL
Cell No;9440886746

IN THE COURT OF HON'BLE M.A.C.T. PRL DISTRICT & SESSION JUDGE AT:KAMAREDDY
O.P.No. 08 of 2023

Between:
Jaju Ananda Rao & Another
Petitioner

And

Ramdas Govind Sonkamble & Others
Respondents

To
Vadyavath Ramesh S/o Armulo, aged about 32 years, Caste: ST Lambadi, Occ: Business cum regd, owner of Lorry bearing No.AP-28-U-6419, R/o Plot No.41 & 42, Venkateshwara Colony, Krishnareddy Petrol Pump back side, Gandimaisamma, Bowrampet Village, GM-Dundigal Mandal, Medchal District, N/o No.3-177, Gandimaisamma, Quthbullapur, Hyder abad.

Take notice that in the above case the petitioner has sent notices to you respondent No.2 several times and you intentionally unclaimed the same. The above case is posted on 20-12-2023 for your appearance in the above Court. You respondent No.2 is hereby informed to appear in the above Court at 10.30 a.m. on 20-12-2023 in person or through Advocate, failing which the matter will be heard and decided in exparte.

// BY ORDER OF THE COURT //

Through:
A.Sreedhar
Advocate Kamareddy.
Cell: 9618252500

IN THE COURT OF THE HONOURABLE JUDGE FAMILY COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT.
AT: MALKAJGIRI.
G.W.O.P.No. 100 of 2023

Between:
B.Swaroopa D/o B.Hanmanthu Rao.
....Petitioner

and

Smt.Mamatha B.Vijaya Laxmi and others
.....Respondents.

To,
ALL CONCERNED

Please take notice that the Petitioner has filed the above O. P against the Respondents for Appointment of Guardian of her Grand Children namely: B. JOSEPH TEJA ,B.ANGEL PEARL, B.ESTHER, and the said O.P. is posted to **21-12-2023**, if any person has got any objection may appear before the above Court on **21-12-2023 at 10:30.A.M.** in person or through Counsel, otherwise the matter will be decided as per Law.

// BY ORDER OF THE COURT //

G.RAJESWARI
Advocate
H.No.2-39, Sreerama Nagar Colony, Guttala Begumpet Madhapur, Hyderabad.81
Cell.No.9848509255

IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-Cum- X Addl. METROPOLITAN MAGISTRATE AT KUKATPALLY
IA No. 124 of 2023
IN
OS No. 817 of 2023

Between:
N. Laxmi Tayaru
.... Petitioner / Plaintiff

AND

K. Manikanta & Others
..... Respondents / Defendants

To
K. Jayalaxmi, W/o. K. Brahmaiah, aged about 33 years, R/o. H. No. 4-1197, Marthandnagar, Hafeezpet, Serlingampally Mandal, Ranga Reddy District.
..Respondent No.3/Defendant No.3

Notice is hereby given to you that the petitioner / Plaintiff has filed the suit OS No. 817 /2023 along with IA No. 124 / 2023 for Injunction in respect of petition schedule property against you and others.

The said case is posted on 20.12.2023 by the Hon'ble court for your appearance in the said case. Hence it is hereby inform you that to appear before the Hon'ble court either personally or through your counsel on 20.12.2023, failing which the Hon'ble court will proceed further in accordance to law. Please take Notice accordingly.

V. ROOPESH KUMAR REDDY
Advocate
Flat No. G-1, Bharathi Nilayam Apartment, Plot No. 12 & 13, Womens Cooperative Society, Road No. 2, Jubilee Hills, Hyderabad.
Cell No. 7799500009

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.No. 720 OF 2023

Between:
1. Mocherla Vishwanath, S/o.Late Koteshwar Rao Mocherla, H/o.Late.Lakshmi Mocherla Age: 71 yrs, Occ: Business, H.No.4-188, Sy.No.274, Govardhan Kutir,Girmapur Village, Medchal Mandal,Medchal-Malkajgiri District,Telangana-501401.
2. Mocherla Ramya Shanthi, D/o.Mocherla Vishwanath &Late. Lakshmi Mocherla Age:41 yrs, Flat no.B-103, Jayabheri Orange County,Financial Dist, Nanakramguda, Golconda,Rangareddy Dist-500008.
....Plaintiffs

AND

1. Mocherla Pradeepkumar, S/o.Mocherla Viswanath &Late. Lakshmi Mocherla Age: 44 yrs, Occ: Business,H.No.4-188, Sy.No.274, Govardhan Kutir, Girmapur Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana-501401.
2. All Concerned
....Defendants

Whereas the above named Plaintiffs have filed the above O.S.No.720 of 2023 for declaring of Plaintiff No.1, 2 & Defendant No.1 are the legal heirs of deceased Late. Lakshmi Mocherla, W/o. Mocherla Vishwanath as being husband,Daughter and Son, and the said O.S.No. 720 of 2023 posted to 29-01-2024. If anybody have objections for the said O.S.No.720 OF 2023, you may appear before the Hon'ble Junior Civil Judge, Medchal Malkajgiri District at Medchal in person or through your counsel on 29-01-2024 at 10:30 am, otherwise the matter will be decided as per law.

(By order of the Court)

M.NARSIHMA
G.NAGARAJU
Advocates
IInd Floor, Rahul Towers, adj.Narayanaguda Metro Station, YMCA, Hyd-29.
Ph: 9177696253.

IN THE HONOURABLE COURT OF THE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S No. 1124 OF 2021

Between:
ICICI Bank LIMITED
...Plaintiff

AND

Bidhanchsear
...Defendant

To
Bidhanchsear S/o Dhirenseal, Aged:32 years, Occ: Business H.No:10-4-52, 2nd floor, Post Office lane, Fathenagar, Balanagar, Hyderabad-18
....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **19-12-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//

B. PRAVEEN KUMAR
Advocate

IN THE COURT OF THE HON'BLE SPL. MOBILE COURT II ADDL. JUNIOR CIVIL JUDGE SANGAREDDY
I.A.NO. OF 2021
IN
O.S.NO. 595 OF 2021

Between:
1. Smt. Dade Jayamma & others
...Petitioners/ Plaintiffs

AND

1. Smt. Nagarm Yadamma and others
...Respondents/ Defendants

NOTICE

To,
1. Akula Vijaya Bhaskar S/o. Bagaiah, Age: 40 Yrs, Occ: Business, R/o.H.No.2-2-124/96, Venkateswara Enclave, Maccha Bollaram, Secunderabad-500 010.

Sir,

Please take notice that the plaintiffs filed the above petition against you both and other defendants in respect of agriculture land bearing Sy.No.422/EE Admg. Ac. 2-04 Gts situated at Sulthanpur village, Ameenpur Mandal, Sangareddy District. In which the Hon'ble court was pleased to order issue notice to you and the above I.A is posted on 12-12-2023 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above petition will be decided in your absence.

(By order of the court)

Sd/-
M. Narsimlu
dvocate
H.No. 11-201, Shanthi Nagar Patancheru Town and Mandal, Sangareddy District. 9440477482
Date:- 05-11-2023
Place:Sangareddy

IN THE COURT OF THE 1JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE HAYATHNAGAR
O.S. No. 883 of 2023

Between:
Smt. Tavitiki Meena and Others
....Petitioners

And

Tahsildar HAYATHNAGAR MANDAL
... Respondents

To
All Concerned

Dear Sir,

Please take notice that the aforesaid suit is filed seeking to declare the Plaintiff 1 to 4 Viz.Smt. Tavitiki Meena , Smt. Tavitiki Priyanka, Smt. Tavitiki Monica, Mr. Tavitiki Shaun Erik as Legal Heirs of Late TavitikiDyvaseervadam. In the event if any person has got any objection to declare Plaintiffs 1 to 4 as Legal Heirs of Late TavitikiDyvaseervadam,they may appear before the Honourable on Date 13-12-2023 and file their objections. If no objections filed further steps will follow in accordance with law.

BY ORDER OF COURT
1 JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE HAYATHNAGAR

Nagesh. G
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO.5638 OF 2023

Between:
1)Ramineni Venkateswara Rao S/o.Late R.Krishna Murthy Aged about 63 years, Occ: Business, R/o.H.NO.7-1-619/F/402, Meghamala Classics Gayathri Nagar, Opp Prime Hospital, Ameerpet, Hyderabad-38,T.S.
2) Ramineni Venkata Satya Sai Krishna S/o.Ramineni Venkateswara Rao Aged about 30 years, Occ:Pvt. Service, R/o.H.No.7-1-619/F/402, Meghamala Classics Gayathri Nagar, Opp Prime Hospital, Ameerpet, Hyderabad-38, T.S.
.....Plaintiffs

AND

1) Tahsildar, Ameerpet Mandal, Hyderabad District, T.S.
2) All Concerned
.....Defendants

To
All Concerned
.....Defendant No.2

Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of the legal heirs of the deceased the above suit is posted on **18.12.2023 at 10:30 AM** in the above mentioned court, you have to appear in person or through an advocate on that day, otherwise you will be set exparte.

//BY THE ORDER OF THE COURT//

T.ALI MIRZA
ADVOCATE
#22-8-362, Darulshifa, Hyderabad,T.S,
Cell No.9849097653

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT: MEDCHAL
O.S.No.793 of 2022

Between:
Smt.Dappu Sukamma Anusuya & Others
.....Plaintiffs

And

Ani Reddy Pradeep Reddy and others
......Defendants

To,
Maneti Janardhan S/o. Narayana, aged about 76 Yrs. Occ: Business, R/o.H.No.2-23, Sadashivnagar Village & Mandal, Nizamabad District. (Defendabt No.2)

Please take notice that the Plaintiffs herein filed the above suit against you and others for Declaration to declare the Regd. Agreement of Sale Cum General Power of Attorney Doct. No.13297 of 2004 Dt.**08-09-2004** and Regd. Agreement of Sale Cum General Power of Attorney Doct. No.13738 of 2004 Dt.**24-09-2004** as Null and void and not binding on the Plaintiffs and for consequential Injunction and the said suit stands posted to **26-12-2023** for your appearance before the above said Court. If you fail to appear before the above said Court on **26-12-2023 at 10-30 A.M.**, the matter will be decided in your absence.

// By the Order of the Court //

L.SRINIVAS PATEL
Advocate
Office at H.No.8-1-110/111 Shivajinagar, Secunderabad-500 003 (Mobile No.9866648637)

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE City Civil Court AT:HYDERABAD
I.A.NO.340 OF 2023
IN
OS NO.492 OF 2020

BETWEEN:
Indian Bank Srinagar Colony Branch, ...Petitioner/Plaintiff

And

M/s Ragam Computers Rep. by it's Partners
....Respondents/Defendants

Notice To Respondents /Defendants

M/s Ragam Computers Rep. by it's Partners.
1)R. Chinna Venkateswara Rao S/o Immidi.PrashanthKumar S-1,Plot No.40c,Adagutta Society, Opp.JNTU,Kukatpally.Hyd-72.
2)R. Chinna Venkateswara Rao. S/o Ragam Subba Rao age 40 years Occupation Business R/o H. no. 2-22-203/1/101 Flat No. 101 Adibalaji Residency Jayyanagar Kukatpally, Hyderabad.
3)Immidi.Prashanth Kumar S/o Prasangi, age 32 years, Occupation:Business R/o 3-73, Donepudi, Guntur, Andhra Pradesh, 522324.
....Respondents/Defendants

Please take notice that the above-namedPlaintiff had filed the Section 5 of limitation Petition in OS No.492 of 2020 to condone the delay of 315 days to restore the suit in it's original number,The notices send through court and Registered Post are severallyreturned with an unserved. Hence, the Hon'ble Court was ordered to take substitute of service of Notices by publishing the same in the news paper.

Thus, you are requested to take notice that the above Petition is posted to 14.12.2023 at 10-30 AM. Therefore, you are asked either to appear in person or through advocate before the Hon'ble X Addl. Junior Civil Judge City Civil Court Hyderabad. Failing which the matter will be adjudicated in your absence.

(By order of the court)

P.VENKATESHWAR RAO
(AP1619/1994)
D.N.P.SHARMA
Advocates,
H.No. 13-23-134,Flat No. 401, Sony Sai Residency,T.Nagar Kothapet, Hyderabad- 35
Cell. 9490007306.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT : HYDERABAD
WP. No. 17139 of 2023

Between
1) D. Suresh S/o Jayarama Reddy and 2 others
... Petitioners

AND

1. The State of Telangana and 16 others
... Respondents.

To,
17. Karthi Keyani W/o C.T. Venkatesh R/o 62, Anand Nagar Colony, Khairatabad, Hyderabad.

Take notice that the above named petitioners have filed the above writ petition before the Hon'ble High Court for the State of Telangana questioning the action of the 5th respondent namely the Station House Officer, Moinabad PS in interfering with the activities of the petitioners in their land at the instance of respondent Nos. 6 to 17. The notices sent to you are returned un-served.

Take notice that the above writ petition wherein you are arrayed as respondent No. 17, would be coming up for admission and disposal on 20.12.2023. You may either appear in person or represent through your advocate. If you failed to appear the writ petition would be disposed of basing on the material available.

Counsel for the petitioners
Poondla Sridhar Reddy,
P. Ramadevi C. Sreenivas
Advocates & Legal Consultants
Off.: # 202, Sovereign Shelter, Lakdikapool, Hyderabad - 50004.
Phones: 040-23321327, & 9849007707
Enrollment No. AP 502/1979,
Email: poondlasridhar@gmail.com

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT ; AT: MALKAJGIRI
SUCCESSION.OP. No.40 of 2023

Between:
1. Kalpakuri Siddartha, S/o. late Kalpakuri Kashipathi
2. Kalpakuri Sampath, S/o. late Kalpakuri Kashipathi
3. Kalpakuri Santosh, S/o. late Kalpakuri Kashipathi
4. Kalpakuri Pushpamma, W/o. late S/o. Kalpakuri Kashipathi
... Petitioners

And

All concerned (Respondent No.2)

NOTICE

Please take notice that, petitioners filed the above succession OP for grant of succession certificate, in the name of deceased late Kalpakuri Kashipathi for claiming an amount of Rs.4,04,676/- with interest lying in the deceased account in Bank of Baroda, Narmetta Branch. The general public are hereby informed that if any person/s have any objections may appear before the Hon'ble Court on or before 03.01.2024 at 10.30 am., as the case is posted on 03.01.2024 for your appearance either in person or through your advocate, failing which, the matter will be decided on merits as per law by the Hon'ble Court.

// BY THE ORDER OF THE COURT //

P. RAGHAVENDRA RAO,
ADVOCATE,
MEDCHAL -MALKAJGIRI.

IN THE COURT OF THE Ist ADDITIONAL SENIOR CIVIL JUDGE,MEDCHAL-MALKAJGIRI; AT: MALKAJGIRI
SUCCESSION.OP. No.66 of 2022

Between:
1. Guda Syamala, W/o. late Guda Ravikiran
2. Guda Jishnu, S/o. late Guda Ravikiran
3. Guda Indira Devi, W/o. Guda Durga Vara Prasada Rao
... Petitioners

And

1. Bank of India, Neredmet Branch, Rep., by its Chief Manager 30-167/2, Neredmet, Opp. Krupa Complex Malkajgiri Mandal, Medchal-Malkajgiri District Pin – 500 556.
(Respondent No.1)
2. The Post-Master Ramakrishna Puram, S.O. Post-office Malkajgiri Mandal, Medchal Malkajgiri District Pin – 500 556.
(Respondent No.2)

NOTICE

Please take notice that, the above petitioners filed the above succession OP for grant of succession certificate, in the name of their deceased Guda Ravikiran for claiming fixed deposit amount of Rs.2,25,495/- with interest lying in Respondent No.1 bank and Rs.2,04,331/- with interest lying in Respondent No.2 postal savings account and three national savings certificates each Rs.10000/- lying with respondent No.4. The case is posted to 20.12.2023 for your appearance either in person or through your advocate, on or before 20.12.2023 at 10.30 am., failing which, the matter will be decided on merits as per law by the Hon'ble Court.

// BY THE ORDER OF THE COURT //

P. RAGHAVENDRA RAO,
ADVOCATE,
MEDCHAL -MALKAJGIRI.

PUBLIC NOTICE

The general public is hereby informed that, my client **Manas Rahul Katragadda, S/o. Phani Kumar,** aged about 24 years Occ: Business, R/o: Flat No.B-1501, My Home Abhra Plot No.3 Raidurg Pan Maktha Village, Opp: Inarbit Mall Gachibowli Hyderabad, Arvind Bhura Dubariya S/o. Bhura Jairam Dubari Aged about 38 ears Occ: Business R/o: 1-5 6 13 2nd Floor Avanthi Nagar Torta, Motinagar, Hyderabad, on. 30-11-2023 while proceeding for legal opinion along with the Original Registered Sale Deed bearing Document No.6970/1981 Dated 21-09-1981 at SRO, Hyderabad East, Original registered Agreement of sale cum general power of Attorney vide Document No.5816/ 1998 Dated 12-1-1998 at SRO, Champapet and other related original link documents, from his house to his counsel office at Sowbhagya puram Colony, Saroornagar Mandal, R.R.District, he lost his Original Registered Sale Deed bearing Document No.6970/1981 Dated 21-09-1981 at SRO, Hyderabad East, Original registered Agreement of sale cum general power of Attorney vide Document No.5816/1998 Dated 12-1-1998 at SRO, Champapet, with regards to Plot No.277 admeasuring 300 Sq Yards in Sy No.57/C (old 57 part) situated at Ward No.8, Block No.6 of FCI Colony, Karmanghat Village, Sarorrnagar mandal, R.R.District which is bounded by North: Plot No.278, South: Plot No.276, East: 25'0 Wide Road, West: Plot No.284. The general public hereby requested that if the above said Original Registered Sale Deed bearing Document No.6970/ 1981 Dated 21-09-1981 at SRO, Hyderabad East, Original registered Agreement of sale cum general power of Attorney vide Document No.5816/1998 Dated 12-1-1998 at SRO, Champapet traced out to anybody kindly handed over the same to the under-signed immediately.

Kuppam Naga Prasad,
ADVOCATE & ASSOCIATES,
0/o: Plot No.7 N/P, Road No.2, Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad-35
Cell No.9866750710

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNOR CIVIL JUDGE SANGAREDDY DISTRICT AT SANGAREDDY
O.S. NO. 453 OF 2021

Between:
Medi Shanta & another.
... Plaintiffs

AND

JulakantiNarsimhulu & others
... Defendants

To,
1. P.Gandhi Raju S/o satyanarayana Raju, Aged 75 years, R/o H.No. 41-A, Flat No. 101, Sri Rama Nilayam, Vengal Rao Nagar, Hyd - 38

NOTICE

Please take notice that the Plaintiffs have filed the above suit. i.e., O.S. No. 453 of 2021 along with I.A No. 140/2021 against you on the file of the Hon'ble III Additional Junior Civil Judge at Sangareddy, and the Hon'ble Court was pleased to order for substituted service on you through this news paper for your appearance on 19.01.2024 at 10.30 AM, and if you fail to appear before the Hon'ble Court on the above said date and time, the matter will be decided in your absence.

//By order of the Court//

P. ANIL KUMAR
Advocate
5-24, Sunil Complex
Chandanagar
Hyderabad -50

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT & SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI DISTRICT AT: BHONGIR
I.A.NO.165 OF 2022
IN
O.S.NO.53 OF 2018

BETWEEN:
Sri.Vadathya Srinivas Naik S/o. Late.V. Rajya Naik. A/a.43 yrs, Occ: Business, R/o.5-7-219/B, Plot No.813/8, Sdk Nagar, B.N.Reddy Nagar, Vanasthalipuram, Hyd-70
.......Petitioner/Plaintiff

AND

1.Sri.M.Sudhakar Babu S/o.Sri Ramulu A/a.43 yrs, Occ: Business, R/o.Plot No.603, Varuna Block, My Home Nava Deepa, Madhapur, Hyderabad-500081
2.Sri.N.K.Durgaiah S/o.N.Shankarraiah, A/a.60 yrs, Occ: Business, R/o.H.No.6-1-848, Khairtabad, Hyderabad-500004.
3.District Collector, Yadadri District (erstwhile Nalgonda district)
4.Sub-registrar, Bhuvana Yadadri, Yadadri District (erstwhile nalgonda disurict) 508001.
.......Respondents/Defendants

Please take notice,

In the above matter, plaintiffs filed the I.A No.165/2022 in O.S.No. 58/2018 on the file of Prl. District & Sessions Judge, Y-B District, Bhongir for restoration of suit when suit is dismissed for default in which case the Hon'ble court has ordered paper publication notice and the matter is posted on **10-01-2024** for the appearance of the defendants. Hence, this notice.

//BY ORDER OF COURT//
KAATRAPATI SATYANARAYANA
ADVOCATE
#H.No.2-2-1127, F2, I Floor, Siddhartha Mansion, New Nallakunta, Hyderabad-44.
Cell : 9849405073/9030330551

IN THE COURT OF THE HON'BLE 7TH JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT HYDERABAD

O.S. NO. 1523 OF 2022

Between:
CANARA BANK
(erstwhile SYNDICATE BANK), Borabanda Branch,
....PLAINTIFF

AND

M/S LIBAZ & another
....DEFENDANTS

SUMMONS

To,
1) M/S LIBAZ, Rep. by its Proprietor Sri. Shaik Jahangir, 8-4-367/41, Vinayaka Nagar, Borabanda, Circle-21, Hyderabad- 500045
Ph. No. 9666560482.
2) SRI. SHAIK JAHANGIR, S/o Late. Moulana Shaik, Age 68 Years, Prop. for M/s Libaz, R/o. D. No. 8-3-228/1280/324, Rahmath Nagar,Yousufguda, Hyderabad - 500018
Ph. No. 9666560482

Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of **Rs.2,11,547.80Ps.** along with cost and subsequent interest against you. The summons/notices sent to you have been returned unserved now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on **18-12-2023** at 10.30 A.M. either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.

"BY ORDER OF THE COURT"
.NAGA DURGA PRASAD
Advocate

IN THE HONOURABLE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S No. 879 OF 2020

Between:
Union Bank of India, Mehdipatnam Branch
...Plaintiff

AND

Katravath Ravinder
...Defendant

To
Katravath Ravinder S/o. K. Kotiya Aged About 36 Years, Occ: Business Ric. H No 2-4-50/1/96/A, Upper Pally,Opposite RTA Office, Rajendranagar, Hyderabad, Telangana -500048 ....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **11-12-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
M/s. MOMIN MOHAMMED RAFIQ,
Advocate

IN THE HONOURABLE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S No. 653 OF 2020

Between:
Union Bank of India, Mehdipatnam Branch
...Plaintiff

AND

Sabhavath Geetha
...Defendant

To
Sabhavath Geetha W/o. S. Srinivas, Aged 23 Years, Occ: Business R/o. H.No. 2-4-42, Goutham Nagar, Rajendra Nagar, Telangana, Hyderabad. ....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **11-12-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
M/s. MOMIN MOHAMMED RAFIQ,
Advocate

12

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | డిసెంబర్ 06 2023 | www.navatelangana.com

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే లాస్య నందిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కే చంద్ర శేఖరరావును మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె చంద్రశేఖర్‌రరావు కృతజ్ఞతలు తెలియ జేశారు. తనకు అవకాశం కల్పిం చినందుకు గాను నియోజక వర్గంలో సేవలు చేసి పార్టీ పేరు ప్రతిష్టలు ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చానన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకురాలు నివేదిత ఇంకా ఎమ్మెల్సీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో టీఆర్ఆర్‌కు చోటు ఇవ్వాలి

- రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షులు, సర్పంచ్ అశోక్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

పరిగి నియోజకవర్గానికి మంత్రి పదవి లేక 35 ఏండ్లు అవుతుందని, పరిగి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని అందుకే మంత్రిగా బాధ్య తలు నిర్వహించేందుకు డాక్టరేట్ చదివి అన్ని అర్హతలున్న రామ్మోహన్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి పరిగి నియోజకవర్గానికి న్యాయం చేయాలని వికారాబాద్ జిల్లా రాజీవ్ పంచాయతీరాజ్ సం ఘటన అధ్యక్షులు సర్పంచ్ అశోక్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు పెద్దలు రేవంత్‌రెడ్డిని, ఏఐసీసీ పరిశీలకులకు విజ్ఞప్తి చేశారని తెలిపారు. 18 ఏండ్ల నుంచి కాంగ్రెస్ జెండాను తన భుజాన వేసుకుని పార్టీని నడిపించిన పోరాట వీరుడు రామ్మోహన్‌రెడ్డి అవినీతి మచ్చలేనోడు, అందరికీ అందుబాటులో ఉండి సేవా గుణం ఉండి అభి వృద్ధికోసం తపించే టీఆర్ఆర్‌ని మంత్రిగా చూడాలని వేల కండ్లు నిరీక్షిస్తున్నాయన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం



- సీఐటీయూ జూబ్లీహిల్స్ నాయకులు జె.స్వామి, ఆర్.అశోక్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాం సాగిస్తామని సీఐటీయూ జూబ్లీహిల్స్ నాయకులు జె.స్వామి, ఆర్.అశోక్‌లు అన్నారు. మంగళవారం రహమత్ నగర్ డివిజన్‌లో ఎస్‌వీ ఆర్ హిల్స్ వద్ద తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జూబ్లీ హిల్స్ నాయకులు జె.స్వామి, ఆర్.అశోక్‌లు మాట్లాడు తూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కార్మికులందరూ ఉప యోగించుకోవాలని, కార్మికుల సమస్యలపై హక్కుల కోసం కలిసి ఐక్యంగా పోరాటాలు చేయాలని, నూత నంగా ఏర్పడే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా ఉపయోగించుకొని, కార్మిక సంఘాల్ని బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా భవనిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయకులు టీ.భాగ్యరాజ్, రమణ ,ఆంజనేయులు, మొగులయ్య, శంకర్ పాల్గొన్నారు

అన్నింటికీ మీకు నేను ఉన్నా.. అధైర్య పడొద్దు



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

అన్నింటికీ మీకు నేను అండగా ఉంటానని, ప్రభు త్వంలో లేమని అధైర్యపడాల్సిన పని లేదని సనత్‌నగర్ నుండి మూడోసారి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన బీఆర్ఎస్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్‌లు, వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎవరికీ ఏ అవసరమొచ్చిన మొదటి నుండి తాను అండగా నిలిచానని, ఇక ముందు కూడా ఉంటాననే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నా రు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రవీందర్ యాదవ్, బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, శేఖర్, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, కిరణ్మయి కిషోర్, అమీర్ పేట మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ సింగ్ రాజ్ పురోహిత్, చరణ్ సింగ్, తదితర కాలనీలకు చెందిన ప్రతినిధులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి శుభాభినందనలు తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : అజాహరుద్దీన్



- జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ నియో జక వర్గం నేత మహ్మద్ అజహరుద్దీన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

తాను ఓడిపోయినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో నియోజకవర్గం లోని కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు మరింత ఉత్సాహంగా ఉం డాల్సిన అవసరం ఉందని జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ నియో జక వర్గం నేత మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. మం గళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజక వర్గ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ వారి తరపున నిలబడతానన్నారు .తాను నియోజక వర్గానికి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజలు తనపై ఎంతో ప్రేమను, ఆదరాభిమానాలను చూపారన్నారు. నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన మాగంటి గోపినాథ్‌కు శు భాకాంక్షలు తెలిపారు. ఒక వైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చినా తాను ఓడిపోవడం బాధగా ఉందని అన్నా రు. రాష్ట్రంలో తమ ప్రభుత్వమే ఉన్నందున ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. తనపై నమ్మకం ఉంచి జూబ్లీహిల్స్ నియోజక వర్గ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి, రాహుల్‌కి, ప్రియాంకకి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే లాస్య నందితకు సన్మానాల వెల్లువ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే లాస్య నందితకు స్థానికులు అభిమానులు సన్మా నాలు చేశారు. మంగళవారం అభిమానులు కార్యకర్తలు కార్ఖానాలోని ఆమె నివాసంలో శాలువాలు కప్పి, మిఠా యిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ పార్టీ శ్రేణుల సమష్టి కృషితోనే తాను భారీ మెజార్టీతో విజయం సాధించానని ఎమ్మెల్యేలాస్యందిత తెలిపారు. తనకు అపూర్వ విజ యాన్ని కట్టబెట్టిన ప్రజలకు అన్ని విధాల అండగా ఉం టానని భరోసా ఇచ్చారు. ప్రజలకు మరింత సేవచేసి, తన తండ్రి సాయన్న పేరు నిలబెడతా నన్నారు. బోర్డు మాజీ సభ్యులు భాగ్యశ్రీ శ్యాం కుమా ర్, సీనియర్ నాయకులు శ్యాంకుమార్, మహిళా నేతలు విజయలక్ష్మి, మనీషా, ఈశ్వ రమ్మ, నాగ భార్గవితో పాటు శివ నారాయణ్ శర్మ, పలు వార్డులకు చెందిన సీనియర్ నాయ కులు, యువ నాయ కులు, ఆలయ కమిటీల సభ్యు లు, పార్టీ అనుబంధ సం ఘాల సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు బిడ్డకు పట్టాభిషేకం

- తెలంగాణ రాష్ట్ర సీఎంగా రేవంత్‌రెడ్డి పేరు ఖరారు
- జడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ..
- రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు
- విద్యార్థి దశ నుంచే దూకుడు తనం
- వేగంగా పై పైకి ఎదిగిన నేత
- ఎన్నో ఒడిదుడుకులు.. మరెన్నో ఆటంకాలు దాటుకుంటూ ముందుకు
- వాక్చాతుర్యంతో యువత అట్రాక్షన్
- క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోకి..
- సవాళ్ల మధ్య టీపీసీసీ బాధ్యతలు
- పక్క ప్రణాళికతో ప్రజల్లోకి జీవన్మరణంతో ఉన్న కాంగ్రెస్‌కు ఊపిరి
- తన రాజకీయ చరిష్మతో కాంగ్రెస్ చరిత్రను మార్చిన ఘనత
- సామాన్యుడు సైతం చరిత్రను సృష్టించగలడని నిరూపణ
- రాజకీయాల్లోకి వచ్చే యువతకు స్ఫూర్తి



నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సామాన్యుడు తలచుకుంటే చరిత్రను తిరుగరాయగలడు అన్నదానికి నిదర్శనం అతడు. కష్టపడితే ఫలితం దక్కుతుందని నిరూపించాడు. పక్కా వ్యూహాలు రచిస్తే శత్రువు ఎంతటి శక్తి వంతుడైనా కూల్చొచ్చని రుజువు చేసిన రాజకీయ చాణక్యుడు. ఎన్నో సవాళ్ల మధ్య టీపీసీసీ బాధ్యతలు చేపట్టి.. పాతాళంలో ఉన్న పార్టీకి ప్రాణం పోసిన భగీరథుడు. సంకల్ప బలం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని మరోసారి నిరూపించాడు. స్థానిక ప్రజా ప్రతినిధి నుంచి సీఎం స్థాయికి ఎదిగాడు. అతడే ఎనుముల రేవం త్‌రెడ్డి. రాష్ట్రంలో రెండు రోజులుగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యం కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి ఎవరు అనేదానిపై నిర్ణయం తీసుకుంది. భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రె డ్డిల సమక్షంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ రేవంత్‌రెడ్డి పేరును ముఖ్యమంత్రిగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ నెల 7న బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్‌రెడ్డిపై కథనం.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో రాష్ట్రంలో కాంగ్రెస్ కష్టాల ఊబిలోకి కురుకుపోయిన విషయం తెలిసిందే. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ కతం అనుకున్న సమయంలో టీపీసీసీ బాధ్య తలను ఆ పార్టీ అధిష్టానం రేవంత్‌రెడ్డికి అప్పగించింది. అయితే టీడీపీ నుంచి వచ్చిన రేవంత్‌రెడ్డికి ఎట్లా టీపీసీసీ బాధ్యతలు ఇస్తా రని.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున్న రేవంత్‌రెడ్డిని వ్యతిరే కించారు. ఎన్నో సవాళ్ల మధ్య టీపీసీసీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి.. గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టేందుకు పక్క ప్రణాళికలతో ముందుకు వెళ్లారు. అయితే టీపీసీసీ బాధ్యతలు తీసుకున్న సమయంలోనే దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు నియోజకవర్గాల్లో వచ్చిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం కావడంతో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అవకాశం లేదన్న నిర్ణయానికి ప్రజ లు వచ్చారు. ప్రజల ఆలోచనను మార్చే విధంగా.. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి తన వాక్చాతుర్యంతో ప్రజలను కాంగ్రెస్ వైపు ఆలోచించే దిశగా ప్రయత్నం చేసి విజయం సాధించారు. ప్రత్యర్థి పార్టీల ఎత్తుగ డలను పసిగట్టి వాటిని ఎక్కడిక్కడ చిత్తు చేసే వ్యూహాలతో ముం దుకు వెళ్లారు. ఇలాంటి సమయంలో ఎన్ని కేసులు ఎదురైనా జైలుకు సైతం వెళ్లి.. తనను నమ్ముకున్న వారికి ధైర్యం చెప్పుతూ తన లక్ష్యం కోసం ముందుకు సాగారు.

సాధారణ నాయకుడి నుంచి సీఎం

సాధారణ నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్తానాన్ని ప్రాంరంభించిన రేవంత్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధి నుంచి సీఎం దాకా ఎదిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏ రాజకీయ పార్టీ టికెట్ ఇవ్వకపోతే.. తన పట్టుదలతో తన లక్ష్యం నేరవేర్చుకోవడానికి పట్టు వీడువని విక్రమార్కుడిలా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి జడ్పీటీసీగా విజయం సాధించారు. అప్పటి నుంచి తాను అనుకున్న లక్ష్య సాధన కోసం ఎన్నీ కష్టాలు వచ్చినా వాటిని ఎదురించి తనకు తానే సాటిగా నిరూపించుకుంటూ రాజ కీయంగా ఎదిగారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి అక్కడ కూడా విజయం సాధించారు.

ఈ క్రమంలో రేవంత్ రాజకీయ చరిష్మను గమనించిన టీడీపీ అధినేత చంద్రబాబు టీడీపీలోకి ఆహ్వానించారు. 2009లో టీడీపీ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చింది. అయితే ఇక్కడ ఎన్నికలకు నోటిఫికేషన్ వారం రోజుల ముందు టికెట్ ఇచ్చిన ప్పటికీ.. నాన్ లోకల్ అభ్యర్థి అయినప్పటికీ.. తన రాజకీయ చరిష్మ తో ఆ ఎన్నికల్లో విజయం సాధించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికలు 2014లో కూడా రేవంత్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాల్లో భాగంగా 2017లో టీడీపీకి రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరారు. కాం గ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డి అధిష్టానం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్య తలు అప్పగించింది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన మార్కును చాటుకున్నారు. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో నిలిచి ఓటమి చెందారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు.

రాష్ట్రంలో టీపీసీసీ మార్పులో భాగంగా రేవంత్‌రెడ్డి పేరు తెర మీదికి వచ్చింది. అయితే కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేవం త్‌రెడ్డికి టీపీసీసీ ఇవ్వడానికి నిరాకరించారు. అయినా అధిష్టానం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ బాధ్యతలు అప్పగించడంలో వెనకడుగు వేయలేదు. 26 జూన్ 2021న టీపీసీసీ అధ్యక్షుడి బాధ్యతలు రేవంత్‌రెడ్డికి అప్పగించింది. రేవంత్ రెడ్డి 2021 జిల్లా 7న తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ వివరాలు ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈసా రి అసెంబ్లీ ఎన్నికలు 2023లో కొడంగల్, కామారెడ్డి నియో జకవర్గాల నుండి పోటీ చేశారు. 2023 ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని ఓడించి 30 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏ మంత్రి పదవీ చేయని రేవంత్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యాడు. కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం తర్వాత తెలంగాణలో చతికిల పడింది. వందల ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ తెలంగాణలో కనుమరుగవుతుందా పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్న సమయంలో కాంగ్రెస్‌పై ఉన్న అభిమానంతో కొంతమంది ప్రజలు గెలిపించారు. గెలిచినవారు ప్రజలకు హ్యాండ్ ఇచ్చి బీఆర్ఎస్‌లో చేరడంతో ప్రజల్లో కాంగ్రెస్‌పై పూర్తిగా నమ్మకం సన్నగిల్లింది. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో దూకుడును చూసిన అధిష్టానం రేవంత్‌రెడ్డికి ఫిదా అయ్యింది. దీంతో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు రేవంత్‌రెడ్డికి ఇచ్చారు. కాంగ్రెస్ కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో రేవంత్‌రెడ్డిని అధిష్టానం 2021 జూన్ 26న టీపీసీసీ అధ్యక్షులుగా నియమించింది. పీసీసీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి.. పక్కా ప్రణాళికలు పార్టీకి జీవం పోసి తెలంగాణలో కాంగ్రెస్ స్పీడ్ పెంచి.. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారు.

కుటుంబ నేపథ్యం :

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో 8 నవంబర్ 1969 సంవత్సరంలో రేవంత్ జన్మించారు. తండ్రి నరసింహారెడ్డి, తల్లి రామచంద్రమ్మ. కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి అన్న కూతురు గీతను వివాహం చేసుకున్నాడు. రేవంత్‌కు కూతురు ఉంది.

విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి..

మహబూబ్‌నగర్‌కు చెందిన రేవంత్ రెడ్డి చిన్ననాటి నుంచి రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచేవారు. డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేశారు. అప్పటి నుంచి రాజకీయాల్లో మక్కువతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధి నుంచి సీఎం స్థాయికి ఎదిగారు.

కొడంగల్‌లో సంబురాలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. 7వ తేదీన (గురువారం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దాంతో కోడంగల్‌లోని రేవంత్ రెడ్డి ఇంటి దగ్గరకు పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరుకొని టపాకాయలు పేల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని సంబురాలు జరుపుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గ్రామ గ్రామానా టపాకాయలు పేలుస్తూ, స్వీట్లు పంచుతూ డీజే పాటలతో నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.



సంక్షేమాలన్నీ ప్రజలకు అందించడమే లక్ష్యం

- కార్పొరేటర్ విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వ అందించే అన్ని సంక్షేమ పథకాలు ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీ. విజయ రెడ్డి తెలిపారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్‌లో నాయకులు కార్యకర్తలతో కలిసి సమావేశమైన ఆమె ప్రభుత్వం ఏర్పడ్డాక అందించే అన్ని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించేలా కృషి చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు నిస్వార్థంతో ప్రజలకు సేవలు అందించేలా పనిచేయాలని సూచిం చారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా బాధ్యత తీసుకోవా ల్సింది మనమేనని ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆమె తెలిపారు. అంతకు ముం దు ఆమె పద్మావతి కాలనీ (ఖైరతాబాద్ డివిజన్) లో కార్తీక మా సాన్ని పురస్కరించుకొని పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన రుద్రాభిషేకం మరియు వనభోజన





కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్, ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సురేఖ,ప్రభాకర్ రావు, మోహన్ రావు, పద్మజ,సరళ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో లేజర్ షో కార్యక్రమం పరిశీలన



- నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి
- డిపార్టుమెంట్ ఆఫ్ టూరిజం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ వి.విద్యావతి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో లేజర్ షో, లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ కార్యక్రమాన్ని ఇది వరకే ప్రారంభించారు. దానితో గత 8 నెలలుగా సదరు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం సేకరేటరీ డిపార్టుమెంట్ ఆఫ్ టూరిజం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ వి.విద్యావతి ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మి నారా యణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింత.గణేష్‌తో కలిసి పనులు పర్యవేక్షించారు. ఆర్ట్స్ కళాశాల ఎదుట ఉన్న కంట్రో ల్‌రూమ్‌లో ఉన్న సిస్టమ్‌లో ఓయూ అండ్ ఆర్ట్స్ కళాశాల ఏర్పాటు నుండి ఇప్పటి వరకు ప్రత్యేకంగా రూపొందించిన 20 నిమిషాల విజువల్స్‌ను తిలకించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆరుబయట జరుగుతున్న లైట్ అండ్ లేజర్ షో, వాయిస్ ఓవర్ పనులు పరిశీలించి పలు సూచనలు సలహాలు,మార్పులు చేర్పులను వివరించారు. పనులు వేగవంతం చేసి నెల ఆఖరి వరకు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీ నారాయణ, ప్రిన్సిపాల్ ప్రొ.చింత గణేష్, కంట్రోలర్ ప్రొ.రాములు,రాష్ట్ర టూరిజం అధికారులు పాల్గొన్నారు.

వెంగళరావునగర్ బస్తీవాడలో విద్యుత్ ప్రమాదం

నవతెలంగాణ- బేగంపేట

రాంగోపాల పేట్ డివిజన్ వెం గళరావునగర్ బస్తీ వాడలో విద్యుత్ ప్రమాదం చోటు చేసు కుంది. స్థాని కులు తెలిపిన వివ రాల ప్రకారం స్థానికంగా ఉంట న్న అంగన్వాడీ కేంద్ర ఉపా ధ్యాయురాలు రమ నివాసంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఆకస్మి కంగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన స్థానికులు మంటలను ఆర్పేశారు. సమా చారం అందిన వెంటనే స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరు కుని జరిగిన ఘట నను పరిశీలించి ఆస్తి నష్టాన్ని పరిశీలించి. వెంటనే ఆర్థిక సాయంగా రూ.25 వేల ను మహిళకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు నరేష్, సాగర్, స్వప్న., అశ్విని, నరేంద్ర పాల్, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు

- ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

అహంకారంతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని మేడ్చల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌రెడ్డి తెలం గాణ ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. మంగళవారం బోయినపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవినీతి పాలన ప్రజలు భరించారని, కేసీఆర్ ప్రజలను మోసం చేసుకుంటూ అధికారం అవినీతి పాలన కొనసాగించారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని, రేవంత్ రెడ్డి నాయ కత్వంలో కక్షపూరిత రాజకీయాలు చేయకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అభివృద్ధి సంక్షేమం పాలన చేపట్టి మం చి పేరు వచ్చేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. ఈ సందర్భంగా ఆయన నియో జకవర్గం లోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో ప్రజలకు అందుబాటులో ఉండేలాగా రెండు మూడు రోజులలో కాంగ్రెస్ పార్టీ కార్యా లయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజలు ఏ సమస్య అయినా కార్యాలయంలో తమ దృష్టికి తీసుకురావచ్చని వెల్లడిం చారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, ఆనంద్ రాహిని, పవన్ కుమార్, అరవింద్ గౌడ్, సేహెన్నా దినేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



మారడానికి ప్రయత్నించండి

ఈర్ష్య.. పతనానికి నాంది. ఎవరైనా బాగా ఉంటే చాలు ఈర్ష్య పడిపోతుంటారు కొందరు. అది కుదురుగా కూర్చొనివ్వదు. పని చేసుకోనివ్వదు అంతా చిరాకు. అంతులేని ప్రేమలో అంతు చిక్కకుండా దాగి ఉంటుంది ఈర్ష్య. ఇది లేనివారు ప్రపంచంలో చాలా తక్కువ. ప్రతి వారిలో ఏదో ఒక మూల ఎంతో కొంత మోతాదులో దాగి ఉంటుంది. మనిషిని ఇంతలా విచ్ఛినం చేస్తున్న ఈర్ష్యను తగ్గించుకోవడం ఎలా? నిపుణులు సలహాలు ఎంటో తెలుసుకుందాం.

❍ మన జీవితంలో చేదు అనుభవాలు, మధురానుభూతులు రెండూ ఉంటాయి. వీటిని ఓ సారి తులన్మాతకంగా విశ్లేషించుకోవాలి. జీవితంలో అన్నీ చేదు అనుభవాలే ఉండవు కొంతైనా మంచి సంఘటనలు ఉంటాయి. ఏదైనా మనం చూసే దృష్టిని బట్టే ఉంటుంది. ఓటములనే గుర్తుచేసుకుంటూ ఉంటే మనలో ప్రతికూల భావాల గురించే ఆలోచిస్తాం. అదే సానుకుల ధృక్పథాన్ని అలవరచుకున్నప్పుడు మనలోని ప్రతికూల భావాల్ని కొంతవరకు బ్యాలెన్స్ చేస్తాయి.



❍ ఇతరుల అలవాట్లను చూసినప్పుడు, వారి భావాలను విన్నప్పుడు ఈర్ష్య పుడుతోంది. అలాంటి భావన సమంజసమేనా అని కాస్త ఆలోచించాలి. ఆ ఆలోచనే మీలో మార్పునకు మొదటి మెట్టు. మనతో సాధ్యపడనిది ఇతరులకు సాధ్యమైనప్పుడు వారి పట్ల ఈర్ష్య కలుగుతుంది. ఈ విషయాన్ని ఓ సారి సరిగ్గా విశ్లేషించుకోవాలి. వాళ్ల దగ్గర ఉన్నది మీ దగ్గర లేదనో.. ఒకరికి కలిగిన మధురానుభూతి మీకు కలగలేదనో.. మీరు అభద్రతా భావానికి లోను కాకుండా జీవితంలో ఓ మంచి అనుభవాన్ని గుర్తుచేసుకోండి.

❍ మీతో పాటు అందరికీ తీపితో పాటు చేదు అనుభవాలు ఉంటాయనే విషయం అర్థం చేసుకోండి. వారు ఆ సమయంలో సంతోషంగా కనిపించవచ్చు కానీ అంతకు ముందు వారు ఓ చేదు అనుభవాన్ని ఎదుర్కో న్నారనే విషయాన్ని అర్థం చేసుకోండి. ప్రతికూలతలను అనుకూలంగా మార్చుకునేవారు జీవితంలో విజయం సాధించడంలో సఫలం అవుతారు.

❍ ఎవరిమీదైనా మనకు ఈర్ష్య ఇప్పటికే ఏర్పడిపోయిందేమో మనలోకి మనమే తరచి చూసుకోవాలి. ఉంటే అనుమానం లేకుండా ఈర్ష్యకు లోన య్యామనే విషయాన్ని ఒప్పుకోవాలి. దీంతో మీ లోపాన్ని మీరు గుర్తించినట్లు అవుతుంది. అప్పుడే దీన్నుంచి త్వరగా బయటపడేందుకు అవకాశం ఉంటుంది.

❍ ప్రపంచంలో ఎవరూ ఎవరి అధీనంలోనూ ఉండరని గ్రహించాలి. అది కుటుంబ సభ్యులైనా సరే.. ఎవరి వ్యక్తిత్వం వారికి ఉంటుందని ముందుగా గుర్తించాలి. ఆలోచనే కాదు.. ప్రయత్నం కూడా ముఖ్యం. ఇక మీలో ఉన్న ఈర్ష్యను పక్కకు పెట్టి మారడానికి ప్రయత్నించండి.

ఇట్ల చేద్దాం



స్విచ్‌లు, స్విచ్‌బోర్డులు నల్లబడి పోయి చిరాగ్గా ఉంటే... కిరోసిన్‌లో ముంచిన గుడ్డతో తుడిస్తే మళ్ళీ మెరుస్తాయి.



ఉషా ఓరాన్...
జార్ఖండ్‌లోని లోహర్దగా జిల్లాలోని ఖఖ్‌పర్తా గ్రామానికి చెందిన సాధారణ గృహిణి. తన కుటుంబ సభ్యులతో తప్ప ఇతరులతో మాట్లాడే ధైర్యంగానీ, ఆత్మవిశ్వాసంగానీ లేని ఓ మహిళ. అలాంటి ఆమె ఇప్పుడు వంట కోసం క్లీనర్ ఇంధనాలను ఉపయోగించాలని అవగాహన కల్పిస్తుంది. మహిళలు ఆర్థికంగా బలపడేందుకు కూడా ఇది సహాయం చేస్తుందని చెబుతుంది. ఫలితంగా కట్టెలపొయ్యికి బదులు వంట సిలిండర్ ఉపయోగించవచ్చని అంటుంది. క్లీన్ కిచెన్ చాంపియన్‌గా నిలిచింది. ఓ గృహిణిగా ఉన్న ఆమె నాయకురాలి స్థాయికి ఎలా ఎదిగిందో తెలుసుకుందాం...



క్లీన్ కిచెన్ చాంపియన్



సాంప్రదాయ బయోమాస్ పొయ్యిలు మహిళల ఆరోగ్యానికి ఎంత హానికరమో అందరికీ తెలుసు. అందుకే జార్ఖండ్‌లోని లోహర్‌దగా జిల్లాలోని ఖఖ్‌పర్తా గ్రామానికి చెందిన ఉషా ఒరాన్ శుభ్రమైన వంట పొయ్యిని ఉపయోగించాలని సూచిస్తున్నారు. 'కొంత మేర చదువుకున్నప్పటికీ నా జీవితం నా ఇంటి నాలుగు గోడలకే పరిమితమైంది. చాలా కాలం నా ముగ్గురు కొడుకుల సంరక్షణ, ఇంటి పనులతోనే నా రోజులు గడిపాను. డిసెంబర్ 2021లో నేను జార్ఖండ్‌లోని స్టేట్ లైవ్లీహుడ్ ప్రమోషన్ సొసైటీ అనే ఓ ఎన్‌జీఓ నిర్వహించిన వాతావరణ మార్పుపై ఒక కార్యక్రమానికి హాజరయ్యాను. అదే నా జీవితాన్ని మార్చేసింది.

సిలెండర్ కొనే శక్తి లేక

మొదటి సారి ఒక వేదిక నుండి నా ఆలోచనలను పంచుకునే అవకాశం నాకు లభించింది. అందరి ముందు మాట్లాడటం చాలా సంతోషాన్ని కలిగించింది. ఎందుకంటే నా కుటుంబంతో కాకుండా ఇతరులతో మాట్లాడే విశ్వాసం నాకు అప్పటి వరకు లేదు. చాలా మంది స్త్రీల వలె గ్రామంలో నేను కూడా వంట చేయడానికి చుల్హా (ఇటుక పొయ్యి) ఉపయోగిస్తున్నాను. ఎందుకంటే ఈ చుల్హా చాలా సులభంగా అందుబాటులో ఉంటుంది. ఎల్‌పీజీ సిలిండర్ కొనాలంటే ఖర్చుతో కూడుకున్న పని. ఈ చుల్హా వాడడం వల్ల మహిళల ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో ఈ కార్యక్రమంలో నేను తెలుసుకున్నాను. ఈ సమస్య ముఖ్యమైనదని నేను గ్రహించాను. అందువల్ల జిల్లాలో గృహాల మధ్య ఇంధన వినియోగాన్ని, మహిళలు స్వచ్ఛమైన ఇంధనాలకు ఎందుకు మారడం లేదో అర్థం చేసుకోవడానికి నేను ఒక సర్వేలో పాల్గొన్నాను.

శుభ్రమైన వంట కోసం

నేను యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ద్వారా నిధులు సమకూర్చుకుని అసర్, హోప్ ద్వారా అమలు చేయబడిన క్లీనర్ ఎయిర్ బెటర్ హెల్త్ ప్రాజెక్ట్‌లో 'పర్ధానా' (ఓరాన్ భాషలో 'ముందుకు వెళ్లడం' అని అర్థం) దీదీగా పని చేయడం ప్రారంభించాను. మహిళలతో మాట్లాడినప్పుడు వారు ఎల్‌పీజీ సిలిండర్ కొనే ఆర్థిక స్థోమత లేకనే చుల్హాను ఉపయోగిస్తున్నారని నాకు అర్థమైంది. అదే మహిళలు ఎక్కువ సంపాదించ గలిగితే, వారు శుభ్రమైన వంటకు ప్రాధాన్యం ఇవ్వడానికి వారి కుటుంబ సభ్యులను ఒప్పించగలరని వారికి అర్థమయ్యేలా చెప్పాను.

అందరూ మారిపోతున్నారు

జూన్ 2022లో పందుల పెంపకం ప్రారంభించడానికి ఇద్దరు మహిళలకు రుణం పొందేందుకు సహాయం చేశాను. వారు రెండు పందిపిల్లలను కొనుగోలు చేశారు. స్థానికంగా లభించే మట్టి వంటి పదార్థాలను ఉపయోగించి షెల్టర్‌ను నిర్మించారు. పందుల పెంపకం ద్వారా వచ్చిన సంపాదనతో వారు ఎల్‌పీజీ సిలిండర్‌ను కొనుగోలు చేశారు. ఇప్పుడు వంట చేయడం కోసం బయోమాస్ చుల్హా నుండి అందరూ మారిపోతున్నారు. ప్రస్తుతం నేను రాంపూర్, తిగ్రా, బాఘా, భట్‌ఖిజ్రీ అనే నాలుగు పంచాయితీలను కవర్ చేస్తున్నాను.

కొత్త జీవనోపాధి ద్వారా

నాలుగు గ్రామాల్లో 28 స్వయం సహాయక బృందాలు, 374 మంది మహిళలు ఉన్నారు. నేను వారి జీవనోపాధిని, శుభ్రమైన వంటను ట్రాక్ చేయడానికి, మహిళలతో క్రమం తప్పకుండా సన్నిహితంగా ఉంటాను. నేను నా చుల్హాను ఉపయోగించడం మానేశాను. పూర్తిగా ఎల్‌పీజీకి మారాను. నాలాగే నెమ్మదిగా చాలా మంది మహిళలు మారడం ఇప్పుడు చూస్తున్నా. కొత్త జీవనోపాధి ద్వారా వచ్చే ఆదాయానికి వారు ధన్యవాదాలు చెబుతున్నారు. ప్రతి మహిళ కూడా స్వచ్ఛమైన గాలిని పీల్చుకోగలదని, ఆర్థికంగా కూడా స్వాతంత్ర్యం పొందగలదని నేను ఆశిస్తున్నాను' అంటూ ఆమె తన మాటలు ముగించింది.



ప్రతి రోజూ చుల్హా పొగను పీల్చే నాలాంటి వందలాది మంది మహిళల జీవితాన్ని సులభతరం చేయడమే నా లక్ష్యం. సాధారణ సాధనాలను ఉపయోగించి నా సమాజంలోని మహిళలకు అవగాహన సెషన్‌లను నిర్వహించడం ప్రారంభించాను. సంఘంలో చురుగ్గా ఉండటం తోనే నేను అధ్యక్షురాలిని అయ్యాను.

అవగాహన సెషన్‌లు

జెఎస్‌ఎల్‌పీఎస్ పరిధిలోని క్లస్టర్‌ల ద్వారా జీవనోపాధి ఎంపికలను చర్చించడానికి సమావేశాలను నిర్వహించాను. వివిధ జీవనోపాధి పథకాలు, ప్రభుత్వ సామాజిక భద్రతా ప్రయోజనాలతో మహిళలను అనుసంధానం చేయడం ప్రారంభించాను. పశుపోషణ వంటి చిన్న వ్యాపారాలను స్థాపించడంలో వారికి సహాయపడ్డాను.



సవరణలు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

పొందే వారసుడి ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లోపిస్తుందని, రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎన్డీఏ ప్రభుత్వం తనకు ఇష్టమైన వ్యక్తిని ఆ పదవిలో కూర్చోబెట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్‌ను, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర కమిషనర్లను నియమించే ఎంపిక కమిటీకి ప్రధాని ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. ప్రతిపక్ష నేత, ప్రధాని నియమించే క్యాబినెట్ మంత్రి సభ్యుడిగా ఉంటారు. గతంలో ఈ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉండేవారు. ఆయనను కమిటీ నుండి తప్పిస్తూ కేంద్రం బిల్లు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో బిల్లుకు ఆమోదం లభిస్తే కమిషన్ స్వతంత్రతపై అనుమానాలు రేకెత్తుతాయని ఆ లేఖలో తెలియజేశారు.

'గత అనుభవాల దృష్ట్యా పెద్దగా చర్చ జరపకుండానే ఈ బిల్లును ఆమోదించే అవకాశం ఉంది. రాజకీయ పార్టీలను సంప్రదించకుండానే ప్రభుత్వం ఈ బిల్లును హడావిడిగా ప్రవేశపెట్టింది. ప్రజల్లో కూడా దీనిపై విస్తృత చర్చ జరగలేదు. సుప్రీంకోర్టు మార్చి 2న ఇచ్చిన ఆదేశాల మేరకు కమిషన్ సభ్యుల ఎంపిక ప్రక్రియను పారదర్శకతతో చేపట్టాల్సి ఉంటుంది. న్యాయస్థానం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా బిల్లును రూపొందించాల్సి ఉంటుంది. అయితే సుప్రీంకోర్టు సూచనలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టింది. ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ఎన్నికలను స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా నిర్వహించాల్సి ఉంది. అయితే తాజా బిల్లులోని పలు నిబంధనలు ఈ విషయాన్ని విస్మరించాయి. ఈ నేపథ్యంలో కమిషన్ సమగ్రతను కాపాడాలంటే కొన్ని చట్టపరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తిని చేర్చాలి. ఈసీ సభ్యుడికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదా కల్పించాలి. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించేందుకు అనుసరించే పద్ధతులనే ఎన్నికల కమిషనర్ల కూడా వర్తింపజేయాలి. ఎంపిక కమిటీ ప్రొసీడింగ్స్‌ను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి' అని ఆ లేఖలో సూచించారు.

బహిరంగ లేఖపై అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (హైదరాబాద్) మాజీ ప్రిన్సిపాల్ ఈఏఎస్ శర్మ, ఐఐఎం అహ్మదాబాద్ మాజీ ప్రొఫెసర్ జగదీప్ ఎస్ ఛోకర్, మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ నేత అరుణా రాయ్, జేఎన్‌యూ ప్రొఫెసర్ ఎమరిటస్ ప్రభాత్ పట్నాయక్, ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు ఎస్‌పీ శుక్లా తదితరులు సంతకాలు చేశారు.

బడా పరిశ్రమలకే బ్యాంక్ రుణాల మాఫీ

(మొదటిపేజీ తరువాయి)

ఇతర ఛార్జీల రూపంలో బ్యాంకులు రూ.5,309.80 కోట్లు వసూలు చేశాయని ఆర్‌బీఐ సమాచారాన్ని ఉటంకిస్తూ మంత్రి తెలియజేశారు.

కాగా సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన వివరాల ప్రకారం ఆర్‌బీఐ సమాచారం మేరకు 2012-13 నుండి బ్యాంకులు రూ.15,31,453 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక తెలిపింది. గత మూడు సంవత్సరాల కాలంలో బ్యాంకులు రూ.5.87 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేయగా అందులో కేవలం రూ.1.09 లక్షల కోట్లు మాత్రమే రాబట్టగలిగాయి. అంటే రద్దు చేసిన రుణాలలో ఇది 18.60% అన్న మాట. పన్ను ఎగవేతదారులతో రాజీ కుదుర్చుకోవాలని ఆర్‌బీఐ చేసిన సూచనను బ్యాంకులు వ్యతిరేకించాయి.

కస్టమ్స్ హౌజ్‌కు భూమిపూజ

నవతెలంగాణ - హైదరాబాద్

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సమీపంలోని మామిడిపల్లిలో హైదరాబాద్ కస్టమ్స్ హౌస్‌కు మంగళవారం భూమి పూజ జరిగింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) మెంబర్ వివేక్ రంజన్ భూమి పూజ చేశారు. హైదరాబాద్ కస్టమ్స్ సెంట్రల్ జీఎస్టీ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్ ఇతర ఆఫీసర్లు పాల్గొన్నారు. రూ.44 కోట్ల వ్యయంతో నాలుగు అంతస్తులతో కొత్త భవనం 2025 నాటికి పూర్తి అవుతుంది.

అసెంబ్లీలో కమ్యూనిస్టుల గొంతుకనవుతా

(మొదటిపేజీ తరువాయి)

పరంపర కొనసాగిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు నిర్బంధం ఉన్నా స్వేచ్ఛ ఉండేదని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక ఈ పదేండ్లలో స్వేచ్ఛ లేదన్నారు. బాధను కూడా వ్యక్తం చేయలేని పరిస్థితి ఉందనీ, ఊపిరి ఆడనివ్వకుండా నిర్బంధాలతో ఉండేదని అన్నారు. ఆందోళనకు దిగితే ముందస్తు అరెస్టులు జరిగేవనీ, బంగారు తెలంగాణ అంటూ బీఆర్‌ఎస్ ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. అధికారం శాశ్వతమనుకుని నిర్బాంధాలకు పాల్పడితే ప్రజలు సహించబోరనీ, తిప్పికొడతారనే విషయాన్ని ఈ ఎన్నికల్లో నిరూపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించారని చెప్పారు. ఎన్నికల పొత్తు అంశంలో తమ పట్ల సీపీఐ(ఎం) హుందాగా వ్యవహారించిందనీ, ఆ పార్టీ నాయకులు తమ విజయానికి బాగా కష్టపడ్డారని కూనంనేని అన్నారు. సీపీఐ(ఎం) పోటీచేసిన 19 స్థానాలతోపాటు కొత్తగూడెంలో సీపీఐ విజయం కోసం కృషి చేశారని వివరించారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించినందుకు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్), టీడీపీ, టీజేఎస్, వైఎస్‌ఆర్‌టీపీ, ప్రగతిశీల శక్తులకు, ఓటర్లకు కృతజతలు చెప్పారు. తనను పోటీ చేసే అవకాశం కల్పించిన తమ పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీకి ధన్యవాదాలు ప్రకటించారు.

పర్యాటక భవనం అగ్నిప్రమాదంపై న్యాయవిచారణ జరపాలి : నారాయణ

మంత్రివర్గంలో చేరాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిస్తే ఆలోచన చేసి పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. పర్యాటక శాఖ పరిపాలన భవనం అగ్నిప్రమాదంపైన న్యాయవిచారణ జరపాలనీ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో వందల కోట్ల రూపాయల దుర్వినియోగం బయటపడుతుందని భావించి విలువైన దస్త్రాలను పర్యాటక శాఖ ఎండీ, మంత్రి తగులబెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందరినీ కలుపుకుని, విశాల దృక్పథంతో ముందుకెళ్తే, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ వంటి వాతావరణం ఉండబోదని స్పష్టం చేశారు. ఇండియా కూటమి బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటినర్సింహా తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల వివాదంపై భేటీ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఈ సమావేశం నిర్వహించాల్సి ఉంది. ఢిల్లీ నుంచి కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ నేతృత్వంలో ఈ సమావేశం జరుగుతుందని తొలుత ప్రకటించారు.

అయితే తెలుగు రాష్ట్రాలను మిచౌంగ్ తుపాను కుదిపేస్తుండడంతో అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో తలమునకలైంది. ఈ పరిస్థితుల్లో సమావేశం నిర్వహించడం సబబు కాదని భావించిన కేంద్ర జలశక్తి వాయిదా నిర్ణయం తీసుకుంది. 8న సమావేశం నిర్వహించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

రోడ్డు ప్రమాద ఘటనపై హైకోర్టు తీర్పు

నవతెలంగాణ - హైదరాబాద్

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ నిర్లక్ష్యం ఉందని చెప్పి అతని పక్క సీటులో ఉన్న వ్యక్తి మరణిస్తే బీమా పరిహారం తగ్గించడం చెల్లదని హైకోర్టు తీర్పు చెప్పింది. మృతుడి కుటుంబానికి పరిహారం రూ.29 లక్షల్లో సగమే చెల్లించాలని మోటారు ప్రమాదాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ ఆదేశాలు ఇచ్చింది. ఆ ఉత్తర్వులను మృతుడి భార్య మరొకరు వేసిన పిటిషన్లను మంగళవారం జస్టిస్ పి శ్యాంకోశీ, జస్టిస్ ఎన్ తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. మొత్తం పరిహారానికి 2013 నుంచి వడ్డీతో సహా చెల్లించాలని న్యూఇండియా బీమా కంపెనీని ఆదేశించింది. 2013లో మచిలీపట్నం నుంచి హైదరాబాద్ వస్తుండగా రోడ్డు పక్కన వాహనాన్ని ఢీకొనడంతో డ్రైవర్ పక్క సీటులోని ప్రయాణీకుడు సుబ్బారావు అనే వ్యక్తి మరణించారు.

అతని కుటుంబానికి రూ.29 లక్షలు బీమా చెల్లించాలనే నిర్ణయంపై ట్రిబ్యునల్, ప్రమాదానికి ఇరుపక్షాల నిర్లక్ష్యం ఉందని చెప్పి ఆ మొత్తాన్ని సగానికి తగ్గించింది. ఈ ఉత్తర్వులను మృతుడు సుబ్బారావు భార్య మెదక్‌కు చెందిన ఎ సత్యవతి మరొకరు హైకోర్టులో సవాల్ చేశారు. రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాన్ని కారు ఢీకొందనీ, ఈ ప్రమాదానికి డ్రైవర్ పక్క సీటులో ఉన్న వ్యక్తి బాధ్యత ఎలా వహిస్తారని ప్రశ్నించిన హైకోర్టు పై విధంగా బీమా కంపెనీకి ఆదేశాలు ఇచ్చింది.

నకిలీ మందుల గుట్టురట్టు

(మొదటిపేజీ తరువాయి)

క్యాన్సర్ నివారణ మందులను స్వాధీన పర్చుకున్నామని డ్రగ్స్ కంట్రోల్ విభాగం డైరెక్టర్ జనరల్ వీ.బీ. కమలాసన్ రెడ్డి వెల్లడించారు. ఆస్ట్రిక హెల్త్ కేర్ అనే కంపెనీ క్యాన్సర్ నివారణ కు ఉపయోగించే మందులకు సంబంధించి నకిలీ మందులను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం అందడంతో ఈ నెల 2న డ్రగ్స్ కంట్రోల్ విభాగానికి చెందిన విజిలెన్స్ ప్రత్యేక బృందాలు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించాయి. ఈ నకిలీ మందుల చలామణికి సంబంధించిన ఇన్వాయిస్‌ల ద్వారా పోస్టల్ శాఖ ద్వారా కంపెనీ చిరునామా కోసం ఆల్వాల్‌లో వెతకగా అది తప్పుడు చిరునామాగా నిర్ధారణ అయింది. అనంతరం, ఐడీఏ చర్లపల్లి, నాచారం, మేడ్చల్‌లోని వివిధ కొరియర్ కార్యాలయాలను తనిఖీ చేసి ఆస్ట్రికా హెల్త్ కేర్ ద్వారా పంపిణీ అయిన వాటిని తనిఖీ చేశారు. డ్రగ్స్ కంట్రోల్ విభాగానికి చెందిన విజిలెన్స్ ప్రత్యేక బృందం కీసరలోని ఆస్ట్రికా హెల్త్ కేర్ సంస్థపై దాడులు నిర్వహించింది.

'ఆస్ట్రికా హెల్త్‌కేర్' ప్రాంగణం నుంచి నకిలీ డ్రగ్ స్టాక్ డెలివరీ చేస్తున్న కొరియర్ బాయ్‌ని డీసీఏ అధికారులు గుర్తించారు. మచ్చ బొల్లారం వద్ద మూడు షట్టర్లలో ఈ నకిలీ మందులు నిల్వ చేసి ఉన్నాయి. డిసెంబర్ 4న ఈ నకిలీ మందుల తయారీ లొకేషన్ పై దాడి చేసి రూ.4.35 కోట్ల విలువైన 36 రకాల క్యాన్సర్ నివారణ మందులు, ఇతర మందులను స్వాధీనం చేసుకున్నారు. మందుల లేబుల్స్ ఉనికిలో లేని కంపెనీ 'ఆస్ట్రా జెనెరిక్స్ ప్రయివేటులిమిటెడ్' వివరాలను కలిగి ఉన్నాయి. ఇవి 2021జూలైలో వీరి లైసెన్సులు ఇప్పటికే రద్దు చేయబడ్డాయి, కానీ తయారీ స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌పై తేదీ మార్చి-2023 పేరుతో పేర్కొనడం గమనార్హం.

వీటితో వినాశనకర పరిణామాలు....

నకిలీ మందులు ప్రజారోగ్యానికి ముప్పు కలిగించడమే కాకుండా రోగికి కాలక్రమేణా, వినాశకరమైన పరిణామాలను సృష్టిస్తుందని కమల హసన్ రెడ్డి తెలిపారు. ఈ నకిలీ క్యాన్సర్ మందులకు సంబంధించిన రహస్య కార్యకలాపాలను గుర్తించి, స్వాధీనం చేసుకోవడం రాష్ట్రంలోనే అతిపెద్ద ఘటన అని వెల్లడించారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడు ఆస్ట్రికా హెల్త్‌కేర్ డైరెక్టర్ కె. సతీష్ రెడ్డి పరారీలో ఉన్నాడనీ, అతన్ని వెతుకుతున్నామని తెలిపారు.

ప్రత్యేక బృందంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ పి. రాము నేతృత్వంలో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు జి. శ్రీకాంత్, కె. అన్వేష్, ఎం. చంద్రశేఖర్, వి.అజయ్, ఎస్.వినయ్ సుష్మీ నగరంలోని పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారని ఆయన వెల్లడించారు.

పట్టుబడిన డ్రగ్స్‌లో కింది కంపెనీల పేర్లు

1) ఆస్ట్రా జెనరిక్స్ ప్రయివేటు లిమిటెడ్, తెలంగాణ
2) ఆస్ట్రికా హెల్త్‌కేర్ ప్రయివేటు లిమిటెడ్, తెలంగాణ
3) మీడియన్ బయోటెక్ ప్రయివేటు లిమిటెడ్, హిమాచల్ ప్రదేశ్
4) అలయన్స్ బయోటెక్, హిమాచల్ ప్రదేశ్
5) సన్‌వెట్ హెల్త్‌కేర్, హిమాచల్ ప్రదేశ్,
6) సాలస్ ఫార్మాస్యూటికల్స్, హిమాచల్ ప్రదేశ్
7) డీఎం ఫార్మా ప్రయివేటు లిమిటెడ్, హిమాచల్ ప్రదేశ్
8) సేఫ్ పేరెంటరల్స్ ప్రయివేటు లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్
9) బ్లెస్ ఫార్మా ఇండియా ప్రయివేటు లిమిటెడ్ , తెలంగాణ

ముంచిన మిగ్జామ్

(మొదటిపేజీ తరువాయి)



అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తుఫాన్ తీరం దాటినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏడు జిల్లాల్లోని 58 మండలాలపై మిగ్జామ్ తీవ్ర ప్రభావం చూపింది. పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. పలు చోట్ల రోడ్లకు, కాలువలకు తేడా తెలియని పరిస్థితి ఏర్పడింది. వేలాది ఎకరాలు నీట మునిగాయి. పశ్చిమగోదావరి, నెల్లూరు, గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. తిరుపతితో పాటు రాయలసీమలోని మరికొన్ని జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు, ఈదురుగాలుల ధాటికి వరి, పొగాకు, పసుపు, అరటి పంటలు దెబ్బతిన్నాయి. అనేక చోట్ల పంట చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈదురుగాలుల ప్రభావంతో రాష్ట్రంలోని పలుచోట్ల విద్యుత్ స్థంబాలు, భారీ చెట్లు నెలకొరిగాయి. వీటిని తొలగించడానికి అధికారయంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 211 పునరావాస కేంద్రాలకు 15173 మందిని తరలించారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. 18973 ఆహార ప్యాకెట్లు సరఫరా చేశారు. 80 చోట్ల వైద్య శిబిరాలు పెట్టారు. ముందు జాగ్రత్త చర్యగా నెల్లూరులో నాలుగు, బాపట్లలో మూడు, కృష్ణాలో రెండు, తిరుపతి, ప్రకాశంలో ఒక్కో బృందాలతోపాటు మొత్తం ఆరు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఆరు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను ఏర్పాటు చేశారు.

తుఫాను ప్రభావంతో రోజంతా వర్షం

(మొదటిపేజీ తరువాయి)

సెలవు ప్రకటించారు. హాస్టల్స్ విద్యార్థులను వసతిగృహాలకే పరిమితం చేశారు. మిగ్జామ్ తుఫాను కారణంగా పంటలకు తీరని నష్టం జరుగుతోంది. చేలలోకి వర్షపు నీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయి. కోసి మెదలుగా పెట్టిన వరి పనలు నీళ్లలో నానుతున్నాయి. కోతకు వచ్చిన వరి ఈదురుగాలులకు నేలకొరిగింది. పింజల్లో నుంచి పత్తి నేలపాలవుతోంది. తుపాను తాకిడితో మిర్చి తోటలు కూడా దెబ్బతింటున్నట్టు రైతులు వాపోతున్నారు. ఇప్పటికే మిరపకు గుబ్బ తెగులుతో దిగులుగా ఉన్న రైతాంగం ఈ వానలతో మరింతగా ఆందోళన చెందుతున్నారు. చీడపీడల వ్యాప్తి మరింత ఉధృతం అవుతుందని ఆవేదన చెందుతున్నారు. తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి నష్టం వాటిల్లకుండా సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఇరుజిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక అలా, సీపీ విష్ణు ఎస్ వారియర్, ఎస్పీ వినీత్‌కు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు సైతం అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

మిగ్జామ్ తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కూడా పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నంబర్ 1077 లేదా 9063211298కు ఫోన్ చేయాల్సిందిగా సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం వారైతే 08744241950, భద్రాచలం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేయాల్సిందిగా ఆ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు మధిర, సత్తుపల్లిలో ఒక్కొక్కటి 8 మందికి సరిపోయే బోట్లను సైతం ఏర్పాటు చేశారు. మధిరలో లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగా పునరావాస కేంద్రానికి తరలించాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారు. అధికారులు, సిబ్బంది ఫోన్‌కు అందుబాటులో ఉండాలన్నారు. ఈ మేరకు అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉరుములు, మెరుపులతో పిడుగులు పడే అవకాశం ఉన్న దృష్ట్యా రైతులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లొద్దని కోరారు. కాగా, నేడు, రేపు కూడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ నివేదిక నేపథ్యంలో వర్షపాతం మరింతగా పెరిగే అవకాశం ఉంది.

బీజేపీ కంటే కాంగ్రెస్‌కే అధిక ఓట్లు

ఐదు రాష్ట్రాల్లో రెండు రాష్ట్రాలు చేజారినా.. ఓటరు ఆదరణ



న్యూఢిల్లీ: సెమీఫైనల్‌గా భావించిన ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల సరళిని పరిశీలిస్తే.. కాంగ్రెస్‌కు కీలకమైన రెండు పెద్ద రాష్ట్రాలు చేజారినా.. బీజేపీ కంటే కాంగ్రెస్‌కే ఎక్కువ ఓట్లు పడ్డాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ , మిజోరంలలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించగా... మూడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి కిందామీదా పడుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మెజారిటీ మార్కును దాటేసింది. రేవంత్ రెడ్డి సీఎంగా ఎంపిక సైతం పూర్తయింది. మరోవైపు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లు కాంగ్రెస్ హస్తం నుంచి చేజారినా.. కాంగ్రెస్ సీట్లు తగ్గినా ఓట్ల శాతంలో పెద్దగా మార్పు లేదు. బీజేపీ తమ ఓటర్ల సంఖ్యను పెంచుకోవడంలో విజయం సాధించామన్న విశ్వాసం ఆ పార్టీలో కనిపిస్తోంది. అయితే మొత్తం ఐదు రాష్ట్రాల ఓట్లను పరిశీలిస్తే.. బీజేపీ కంటే కాంగ్రెస్‌కే ఎక్కువ ఓట్లు వచ్చినట్టు తేలింది.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు

మధ్యప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కంటే బీజేపీకి దాదాపు 35 లక్షల ఓట్లు ఎక్కువ వచ్చాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఈ దూరం కాస్త తక్కువ. ఇక్కడ కాంగ్రెస్ కంటే బీజేపీకి 6 లక్షలా 32 వేల ఓట్లు ఎక్కువ వచ్చాయి. రాజస్థాన్‌లో కూడా ఓట్ల తేడా పెద్దగా లేదు. ఇక్కడ బీజేపీకి 8 లక్షలా 56 వేల ఓట్లు అధికంగా వచ్చాయి. అయితే తెలంగాణ, మిజోరంలను పరిశీలిస్తే కాంగ్రెస్ ముందుంది.

తెలంగాణలో బీజేపీ కంటే కాంగ్రెస్‌కు 59 లక్షలా 78 వేల ఓట్లు ఎక్కువ వచ్చాయి. మిజోరంలో బీజేపీ కంటే కాంగ్రెస్‌కు లక్షా 10 వేల ఓట్లు ఎక్కువ వచ్చాయి. మొత్తం ఐదు రాష్ట్రాల పూర్తి చిత్రాన్ని పరిశీలిస్తే, బీజేపీ కంటే కాంగ్రెస్‌కు 10 లక్షలా 55 వేల ఓట్లు ఎక్కువ వచ్చాయి. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రదర్శన బాగానే ఉన్నది.అయితే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఓట్ల తేడా పెద్దగా లేదు.

సీట్ల సంఖ్యలో భారీ వ్యత్యాసం ఉన్న మాట వాస్తవమే. కాంగ్రెస్ రెండు రాష్ట్రాలను కోల్పోయినప్పటికీ, దాని ఓటర్ల సంఖ్య ఇప్పటికీ బీజేపీకి సవాలుగా మారనుంది.

కాంగ్రెస్-బీజేపీకి వచ్చిన సీట్లు

మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 స్థానాలకు గానూ 163 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. కాంగ్రెస్‌కు 66 సీట్లు వచ్చాయి. కాగా భారత్ ఆదివాసీ పార్టీ ఖాతాలో ఒక సీటు చేరింది. రాజస్థాన్‌లో బీజేపీకి మెజారిటీ వచ్చింది. ఆ పార్టీకి 115 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ 69 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.

భారత్ ఆదివాసీ పార్టీకి 3 సీట్లు, బీఎస్పీకి 2 సీట్లు, ఆర్ఎల్‌డీ, ఆర్ఎల్‌టీపీకి ఒక్కో సీటు దక్కింది. స్వతంత్రులు 8 స్థానాల్లో విజయం సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు గాను 54 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ ఖాతాలో 35 సీట్లు వచ్చాయి. గోండ్వానా గంతంత్ర పార్టీ (జీజీపీ) ఒక స్థానాన్ని గెలుచుకుంది.


తెలంగాణలో కాంగ్రెస్ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. మొత్తం 119 సీట్లలో 64 సీట్లు పార్టీ ఖాతాలోకి వెళ్లాయి. బీఆర్ఎస్‌కు 39, బీజేపీకి 8, ఎంఐఎంకు 7, సీపీఐకి ఒక సీటు వచ్చాయి.

మిజోరంలో జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) ఇక్కడ అతిపెద్ద పార్టీగా అవతరించింది. జెడ్‌పీఎం 27, ఎంఎన్ఎఫ్ 10, బీజేపీ 2, కాంగ్రెస్ ఒక సీటు మాత్రమే గెలుచుకున్నాయి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి మించి కాంగ్రెస్‌కు ఓట్లు

రాష్ట్రం	బీజేపీ ఓట్లు	కాంగ్రెస్ ఓట్లు	ఎవరు ముందు
మధ్యప్రదేశ్	2,11,16197	17571582	బీజేపీ(+3544615)
రాజస్థాన్	7234968	6602586	బీజేపీ (+856840)
ఛత్తీస్‌గఢ్	16524787	15667947	బీజేపీ (+632382)
తెలంగాణ	3257511	9235792	కాంగ్రెస్(+5978281)
మిజోరం	35524	146113	కాంగ్రెస్ (+110589)
మొత్తం ఓట్లు	48168987	49224020	కాంగ్రెస్(+1055033)

చంద్ర కక్ష్య నుంచి భూకక్ష్యలోకి...



ప్రొపల్షన్ మాడ్యూల్ : ఇస్రో

న్యూఢిల్లీ : చంద్రయాన్ -3 ప్రొపల్షన్ మాడ్యూల్ కక్ష్యను విజయవంతంగా మార్చామని ఇస్రో మంగళవారం ప్రకటించింది. చంద్రుడి కక్ష్య లో ఉన్న మాడ్యూల్ ను భూకక్ష్యలోకి తీసుకొచ్చే అరుదైన ప్రయోగంలో విజయవంతమయ్యామని తెలిపింది. ఇందుకు గాను ఒక కక్ష్య పెంపు విన్యాసం, ఒక ట్రాన్స్-ఎర్త్ ఉత్తేజిత ప్రక్రియ వినియోగించినట్టు తెలిపింది. జియోస్టేషనరీ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీఒ) నుండి చివరి చంద్ర ధ్రువ వత్తాకార కక్ష్యకు ల్యాండర్ మాడ్యూల్‌ను మార్చడం మరియు ఉద్దేశించిన విధంగా విభజనను విజయవంతంగా సాధించడం ద్వారా ప్రొపల్షన్ మాడ్యూల్ (పీఎం) ప్రధాన లక్ష్యం నెరవేరిందని ఇస్రో వెల్లడించింది. విభజన తరువాత ఇస్రో పిఎం లోపల హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్ (ఎస్‌హెచ్‌ఎపిఇ) పెలోడ్ స్పెక్ట్రోపోలారి మెట్రీని నిర్వహించిందని ప్రకటించింది. వాస్తవానికి ఎంపీ మిషన్‌ను మూడు నెలల ఆపరేషన్ కోసం నిర్ణయించారు. ఒక నెల కంటే ఎక్కువ సమయం మాత్రమే పనిచేయడంతో 100 కిలోల ఇంధనం మిగిలిపోయిందని తెలిపింది. మిగులు ఇంధనాన్ని దష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో చంద్రయాన్ మిషన్‌ల కోసం అదనపు డేటాను సేకరించేందుకు మరియు భవిష్యత్ నమూనా రిటర్న్ మిషన్‌ల కార్యాచరణను రూపొందించేందుకు దీనిని వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 లోని విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన సంగతి తెలిసిందే.



క్వార్టర్స్‌కు తమిళనాడు

విజయ్ హజారే టోర్నీ

ముంబయి: విజయ్ హజారే టోర్నమెంట్ క్వార్టర్‌ఫైనల్లోకి తమిళనాడు జట్టు దసుకెళ్లింది. మంగళవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో తమిళనాడు జట్టు స్పిన్నర్ వరణ్ చక్రవర్తి(5/9) లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలింగ్‌తో చెలరేగడంతో నాగాలాండ్‌పై 10వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గ్రూప్-ఇలో నాగాలాండ్ జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి 19.4ఓవర్లలో 69పరుగులకే కుప్పకూలింది. వరుణ్ చక్రవర్తికి తోడు సాయి కిషోర్(3/21) బౌలింగ్‌లో రాణించారు. అనంతరం తమిళనాడు జట్టు 7.5ఓవర్లలో వికెట్లేమీ కోల్పోకుండా 73పరుగులు గెలిచింది. ఓపెనర్లు సాయి కిషోర్(37), నారాయణ జగీశన్(30) వికెట్ కోల్పోకుండా మ్యాచ్‌ను ముగించాడు. దీంతో గ్రూప్-ఇలో తమిళనాడు 20పాయిం ట్లతో నేరుగా క్వార్టర్స్‌కు చేరింది. నేటితో గ్రూప్ లీగ్ పోటీలు ముగియగా.. శనివారం బెంగాల్-గుజరాత్, కేరళ-మహారాష్ట్ర జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లతో క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌లు ఖరారు కానున్నాయి.

అరైజిత్ హ్యాట్రిక్

ప్రపంచకప్ జూనియర్ హాకీలో భారత్ బోణీ



కౌలాలంపూర్: ప్రపంచకప్ జూనియర్ హాకీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ బోణీ కొట్టింది. గ్రూప్-సిలో భాగంగా మంగళవారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో అరైజిత్‌సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగడంతో భారత్ 4-2గోల్స్ తేడాతో దక్షిణ కొరియాను చిత్తుచేసింది. అరైజిత్‌సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌కి తోడు అమన్‌దీప్ మరో గోల్ చేశాడు. అరైజిత్ 11, 16, 41వ ని.లో గోల్స్ కొట్టగా.. అమన్‌దీప్ 30వ ని.లో మరో గోల్ చేశాడు. ఇక కొరియా తరఫున లిమ్(38వ ని.), కిమ్ (45వ ని.)లో ఒక్కో గోల్ కొట్టారు. ఇదే గ్రూప్‌లో ఉన్న స్పెయిన్ జట్టు 7-0తో కెనడాను చిత్తుచేసింది. దీంతో ఈ గ్రూప్‌లో స్పెయిన్, ఇండియా మూడేసి పాయింట్లతో టాప్‌లో కొన సాగుతున్నాయి. ఇక గ్రూప్-ఏలో అర్జెంటీనా 1-0తో ఆస్ట్రేలియాను చిత్తుచేయగా.. గ్రూప్-బిలో జర్మనీ 5-3గోల్స్ తేడాతో దక్షిణాఫ్రికాపై, ఫ్రాన్స్ 3-1గోల్స్‌తో ఈజిప్ట్‌ను ఓడించాయి.

ద్వైపాక్షిక సిరీస్‌లకు హార్దిక్ పాండ్యాకు విశ్రాంతి?



ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. హార్దిక్ పూర్తి ఫిట్‌నెస్ సాధించకముందే.. హడావుడిగా ద్వైపాక్షిక సిరీస్‌లకు ఎంపిక చేయొద్దని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ, పాండ్యా గైర్హాజరీలో సూర్యకుమార్ యాదవ్‌నే కెప్టెన్‌గా కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ప్రపంచకప్ ఈవెంట్‌కు ముందు.. టీమిండియా ఇంకో రెండు టీ20 సిరీస్‌లు మాత్రమే ఆడనుంది. ఇప్పటికే సౌతాఫ్రికాతో సిరీస్‌కు సూర్య సారథ్యం వహించనున్నాడు. అఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌కు కూడా హార్దిక్‌ను పునరాగమనం చేయకుండా.. 18 వారాల పాటు అతడి కోసం హై పర్ఫామెన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో నిపుణుల పర్యవేక్షణలో హార్దిక్ ఉండనున్నట్లు సమాచారం. ఈ విషయం గురించి బిసిసిఐ అధికారి ఒకరు మాట్లాడుతూ... "పనిభారాన్ని తగ్గించే క్రమంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సహజమే అన్నారు. టి20 క్రికెటర్‌గా అతడి సామర్థ్యాలపై మాకెలాంటి సందేహం లేదు. అయితే, దీర్ఘకాలంలో అతడి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలనుకుంటే.. ప్రత్యేక శ్రద్ధ అవసరం. గతంలో పాండ్యా వెన్నునొప్పికి ఇప్పటి గాయానికి సంబంధం లేదు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా అతడు గాయపడ్డాడు. కాబట్టి అతడి కోసం కచ్చితంగా మేము శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. వరల్డ్‌కప్ రూపంలో మెగా టోర్నీ ఆడాల్సి ఉంది. గతంలో వెన్నునొప్పి నుంచి కోలుకుని అద్భుతాలు చేసినట్లే ఇప్పుడు కూడా హార్దిక్ త్వరగా తిరిగి రావాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. అయినా.. శ్రేయస్ అయ్యర్, జస్‌ప్రీత్ బుమ్రా, కేఎల్ రాహుల్ గాయపడిన సమయంలోనూ మేము ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు.

పాయల్, నిషా, ఆకాన్షకు స్వర్ణాలు

ప్రపంచ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్



యెరెవాన్(ఆర్మేనియా): ప్రపంచ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు స్వర్ణాల పంట పండించారు. అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్(ఐబిఏ) ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో పాయల్ (48 కిలోలు), నిషా (52 కిలోలు), ఆకాన్ష (70కిలోలు) స్వర్ణపతకాలు సాధించారు. మంగళవారం జరిగిన 48 కిలోల విభాగం ఫైనల్లో పాయల్.. అర్మేనియాకే చెందిన పెట్రోసియన్‌ను చిత్తుచేసి భారత్‌కు తొలి బంగారు పతకాన్ని ఖాయం చేసింది. ఇక 52 కిలోల విభాగంలో ఆసియా యూత్ ఛాంపియన్ నిషా.. 5-0 తేడాతో తజకిస్తాన్‌కు చెందిన అబ్దుల్లా ఓయేవా ఫరినోజ్‌పై విజయం సాధించింది. మరో పోటీలో ఆకాన్ష కూడా 5-0 తేడాతో రష్యాకు చెందిన షైమజోవాను చిత్తుచేసింది. ఇక బాలికల విభాగంలో విని(57 కిలోలు), సృష్టి(63 కిలోలు), మేఘ(80 కిలోలు) ఫైనల్లో ఓడి రజత పతకాలతో సరిపుచ్చుకున్నారు. ఇక పురుషుల విభాగంలో సాహిల్ (75 కిలోలు), హేమంత్ (80 కిలోలు), జతిన్ (54 కిలోలు) రజతాలకే పరిమితమయ్యారు. సాహిల్ 0-5తో ఓటమిపాలవ్వగా.. 54కిలోల విభాగంలో జతిన్ 1-4తో ఉత్కంఠపోరులో కజకిస్తాన్ బాక్సర్ చేతిలో ఓడాడు. మొత్తం 26మందితో టోర్నమెంట్ బరిలోకి దిగిన భారత్ మూడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, ఐదు కాంస్య పతకాలతో సహా మొత్తంగా 17 పతకాలతో రెండోస్థానంతో ముగించింది.

ఫ్యామిలీ మొత్తాన్ని నవ్వించే సినిమా..



నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'. వక్కంతం వంశీ దర్శకుడు.

శ్రేష్ఠ్ మూవీస్, రుచిర ఎంటర్టైన్మెంట్స్, ఆదిత్య ఎంటర్టైన్మెంట్ మూవీస్ బ్యానర్ల మీద ఎస్ సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి నిర్మించారు. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకుడు. ఈ సినిమా ఈనెల 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందంగా గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ, 'ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఇంత వరకు నేను ఇలాంటి కారెక్టర్ చేయలేదు. ఇలాంటి పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు వక్కంతం వంశీకి థ్యాంక్స్. ఖ్యాతీ, రిత్విక్ పాత్రలతో ప్రేమలో పడతారు. ప్రతీ పాత్రకు ఇందులో చాలా ప్రాముఖ్యత ఉంటుంది. రాజశేఖర్ చేసిన 'మగాడు' సినిమాని మా నాన్న డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఆ సినిమా హిట్ అయింది కాబట్టే మా నాన్న ఇండస్ట్రీలో ఉన్నారు. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారు కాబట్టే నేను హీరోగా ఉన్నాను. అలాంటి రాజశేఖర్ నా సినిమాలో స్పెషల్ రోల్ చేశారు. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు. హ్యారిస్ జైరాజ్ మంచి పాటలు ఇచ్చారు. ఆర్ఆర్ చాలా కొత్తగా ఉంటుంది.


సినిమాలో నేను ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ కానీ.. రియల్ లైఫ్‌లో శ్రీలీల ఎక్స్‌ట్రా ఆర్డినరీ ఉమెన్. నాకు, నా దర్శకుడికి ఈ సినిమా చాలా ముఖ్యం. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. నిర్మాతలకు లాభాలు రావాలి. సినిమాను చూసి నా ఫ్యాన్స్, ప్రేక్షకులు అంతా కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు' అని తెలిపారు.

'మా సినిమాలోని పాటలు, టీజర్, ట్రైలర్‌ను అందరూ ఎంజాయ్ చేశారు. సినిమాను కూడా అంతే ఎంజాయ్ చేస్తారు. ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సినిమా అందరినీ నవ్విస్తుంది' అని నాయిక శ్రీలీల చెప్పారు.

నిర్మాత నిఖితా రెడ్డి మాట్లాడుతూ, 'ఈనెల 8న సూపర్ డూపర్ హిట్ సినిమా వస్తుంది. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సూపర్ హిట్ కాబోతోంది' అని అన్నారు. 'సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ, స్పెషల్ రోల్ చేసినందుకు రాజశేఖర్‌కి థ్యాంక్స్. ఆదిత్య మ్యూజిక్ ఎంటర్టైన్మెంట్స్, రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా ఈ సినిమాను తీశాం. సక్సెస్ మీట్‌లో సెలబ్రేట్ చేసుకుందాం' అని నిర్మాత సుధాకర్ రెడ్డి చెప్పారు. వక్కంతం వంశీ మాట్లాడుతూ, 'రాజశేఖర్ ఈ సినిమాలో ప్రేక్షకుల్ని మామూలుగా ఎంటర్టైన్ చేయరు. మన ఫ్యామిలీ కోసం ఏం చేయడానికైనా సిద్ధ పడతాం. వాళ్ల నవ్వు చూడటానికి ఏమైనా చేస్తాం. అలా రెండున్నర గంటల సేపు ఫ్యామిలీ అంతటిని కడుపుబ్బా నవ్విస్తాం' అని అన్నారు. 'నన్ను సడెన్‌గా పిలిచి ఈ కథ చెప్పారు. ఇందులోని పాత్ర బాగుందని చేశాను.

ఈ సినిమా మిమ్మల్ని బాగా ఎంటర్‌టైన్ చేస్తుంది.

చాలా కాలం తర్వాత ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో వస్తున్నాను. ఇలాంటి క్యారెక్టర్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు నితిన్‌కి థ్యాంక్స్' అని రాజశేఖర్ చెప్పారు.



రవితేజ

మాస్ బీట్‌తో ఆడు మచ్చా..

రవితేజ నటిస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. టీజర్ విడుదలైన తర్వాత క్రేజ్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది. లేటెస్ట్‌గా మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించారు. పల్లె పండుగ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్తులతో రూరల్ బ్యాక్ డ్రాప్‌లో 'ఆడు మచ్చా..' పాటని ఊరా మాస్ అంథమ్‌గా కంపోజ్ చేశారు దావ్‌జాంద్. రవితేజ తన గెటప్, డ్రెస్సింగ్ స్టైల్ పరంగా విభిన్నంగా, మాస్‌గా కనిపించారు. దావ్‌జాంద్ అన్ని మాస్ ఎలిమెంట్స్‌తో, పక్కా థియేటర్ సాంగ్‌ను రూపొందించారు. ఈ ట్యూన్ లైవ్ ఇండియన్ పెర్కషన్స్, ఫ్లూట్స్, పేపర్ హెర్న్స్‌తో సాంగ్ ప్రోగ్రామింగ్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. రెండిషన్ లోకల్ ఫ్లేవర్‌తో అద్భుతంగా అలరించింది. కల్యాణ చక్రవర్తి మాస్‌ను ఆకట్టుకునే సాహిత్యాన్ని రాశారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్ వాయిస్‌తో లైవ్లీగా పాటని ఆలపించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. రవితేజ తన అద్భుతమైన డ్యాన్స్‌తో పాటలోని ఎనర్జీని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళారు. ఈ పాట అభిమానులను కన్నుల పండగలా ఆకట్టుకుంది. ఈ సినిమాలో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా, కావ్య థాపర్ మరో కథానాయిక. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య తారాగణం అని చిత్ర యూనిట్ తెలిపింది. రవితేజని సరికొత్తగా ప్రజెంట్ చేయబోతున్న ఈ సినిమా ఆయన ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్ని సైతం మెస్మరైజ్ చేస్తుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేశారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రంలో నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల, ప్రణీత పట్నాయక్, అజయ్ ఘోష్, శ్రీనివాస్ రెడ్డి, భాషా, శివ నారాయణ, మిర్చి కిరణ్, నితిన్ మెహతా, ధ్రువ, ఎడ్వర్డ్, మద్ది, జరా, అక్షర తదితరులు ఇతర ముఖ్య తారాగణం.

100% నమ్మకంతో చెబుతున్నా..



హేషమ్ అబ్దుల్ వహాబ్

నాని నటించిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్ మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. ఈనెల 7న గ్రాండ్‌గా ఈ సినిమా విడుదలౌతుంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సెన్సేషనల్ సూపర్ హిట్ ఆడియోని అందించిన కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ మీడియాతో ముచ్చటించారు.

ప్రతి సినిమా పరీక్షే

ప్రతి సినిమా ఒక పరీక్షే. ఈ చిత్రం నన్ను నేను ఎక్స్ ప్లోర్ చేసుకోవడానికి బాగా తోడ్పడింది. హృదయం, ఖుషి, హాయ్ నాన్న.. ఇలాంటి చిత్రాలన్నిటిలో కామన్‌గా లవ్, రొమాన్స్, డ్రామా ఉంది. అయితే వీటిలోనే కొత్తదనం చూపించడానికి సంగీత దర్శకుడే కాదు.. దర్శకుడు, రచయిత, ఎడిటర్.. అలా అందరూ దృష్టి పెడతారు. ప్రేమను అంగీకరిం చడం, మరొకరు తిరస్కరిం చడం, మనస్పర్థలు రావడం, విడిపోవడం, మళ్ళీ కలవడం ఇలాంటి పరిస్థితులే ఉన్నప్పటికీ ఆ కథని ఎంత యూనిక్‌గా చెబుతున్నామనేది ఇక్కడ ముఖ్యం.

సంగీతం కూడా అంతే..

కాదల్, రోజా, ముంబై, ఒకే బంగారం.. ఇలా ఈ చిత్రాల థీమ్స్ సిమిలర్‌గా ఉండొచ్చు. అయితే దర్శకుడు ఆ కథని ఎలా చెప్పారనే దానిపైనే వైవిధ్యం ఆధారపడి ఉంటుంది. సంగీతం కూడా అంతే. ప్రేమ పాటల్ని విన్నప్పుడు ఒకే ఎమోషన్ ఉంటుంది. హాయిగా, రొమాంటిక్‌గా ఫీలౌతాం. అయితే ఆ పాట ఎవరు పాడారు, అక్కడ ఎలాంటి సాహిత్యం, సందర్భం ఉందనేది కొత్త క్రియేషన్ తీసుకొస్తుంది. సంగీతం విషయంలో నా వరకూ దర్శకుడి విజన్‌ని ఫాలో అవుతాను. ఈ విషయానికి వస్తే నేను, మా మ్యూజిక్ టీం, దర్శకుడు శౌర్యువ్‌కి ఏం కావాలో అది ఇవ్వడానికి ప్రయత్నించాం. ఇది వెరీసాఫ్ట్ రొమాంటిక్ మూవీ. సంగీతం కూడా అంతే సాఫ్ట్‌గా చేశాం. ఇందులో లైటింగ్, విజువల్స్, మ్యూజిక్ ఇవన్నీ చాలా ఆహ్లాదకరంగా మనసుకి ప్రశాంతని ఇచ్చేలా ఉంటాయి.

కొత్త అనుభూతినిస్తుంది

దర్శన, ఖుషి, సమయమా, అమ్మాడి.. పాటల్లో ఒక పదంతో హుక్ చేసే స్వభావం కనిపిస్తుంది. వందకి వంద శాతం నమ్మకంతో చెబుతున్నా.. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చే చిత్రమిది. ప్యాషన్ ఉన్న నిర్మాతలు నిర్మిస్తే ఎలా ఉంటుందో ఈ సినిమానే ప్రత్యక్ష ఉదాహరణ. ప్రస్తుతం శర్వానంద్, శ్రీరాం ఆదిత్య, అలాగే రష్మిక 'గర్ల్ ఫ్రెండ్' చిత్రాలకు పని చేస్తున్నాను.

ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్



కంచెర్ల అచ్యుతరావు, కంచెర్ల ఉపేంద్ర

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్.ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన చిత్రం 'ఉపేంద్ర గాడి అడ్డా'. ఈ సినిమా సక్సెస్ మీట్‌లో నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ,' మా చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు. మేం నిర్మించే చిత్రాల నుంచి వచ్చే డబ్బులో కొంత భాగాన్ని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలకు వినియోగించాలనే ఆలోచనలో ఉన్నాం. ఈ సినిమాను తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ విడుదల చేయబోతున్నాం. త్వరలోనే చెన్నైలో ప్రమోషన్ స్టార్ట్ చేస్తాం. హిందీలో విడుదల చేయటానికి జీఎంఆర్ గ్రూపు హక్కులు అడిగింది. మేము తీసిన 'కంచర్ల' సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయబోతున్నాం' అని అన్నారు.

నేను హీరోగా కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు మా నాన్న, ఆయన బృందం అండగా నిలిచారు. నేను హీరోగా ప్రేక్షకులకు డైరెక్ట్‌గా కనెక్ట్ కావడంతో అందరూ నన్ను గుర్తుపట్టి అభినందిస్తుండటం చాలా సంతోషంగా ఉంది. మేం పడ్డ కష్టానికి ఈ విజయం బూస్టప్ ఇచ్చింది' అని హీరో ఉపేంద్ర చెప్పారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ,'ప్రేక్షకులకు కావాల్సిన అంశాలతో పాటు కొంత సందేశాత్మక పాయింట్‌ను కూడా ఇందులో ఆవిష్కరించాం. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్' అని తెలిపారు.

100కి పైగా థియేటర్లలో రిలీజ్



బి ఆర్ సభావత్ నాయక్

క్యూబా పోరాట యోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'చే' - లాంగ్ లైవ్ అనేది ట్యాగ్ లైన్. క్యూబా తరువాత ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందిన చేగువేరా బయోపిక్ ఇది.

నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్ పై బీఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ, దర్శకత్వం వహించారు. సూర్య, బాబు, దేవేంద్ర నిర్మించిన ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమా మహేశ్వర్ కీలకపాత్రలు పోషించారు. రవిశంకర్ సంగీతం అందించారు. సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ సొంతం చేసుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది.

'చే' మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన చేగువేరా తనయ డాక్టర్ అలైదా గువేరా ట్రైలర్, టీజర్‌ను చూసి చిత్రయూనిట్‌ను అభినందించారు సినిమా విడుదల సందర్భంగా హీరో, దర్శకుడు బిఆర్ సభావత్ నాయక్ మాట్లాడుతూ, 'పవన్ కళ్యాణ్ ఆరాధించే విప్లవ వీరుడు, యువత స్ఫూర్తిదాయకుడు చేగువేరా జీవిత చరిత్రను సినిమాగా తెరకెక్కించడం చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాం. ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను ఈ చిత్రంలో చూపించాం. అప్పటి పరిస్థితులకు అద్దం పట్టేలా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందించాం. ప్రమోషన్‌లో భాగంగా కాలేజీలకు వెళ్లినప్పుడు యువతను నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై మరింత నమ్మకం పెరిగింది. వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100కు పైగా థియేటర్‌లలో ఈనెల 15న రిలీజ్ చేస్తున్నాం' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తాం

- సీఎం రేవంత్‌కు టీఎన్జీవో శుభాకాంక్షలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపింది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రావడం హర్షణీయమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాస రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆకాంక్షల మేరకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యోగులుగా ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని ముందుకెళ్తామని తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు నూతన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పలు అనుకూల నిర్ణయాలను ప్రకటించిందని పేర్కొన్నారు. మ్యానిఫెస్టో అమలుకోసం, ప్రభుత్వానికి అండగా ఉంటామని వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయటంలో ఉద్యోగులుగా ముందుంటామని తెలిపారు.

టీజీవో అభినందనలు

అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీజీవో అధ్యక్షురాలు వి మమత, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

సీపీఎస్ యూనియన్ శుభాకాంక్షలు

నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీఎస్‌సీపీయస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజాప్రయోజన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీల అమలు కోసం సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వంతో కలిసి సమన్వయం చేసుకుంటామని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచుటకు ముందుంటామని తెలిపారు. రెండు దశాబ్దాల సీపీయస్ ఉద్యోగుల పాత పెన్షన్ ఆకాంక్షను నెరవేర్చబోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మూడు లక్షల కుటుంబాలు రుణపడి ఉంటాయని పేర్కొన్నారు.

టీప్స్ అభినందనలు

నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గ సభ్యులకు టీప్స్ కన్వీనర్, టిగ్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్ అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేయాలని కోరారు.

అభినందనల వెల్లువ

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డికి అభినందనల వెల్లువ వచ్చింది. రేవంత్‌రెడ్డికి దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగళ్ల పోచయ్య, ట్రెసా అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె గౌతమ్‌కుమార్, తెలంగాణ తహశీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు, లోకల్ క్యాడర్ జీటీఏ అధ్యక్షులు ఎం వీరాచారి, డీజేహెచ్ఎస్ అధ్యక్షుడు బొల్లోజు రవి శుభాకాంక్షలు తెలిపారు.


టీడబ్ల్యూజేఎఫ్ శుభాకాంక్షలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎంపికైన టీపీసీసీ చీఫ్ అనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలియజేసింది. ఈనెల ఏడున ప్రమాణస్వీకారం చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఆయన మంత్రివర్గానికి కూడా ఫెడరేషన్ అభినందనలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా జర్నలిస్టులకు రక్షణ కల్పించి, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లుగా తెలంగాణ మీడియా, వాటిలో పని చేస్తున్న జర్నలిస్టులకు అనేక అవమానాలు, ఛీత్కారాలు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంలోనైనా జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉ న్నట్టు తెలిపారు. ఆ దిశగా ప్రభుత్వం కార్యాచరణ ఉండాలని ఆశిస్తున్నట్టు వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేస్తారనీ, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనీ , హెల్త్ కార్డులు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు .

సీపీఐ(ఎం) సీనియర్ నేత నారాయణ్ బిశ్వాస్ కన్నుమూత



కొల్‌కతా : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రి నారాయణ్ బిశ్వాస్ (67) మంగళవారం ఉదయం కన్నుమూశారు. వామపక్ష కూటమి (లెఫ్ట్‌ఫ్రంట్) ప్రభుత్వ హాయంలో ఆయన సుదీర్ఘకాలం మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా, దక్షిణ దినాజ్‌పుర్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్థానిక ఎస్ఎస్‌కెఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారు. నారాయణ్ బిశ్వాస్ మృతితో దినాజ్‌పుర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. 70వ దశకంలో రైతు ఉద్యమంలో పాలుపంచుకున్న నారాయణ్ బిశ్వాస్.. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో చేరి అనేక ప్రజా ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారు. 2001-2011 మధ్యన బుద్ధదేవ్ భట్టాచార్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రిగా పనిచేశారు. ప్రజా సందర్శనార్థం ఆయన మృతదేహాన్ని అలీముద్దీన్ వీధిలోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో ఉంచారు. బుధవారం ఉదయం 11 గంటలకు మాల్దాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు మృతదేహాన్ని అప్పగించనున్నారు. నారాయణ్ బిశ్వాస్ భౌతికకాయాన్ని లెఫ్ట్‌ఫ్రంట్ చైర్మెన్, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బిమన్ బసు, మరో పొలిట్ బ్యూరో సభ్యులు సూర్యకాంత్ మిశ్రా, నేతలు శ్రీదీప్ భట్టాచార్య, షామిక్ లాహిరి, తదితరులు నివాళులర్పించారు.



సియాచిన్: భారత సైన్యంలోని మొదటి మహిళా మెడికల్ ఆఫీసర్‌గా కెప్టెన్ గీతిక కౌల్.

'కులగణన' మంత్రం ఫలిస్తుందా?

కాంగ్రెస్‌కు హిందీ రాష్ట్రాలే కీలకం

- పార్టీ స్కోరు సెంచరీ దాటితేనే ఇండియాకు అధికారం
- అసెంబ్లీ ఎన్నికలలో ఓడినా తగ్గని హస్తం ఓటుబ్యాంక్



న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఇప్పుడు అన్ని పార్టీల దృష్టి రాబోయే లోక్‌సభ ఎన్నికల పైనే ఉంది. బీజేపీలో మూడు హిందీ రాష్ట్రాలను గెలుచుకున్న ఉత్సాహం కన్పిస్తుంటే కాంగ్రెస్‌లో నైరాశ్యం అలముకుంది. తెలంగాణలో విజయం సాధించడం ఒక్కటే ఆ పార్టీకి కొంత ఊరట ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమిని అడ్డుకోవాలంటే కాంగ్రెస్ బలాన్ని రెండంకెల సంఖ్యకే పరిమితం చేయాల్సి ఉంటుందన్న విషయం బీజేపీకి తెలుసు. మరోవైపు ఇండియా కూటమిని విజయ తీరాలకు చేర్చాలంటే తన బలాన్ని 52 నుండి పెంచుకొని, సెంచరీ దాటించాలని కాంగ్రెస్‌కూ తెలుసు. సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధించడానికి హిందీ ప్రాంతంలోని మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఎంతో కీలకం అవుతాయి. ఎందుకంటే ఈ రాష్ట్రాలలో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ ఉంటుంది. ఇక్కడ ప్రాంతీయ పార్టీలేవీ ఉనికిలో లేవు. కాబట్టి ఈ రాష్ట్రాలలో కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధించాల్సి ఉంటుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతున్నాయి.

మధ్యప్రదేశ్‌లో 29 లోక్‌సభ స్థానాలు ఉండగా గత ఎన్నికలలో కాంగ్రెస్‌కు కేవలం ఒకే ఒక స్థానం లభించింది. మిగిలిన 28 సీట్లు బీజేపీ ఖాతాలో పడ్డాయి. రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. మొత్తం 25 స్థానాలలో బీజేపీ 24 స్థానాలు గెలుచుకుంది. ఛత్తీస్‌గఢ్‌లో 11 లోక్‌సభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ రెండింటితో సరిపెట్టుకోగా మిగిలిన 9 సీట్లు బీజేపీకి వచ్చాయి. అంటే గత లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ ఈ మూడు రాష్ట్రాలలో దాదాపు వంద శాతం సీట్లు సాధించిందన్న మాట. వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ ఈ రాష్ట్రాలలో మంచి ఫలితాలు సాధిస్తేనే ఇండియా కూటమికి అవకాశం ఉంటుంది. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటోందని, ఈ రాష్ట్రాలలో బీజేపీ కనీసం 30-40% సీట్లు కోల్పోయే అవకాశం ఉన్నదని కాంగ్రెస్ నేతలు తొలుత అంచనా వేశారు.

ఓటుబ్యాంక్ చెదరలేదు కానీ...

కానీ ఈ మూడు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికలలో బీజేపీ సాధించిన విజయాలను చూసిన కాంగ్రెస్ శిబిరం పునరాలోచనలో పడింది. ఎవరు అవునన్నా, కాదన్నా హిందీ రాష్ట్రాలలో మోడీ గాలి తగ్గలేదని బీజేపీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. పరాజయ భారం నుంచి త్వరగా తేరుకొని, పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచి ముందుకు కదలకపోతే కాంగ్రెస్‌కు మళ్లీ అవే ఫలితాలు పునరావృతమయ్యే ప్రమాదం ఉంది. వాస్తవానికి 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ ఓటుబ్యాంక్ చెక్కుచెదరలేదు. రాజస్థాన్‌లో 0.5% పెరిగింది కూడా. ఈ మూడు రాష్ట్రాలలో ఇదే ఓటుబ్యాంకును నిలుపుకోగలిగితే కాంగ్రెస్ పార్టీ 20కి పైగా లోక్‌సభ స్థానాలు గెలుచుకునే అవకాశం ఉంది. అయితే అదంత తేలిక కాదు. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికలలో మోడీ మ్యాజిక్ పనిచేయవచ్చు. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాలకు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఓట్ల శాతంలో చాలా తేడా ఉంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో బీజేపీ 58-60% ఓట్లు సాధించింది. కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 34% మాత్రమే. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీకి 50%, కాంగ్రెస్‌కు 30% ఓట్లు వచ్చాయి. ఓబీసీలలో బీజేపీకి ఆదరణ అధికంగా ఉండడమే దీనికి ప్రధాన కారణం. ఇప్పుడు కాంగ్రెస్ కూడా కులగణన రాజకీయాలపై దృష్టి సారించినందున ఆయా వర్గాలలో ఆ పార్టీకి కూడా కొంత ఆదరణ లభించే అవకాశం ఉంది.

బీజేపీ ఓటుబ్యాంక్ చీలుతుందా?

రాహుల్ గాంధీ ఆధారపడుతున్న కులగణన రాజకీయాలు బీహార్ మినహా మిగిలిన హిందీ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు ఓట్లు రాలుస్తాయా అన్నదే ఇప్పుడు ప్రశ్న. ఎస్సీ, ఎస్టీలలో కాంగ్రెస్‌కు మంచి ఆదరణే ఉంది. ఈ వర్గాల ఓటుబ్యాంకును బీజేపీ ఏ మేరకు కొల్లగొడుతుందో తెలియదు. ఓబీసీలు ఇప్పటికీ మోడీ జపం చేస్తూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కులగణనకు కాంగ్రెస్ ఇస్తున్న మద్దతు ఆ పార్టీకి ఏ మేరకు లాభిస్తుందో చూడాల్సి ఉంది.

బీహార్ మినహా మిగిలిన హిందీ రాష్ట్రాలలో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ నడుస్తుంది. ఇప్పుడు కులగణనకు కాంగ్రెస్ మద్దతు తెలిపినందున ఆ పార్టీకి కొంతమేర సానుకూల వాతావరణం ఏర్పడవచ్చు. బీజేపీ నేత, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుశీల్ మోడీ ఇటీవల ఓ వ్యాఖ్య చేశారు. ఓబీసీలకు మోడీ ఇప్పటికే చేయాల్సిందంతా చేశారని, కాబట్టి ఆయన తన అర్హతలను నిరూపించుకోవడానికి కులగణనపై ఆధారపడాల్సిన అవసరం లేదని సుశీల్ చెప్పారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికలలో కులగణన రాజకీయాలు పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలోని ఓబీసీలలో కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోవడం గమనార్హం. తెలంగాణలో బీఆర్ఎస్‌కు అండగా ఉండే ఓబీసీలు ఈసారి కాంగ్రెస్‌కు జై కొట్టారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు మైనారిటీలలో కూడా కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోగలిగింది.

సంఘ్ ఉచ్చులో ఓబీసీలు

ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే దక్షిణాది రాష్ట్రాలలో సామాజిక సాధికారత రాజకీయాలు బాగా వేళ్లూనుకుపోయాయి. అందువల్ల కులగణన రాజకీయాలకు పెద్దగా ఆస్కారం ఉండదు. కానీ హిందీ రాష్ట్రాలలో అలా కాదు. ఉత్తరాదిన మండల్ కమిషన్ నివేదిక అమలు తర్వాత వెనుకబడిన కులాల సాధికారత రాజకీయాలు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. మండల్‌కు ప్రతిగా బీజేపీ హిందూత్వను ముందుకు తెచ్చింది. దీంతో హిందీ రాష్ట్రాలలోని ఓబీసీలు ఆ పార్టీకి మద్దతు పలికారు. మండల్ సమీకరణకు వ్యతిరేకంగా సంఘ్ పరివార్ ఉద్దేశపూర్వకంగానే ఓబీసీలను సమీకరించి, రామమందిర నిర్మాణానికి అనుకూలంగా వారితో ప్రచారం చేయించింది. ఉత్తరాదిన మెజారిటీ ఓబీసీలు సంఘ్ పరివార్ ఉచ్చులో పడి హిందూత్వ రాజకీయాల వైపు మళ్లారు. హిందీ బెల్ట్‌లో బీజేపీకి వెన్నుదన్నుగా ఉంటున్న ఓబీసీల ఓటుబ్యాంకును చీల్చి, తన వైపు తిప్పుకోవడమే ఇప్పుడు ఇండియా కూటమి ముందున్న పెద్ద సవాలు. కులగణన రాజకీయాలు ఈ కార్యాన్ని నెరవేరుస్తాయా? ఒకవేళ అది సాధ్యం కాకపోతే ఇండియా కూటమి ముందున్న ప్రత్యామ్నాయం ఏమిటి? లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి ఈ అంశంపై త్వరితగతిన ఏదో ఒక నిర్ణయానికి రావాల్సిన అవసరం ఉంది.

పోలీసు శాఖలో భారీ మార్పులు?

- కొత్త సీఎం రాగానే చర్యలు షురూ
- ఐపీఎస్ వర్గాల్లో మార్పులపై ఉత్కంఠ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర పోలీసు శాఖలో భారీ ఎత్తున మార్పులు జరగనున్నాయా? పలు కీలక పోస్టులలో కొత్త మొఖాలు రానున్నాయా? మార్పులు చేస్తే ఎవరికి ఎక్కడ పోస్టింగ్ లభిస్తుంది? అనే ఊహాగానాలు ఐపీఎస్ అధికార వర్గాల్లో జోరందుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను చేపడుతుండటంతో కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు శాఖలో పలు మార్పులు చేస్తూ ప్రక్షాళన చేసే అవకాశమున్నదని ఐపీఎస్ వర్గాలు భావిస్తున్నాయి. సాధారణంగా రాష్ట్రంలో కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టినప్పుడల్లా శాంతి భద్రతలను పర్యవేక్షించే అత్యంత కీలకమైన డీజీపీ పోస్టులో తనకు అనుకూలమైన సీనియర్ ఐపీఎస్ అధికారిని నియమించుకోవటం జరుగుతున్నది.



తాజాగా, రేవంత్ రాష్ట్ర ప్రభుత్వ సారథ్యాన్ని స్వీకరించనుండటంతో కీలకమైన పోలీసు శాఖలో సైతం మార్పులకు శ్రీకారం చుడతారని భావిస్తున్నారు. ముఖ్యంగా, రాష్ట్ర డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, నగర పోలీసు కమిషనర్‌తో పాటు మరికొద్ది కీలకమైన పోస్టులలో ప్రస్తుతమున్న అధికారులను మార్చే అవకాశమున్నదని ఐపీఎస్ వర్గాలు ఊహిస్తున్నాయి. రెండ్రోజుల క్రితమే రాష్ట్ర కొత్త డీజీపీగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రవి గుప్తాను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి నియమించిన విషయం తెలిసిందే. అయితే, ఈయనను అప్పటి వరకు డీజీపీగా ఉన్న అంజనీకుమార్‌ను ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేయటంతో నియమించాల్సి వచ్చింది. కాగా, ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకోకముందు అంజనీకుమార్‌నే వచ్చే కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేక మారుస్తుందా? అనే అనుమానాలు అప్పుడే వ్యక్తమయ్యాయి.రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక రవి గుప్తాను డీజీపీగా కొనసాగిస్తారా? లేక తన ఛాయిస్‌తో మరో సీనియర్ ఐపీఎస్ అధికారిని నియమిస్తారా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కొత్త ముఖ్యమంత్రితో పాటు ఆయన మంత్రి వర్గంలో చేరే క్యాబినేట్ మంత్రులు, ఎమ్మెల్యేల సూచనల మేరకు కూడా రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగే అవకాశాలున్నాయని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరును పరిశీలించిన కొందరు మాజీ ఐపీఎస్ అధికారులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగులకు స్వేచ్ఛ దొరికింది

డాక్టర్ మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఓటమితో ప్రజలతో పాటు ప్రభుత్వోద్యోగులకు, జర్నలిస్టులకు స్వేచ్ఛ లభించిందని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు, తెలంగాణ ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ డాక్టర్ పి.మధుసూధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సహజంగా ప్రభుత్వాల మార్పుతో ఉద్యోగులకు సంబంధం ఉండదనీ, కానీ ప్రస్తుత మార్పుతో వారికి కూడా స్వేచ్ఛ లభించిందన్నారు. చాలా రాష్ట్రాల కన్నా తెలంగాణ ఉద్యోగులకు తక్కువ జీతాలు ఇస్తున్నదనీ, బదిలీల కోసం కూడా బహిరంగ సభ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. పైపెచ్చు అత్యధిక జీతాలిస్తున్నట్టు గోబెల్స్ ప్రచారం చేశారని తెలిపారు. గ్లోబరీనా కారణంగా 28 మంది విద్యార్థులు మరణిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం మౌనం వహించిందని విమర్శించారు. ఆ తర్వాత ఆ సంస్థ తన పేరు మార్చుకుందని చెప్పారు. బీఆర్ఎస్ సర్కారు ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమేశ్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తే ఒక్క రోజులో రాజీనామా చేసి తెలంగాణకు రావడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సీసీఎల్ఏకు పంపించినా నవీన్ మిట్టల్ చేతుల్లోనే ఇంకా ఇంటర్ విద్యను ఎలా ఉంచారని ప్రశ్నించారు. హైదరాబాద్ కలెక్టర్‌గా పని చేసిన నవీన్ మిట్టల్ రికార్డులను మాయం చేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై ఇప్పటికీ క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. తన కుమారుని పెళ్లి



కార్డును ఇచ్చేందుకు కూడా వెళ్లకుండా వేధించారని చెప్పారు. బీఆర్ఎస్ ఓటమి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉండకపోతే పరిస్థితి ఎలా ఉంటుందనే దానికి నిదర్శనమన్నారు.

ధరణి కూడా ఒక కారణమే...లచ్చిరెడ్డి

గ్రామ స్థాయిలో సేవలందించే రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం కూడా బీఆర్ఎస్ ఓటమికి దారి తీసిన వాటిలో ప్రధానమైందని తెలంగాణ రాష్ట్ర తహశీల్దార్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి తెలిపారు. అధికారాలన్నింటినీ రాష్ట్రస్థాయిలో పెట్టుకోవడంతో మండల కార్యాలయ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలకు కూడా ప్రజలు హైదరాబాద్ చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వత్థామ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాసరావు తెలిపారు.

8న మిజోరం ముఖ్యమంత్రిగా లాల్దుహోమా ప్రమాణం

ఐజ్వాల్ : మిజోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) అధ్యక్షుడు లాల్దుహోమా మిజోరం ముఖ్యమంత్రిగా 8న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణస్వీకారం అనంతరం రానున్న 100 రోజులకు సంబంధించి ప్రాధాన్య ప్రాజెక్టులను ప్రకటిస్తామని లాల్దుహోమా తెలిపారు. ప్రమాణ స్వీకారం రోజున ఎమ్మెల్యేలతో తమ నివాసంలో సమావేశం కానున్నట్టు వెల్లడించారు.

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఆర్థికపరిస్థితి చాలా దారుణంగా ఉందని అన్నారు. ఎంఎన్ఎఫ్ నుంచి అధికారాన్ని స్వీకరించినప్పటికీ.. తమ నిబద్ధతను చూపుతామని చెప్పారు. తమది రైతు ప్రభుత్వమని, వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కనీస మద్దతు ధర ప్రకటించామని చెప్పారు. ఎంపిక చేసిన నాలుగు వస్తువులైన అల్లం, పసుపు, మిర్చి, చీపురు కర్రలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని ప్రకటించారు.



కొన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ.. ప్రజలకే ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

ఆర్థిక పునరుద్ధరణ కోసం నిపుణులతో వనరుల సమీకరణ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కమిటీ పొదుపు చర్యలు, పెట్టుబడి చర్యలు, మానవ వనరుల అంచనా తదితర అంశాలను పర్యవేక్షిసుందని అన్నారు. ఆ తర్వాత, అవినీతి నిరోధక చర్యలకు ప్రధాన ప్రాధాన్యతనిస్తామని ప్రకటించారు. అవినీతిని పారద్రోలడంతో కొత్త ప్రభుత్వాన్ని ప్రారంభిస్తామని అన్నారు.

ఇటీవల జరిగిన మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో 40 స్థానాలకు గానూ జెడ్‌పీఎం 27 నియోజకవర్గాల్లో గెలుపొంది, సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. జెడ్‌పిఎం ముఖ్యమంత్రి అభ్యర్థి లాల్దుహోమా, సెర్చిప్ నియోజకవర్గంలో మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్)కి చెందిన జె. వచాంగ్‌పై 8,314 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

సార్వత్రిక సమరంలో కాంగ్రెస్‌కు ఉత్తరాది రాష్ట్రాలే కీలకం



న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఇప్పుడు అన్ని పార్టీల దృష్టి రాబోయే లోక్‌సభ ఎన్నికల పైనే ఉంది. బిజెపిలో మూడు హిందీ రాష్ట్రాలను గెలుచుకున్న ఉత్సాహం కన్పిస్తుంటే కాంగ్రెస్‌లో నైరాశ్యం అలముకుంది. తెలంగాణలో విజయం సాధించడం ఒక్కటే ఆ పార్టీకి ఊరట ఇచ్చింది. అయితే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ విజయం సాధించకపోయినా దాని ఓటు బ్యాంకు మాత్రం తగ్గలేదని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో 29 లోక్‌సభ స్థానాలు ఉండగా గత ఎన్నికలలో కాంగ్రెస్‌కు కేవలం ఒకే ఒక స్థానం లభించింది. మిగిలిన 28 సీట్లు బిజెపి ఖాతాలో పడ్డాయి. రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. మొత్తం 25 స్థానాలలో బిజెపి 24 స్థానాలు గెలుచుకుంది. ఛత్తీస్‌గఢ్‌లో 11 లోక్‌సభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ రెండింటితో సరిపెట్టుకోగా మిగిలిన 9 సీట్లు బిజెపికి వచ్చాయి. అంటే గత లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ఈ మూడు రాష్ట్రాలలో దాదాపు వంద శాతం సీట్లు సాధించిందన్న మాట. వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ ఈ రాష్ట్రాలలో మంచి ఫలితాలు సాధిస్తేనే 'ఇండియా' ఫోరానికి ప్రయోజనం ఉంటుంది. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటోందని, ఈ రాష్ట్రాలలో బిజెపి కనీసం 30-40 శాతం సీట్లు కోల్పోయే అవకాశం ఉన్నదని కాంగ్రెస్ నేతల అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ప్రతిపక్షాలను కలుపుకొని ముందుకు సాగితేనే బిజెపిపై విజయపతాకం ఎగురేస్తామన్న వాస్తవాన్ని కాంగ్రెస్ ఇప్పటికైనా గ్రహించాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. వాస్తవానికి 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ ఓటుబ్యాంక్ చెక్కుచెదరలేదు. రాజస్థాన్‌లో 0.5 శాతం పెరిగింది కూడా. ఈ మూడు రాష్ట్రాలలో ఇదే ఓటుబ్యాంకును నిలుపుకోగలిగితే కాంగ్రెస్ పార్టీ 20కి పైగా లోక్‌సభ స్థానాలు గెలుచుకునే అవకాశం ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాలకు సంబంధించి బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య ఓట్ల శాతంలో చాలా తేడా ఉంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో బిజెపి 58-60 శాతం ఓట్లు సాధించింది. కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 34 శాతం మాత్రమే. ఛత్తీస్‌గఢ్‌లో బిజెపికి 50 శాతం, కాంగ్రెస్‌కు 30 శాతం ఓట్లు వచ్చాయి.

దాణా రవాణాపై నిషేధం రైతు వ్యతిరేక చర్య

- కేరళ ఎల్‌డిఎఫ్ కన్వీనర్ ఇపి జయరాజన్ విమర్శ



తిరువనంతపురం : కర్ణాటక నుంచి కేరళకు పశు దాణా, పచ్చి మేత రవాణా చేయడాన్ని నిషేధిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్య రైతాంగ వ్యతిరేకమని వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డిఎఫ్) కన్వీనర్ ఇపి జయరాజన్ విమర్శించారు. కర్ణాటక ప్రభుత్వ చర్యను నిరసిస్తూ హస్సన్ జిల్లాలోని మూల్‌హల్లి సమీపంలో కర్ణాటక - కేరళ సరిహద్దు ప్రాంతంలో ఎల్‌డిఎఫ్ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. వందలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాజన్ మాట్లాడుతూ కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం దాణాపై నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల అక్కడి కార్పొరేట్ కంపెనీలకే లబ్ధి చేకూరుతుందని, రైతులకు, ప్రధానంగా పాడి పరిశ్రమ రైతులకు, మొక్క జొన్న రైతులకు ఈ చర్య తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఇరు రాష్ట్రాల మధ్య ఈ సమస్యను పరిష్కరించేదిశగా కాంగ్రెస్ నేత, కేరళ ఎంపి రాహుల్ గాంధీ ఇప్పటి వరకూ కనీసం నోరు కూడా మెదపడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ నిషేధాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ త్వరలోనే ఎల్‌డిఎఫ్ నేతల బృందం బెంగళూరుకు వెళ్లి సంబంధిత మంత్రులకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. దీంతో పాటు కోజికోడ్ - కొల్లాగెల్ జాతీయ రహదారి 766 పై కర్ణాటక ప్రాంతంలో రాత్రి వేళ ట్రాఫిక్‌పై కూడా కర్ణాటక ఆంక్షలు విధించింది. ఈ రెండు చర్యలు వల్లా అటు కేరళ, ఇటు కర్ణాటక ప్రజలు ఇరువురు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై రాహుల్ పట్టించుకోవడం లేదని జయరాజన్ విమర్శించారు.